తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT GUNTUR Ph: 8860086167.

16-12pg2exHMNWJQE 2_16-12pg2exHMNWJQE.qxd 15/Dec/25 11:37 PM Page 1





సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి నారా లోకేష్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరితో భేటీ అయ్యారు. విశాఖపట్నంలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా పెదగంట్యాడలో 5 ఎకరాల స్థలాన్ని ఈ సంస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందని లోకేష్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంస్థ ఏర్పాటుతో అధ్యాపకుల అభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి అంశాల్లో ఇది ప్రాంతీయ కేంద్రంగా సేవలందిస్తుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఎన్‌సిబిఇటి అర్హతలను పెద్ద ఎత్తున స్వీకరించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్‌కు పలువురు ఎంపీలు, మంత్రులు స్వాగతం పలికారు. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లోకేష్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పాల్గొన్నారు.



సోమవారం శాంతివనంలో చెట్ల సంరక్షణ కేంద్రం పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# విశాఖకు త్వరలో ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారు

## ఎక్స్‌వేదికలో మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది. "వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందేనంటున్నారు.

# సహకరించండి..

>>విధానం తీసుకొచ్చాం అని వివరించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మీట్ వై స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలనివిజ్ఞప్తిచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఎవి జిసిఎక్స్ఆర్, వేవ్ ఎక్స్ ఫ్రేమ్‌వర్క్‌కింద ఎఇన్నో ఎక్స్‌సార్ యానిమేషన్, ఏఆర్/విఆర్ ఇమ్మెర్సివ్ టెక్నాలజీస్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించండి. ఇండియా ఎఐమిషన్ కింద రాష్ట్రంలో ఎఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపిలు ఉన్నారు.

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

>> కలిసి చంద్రబాబు దాదాపు నాలుగు గంటల పాటు ఆశ్రమాన్ని సందర్శించారు. కన్హాశాంతి వనంలో ఆధ్యాత్మిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యపరమైన సదుపాయాలను గురించి సిఎంకు దాజీ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరం, వెల్‌నెస్ సెంటర్, యోగా సదుపాయాలు, హార్ట్‌ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ అంతర్జాతీయ శిక్షణ అకాడమీని ఈ సందర్భంగా సిఎం పరిశీలించారు. అదే విధంగా చెట్ల సంరక్షణ కేంద్రం, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ క్షేత్రాలను కూడా సిఎం చంద్రబాబు సందర్శించారు. ధ్యాన మందిరం సందర్శన అనంతరం దాని రూపకల్పన, సామర్థ్యం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి సిఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాజీ నివాసానికి వెళ్లిన సిఎం చంద్రబాబు దేశ విదేశాల్లో ఆశ్రమం ద్వారా అందుతోన్న సేవలు, నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు. ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నార శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సిఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సిఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సిఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సిఎం ప్రశంసించారు. ఎపి ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# విశిష్ట అతిథులు

>> మధ్య ధృఢమైన ఆర్థిక, వ్యూహాత్మక మైత్రీ బంధం, భాగసామ్యం కొనసాగుతున్నాయని బాహ్యప్రపంచానికి తేటతెల్లంచేసేందుకే వీరిరువురినీ గణతంత్ర వేడుకల విశిష్ట అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించారు. కాగా ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల విశిష్ట అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో హాజరయిన సంగతి తెలిసిందే.ఐరోపా కూటమితో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం ఇటీవలే చర్చలు వేగవంతం అయ్యాయి. ఈయూ ట్రేడ్ కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ ఈనెల రెండోవారంలోనే భారత్‌లో పర్యటించనున్నారు. ఐరోపాలోని చౌకబారు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు భారత్‌లోకి వస్తే స్వదేశీ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుందని అంచనావేస్తోంది. ఈకారణంగానే కొంతమేర చర్చల్లో జాప్యం జరిగింది. అయితే ఇపుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. డెయిరీ ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగానికి సంబంధించి కార్బన్ ట్యాక్స్‌వంటివి కొన్నిఅడ్డంకులుగా మారుతున్నాయి. ఇపుడు వీరిద్దరు విశిష్ట అతిథులుగా హాజరయితే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరింత వేగంగా ఖరారవుతుందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ప్రతిఏటా నిర్వహించే గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా విభిన్న దేశాధినేతలను ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది.

# మాన్సాస్ ఎడ్యుసిటీ

>> ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించ నున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్‌క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు.

# అమరజీవి స్మృతివనం

>> ర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు తెలుగు ప్రజల ఆస్తి. తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి, జీవితాన్నే త్యాగం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు మృతితో తెలుగువాళ్లు బయటకు వచ్చి పోరాడారు. చివరికి తెలుగు వాళ్లకు రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. అందుకే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు జరుపుకుంటున్నాం. త్యాగంచేసిన వ్యక్తి కుటుంబసభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుచేస్తున్నాం. 6.8 ఎకరాలు కేటాయించాం, 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు ఎన్టీఆర్ యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుపెట్టారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలువిడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. ఆయన ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా ప్రకటించాం."సంపద సృష్టించటానికి ఏకైక విధానం పిపిపి అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 3 రాజధానులు విధానం మహాకుట్ర అని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని పరిస్థితి తెచ్చి అపహాస్యం చేశారని ఆక్షేపించారు. ఇవాళ ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు వివరించారు. ఈ విగ్రహం స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా నిలుస్తుందని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములకు గుర్తింపు కోసం పోరాడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తేల్చిచెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలు వదిలిన భవనాన్ని అన్ని విధాలా పరిరక్షిస్తామని తెలిపారు. నెల్లూరులో పొట్టిశ్రీరాములు పుట్టిన ఇంటిని ఓ మెమోరియల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటించారు. ఇంటికో పారిశ్రామికవేత్త నినాదాన్ని ఆర్యవైశ్యులు అందిపుచ్చుకోవాలన్నారు. అలాగే మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతిని నెంబర్1గా నిలబెట్టినప్పుడే పొట్టిశ్రీరాములుకు నిజమైన నివాళి అని గుర్తు చేశారు. మరో 22 ఏళ్లలో తెలుగుజాతి నెంబర్1గా నిలిచి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పొట్టి శ్రీరాములుకు గుర్తింపు ఇచ్చింది ఎన్టీఆర్..**

పొట్టిశ్రీరాములు త్యాగానికి గుర్తింపుఇచ్చినవ్యక్తి ఎన్టీఆర్. 1985లో తెలుగువర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. 2003,మార్చి 10న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టి కేంద్రానికి పంపాం. ఆ తర్వాతే కేంద్రం జిల్లా పేరును పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నోటిపై చేసింది. అలాగే చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షించాలని నిర్ణయించాం. భావితరాలకు గుర్తుండేలా దానిని మెమోరియల్ గా తీర్చిదిద్దుతాం. అలాగే ఆర్య వైశ్యుల సెంటిమెంట్‌ను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుంది. ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అన్నారు.

**మూడు రాజధానులు మహా కుట్ర..**

గత పాలకులు మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర చేశారు. ప్రపంచమంతా మనల్ని అపహాస్యం చేశారు. మన రాష్ట్రం పేరు, రాజధాని పేరు కూడా చెప్పుకోలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వం వచ్చాక మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పగలుగుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి తెలుగు జాతిని ముందుకు తీసుకెళ్తున్నాం. అమరావతిని ప్రపంచం మెచ్చే నగరంగా తయారుచేస్తున్నాం. తిరుపతి, విశాఖలను మేటి నగరాలుగా తీర్చిదిద్దుతాం. ఇటీవల ఆర్బీఐ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫలాలు, చేపలు పండించే ప్రాంతంగా ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తరలి వస్తున్నాయి. 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు మెడికల్ కాలేజీల అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారు. మెరుగైన చదువు, సేవలు కావాలంటే పిపిపినే సరైన విధానమని పార్లమెంటరీ కమిటీ స్పష్టం చేసింది. పిపిపి విధానంలోనే రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి సదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు పి4 తెచ్చాం. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# దాఖలు చేసిన ఎన్ఐఎ

>> పేరును కూడా ప్రస్తావించింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్, అలియాస్ సులేమాన్‌షా, హబీబహ తాహిర్ అలియాస్ జిబ్రాన్ హంజా ఆఫ్ఘనీలు ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైనట్లు తెలిపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఫర్వేజ్ అహ్మద్ బషీర్ అహ్మద్ జోథర్‌లపేర్లను పొందుపరిచింది. సుమారు ఎనిమిదినెలలపాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఎ ఈ కేసులో పాక్‌ప్రమేయం ఉందని వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్‌లో అంతం చేసిన సంగతి తెలిసిందే. గుజ్జర్, బక్కర్‌వాల్ సామాజికవర్గాలనుంచి ఉగ్రవాదులకు పక్కా సమాచారం అందుతుండేదని ఈస్థానికులే ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయం కల్పించారని రవాణా సదుపాయం, క్షేత్రస్థాయిలో మార్గనిర్దేశనంచేసినట్లు కోర్టుకు సమర్పించిన అభియోగ పత్రంలో వివరించింది.

## వారం - వర్జ్యం

16-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి రా.11.57
స్వాతి మ.2.09, మూల కార్తె
వర్జ్యం : రా.8.27-10.16
దు.ఉ.8.43-9.28, 2) రా.10.05-10.50
శుభసమయం : లేదు
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరుచుకోగలిగితే మేలు జరుగుతుంది. మిత్రుల కలయిక.

**వృషభం:** విధుల నిర్వహణలో గానీ, వ్యాపారములలో గానీ, మంచి మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయములు, సంఘములు, యూనియన్లు మొదలగు కార్యములకు అనుకూలం. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కర్కాటకం :** బంధువులతో కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ సందర్శన చేస్తారు. ఆర్థికంగా మెరుగుపడుతుంది.

**సింహం:** మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్న, చిన్న ఆటంకములు, ఎదురు అవుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** మీ అభిప్రాయములను కొన్ని సలహాలను ఉన్నతాధికారులు సైతం పాటించడం మీకు సంతృప్తిని కలిగిస్తుంది.

**తుల :** గతములో మీరు పోగుట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** మీ అధికార పరిధి, ఆర్థిక స్థితిగతులు మంచి ఫలితములనిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకోనుట జరుగుతుంది. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** అవకాశము ఉండీ సమాచారము అందని లోపమువలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారిస్తారు.

**కుంభం:** సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడతాయి. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: వైఎస్ జగన్

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వైఎస్.జగన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. నేడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్.జగన్ నివాళులర్పించారు. "తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక శ్రీ పొట్టి శ్రీరాములు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు. నేడు పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా నివాళులు" అని వైఎస్.జగన్ ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

>> సాగించాలని, దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని కానీ ఆసమయంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. విచారణజరిపిన చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండాప్రత్యేక పూజలుచేయాల్సి అవసరం ఏమిటని చీఫ్‌జస్టిస్ దర్మాసనం ప్రశ్నించింది. ఆలయ నియమాలు, సాంప్రదాయాలు, వేళలను కచ్చితంగా పాటించాల్సిందేనని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తుకమిటీని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ఆలయ నిర్వహణ ఖమిటీ యుపి ప్రభుత్వానికి కూడా సుప్రీం నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# హాస్టళ్లకు వెళ్లండి

>> ముందుగా రుచి చూడాలని,తర్వాత విద్యార్థులందరితో కలసి భోజనం చేయాలని మంత్రి స్పష్టంచేశారు.విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

**హాస్టళ్లను తరచూ సందర్శించండి**

ఏబిసిడబ్ల్యూఈవోలు,డిబిసిడబ్ల్యూఈవోలు,ఎంజేపి కన్వీనర్లు తరచూ తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను, గురుకులాలను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్లను ఉన్నతాధికారులు తరచూ సందర్శించడం వల్ల వార్డెన్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తారన్నారు. వార్డెన్లు రాత్రుళ్లు హాస్టళ్ళలో ఉండేలా చర్యలు తీస్కోవాలని లేని వార్డన్లను ఉపేక్షించేంది లేదని విద్యార్థుల భద్రత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో బిసి సంక్షేమ శాఖాధికారులు, అన్ని జిల్లాల ఏబిసిడబ్ల్యూఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దీక్ష చేపట్టి ఆత్మార్పణం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన వదిలిన ఊపిరే తెలుగు వారి శ్వాస అని అన్నారు.అమరజీవి పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమని,ఆయన లక్ష్యసాధనకు అందరమూ కృషి చెద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం

>> తరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

**కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం**

వైఎస్సార్సీ 'కోటి సంతకాల సేకరణ' పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాదుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైఎస్సార్సీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి ముందడుగు వేస్తోంది, వైఎస్సార్సీ చేస్తున్న వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

# బంధం పటిష్టం

>> పర్యటనలో వారు చూపించిన అభిమానం మరువలేనిదని ప్రధాని సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. భారత్‌జోర్డాన్ సంబందాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రవాసభారతీయులు కూడా కీలకభూమిక పోషిస్తారన్నారు. రెండుదేశాలమధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని జాఫర్ హసన్; దేశ రాజు కింగ్ అబ్దుల్లా2 ఇబిన్ అల్‌హుస్సేనీలతో కూడా చర్చలు జరిపి సమీక్షిస్తారు. ప్రవాసభారతీయ కుటుంబాలనుద్దేశించి కూడా మాట్లాడతారు. జోర్డాన్ పర్యటన ముగించుకున్న తర్వాత ఇథియోపియా, ఆ తర్వాత ఒమన్ దేశాలను కూడా పర్యటించే మోడీ తన పర్యటనలో మధ్యప్రాచ్యం, ఆఫ్రికా కూటమి దేశాలతో భారత్ దౌత్య,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతంచేసుకునే దిశగా ఉంటాయని విదేశాంగశాఖ ప్రకటించింది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం అనేది 1947 నుంచే కొనసాగుతోంది. పూర్తిస్థాయిలో సంబంధాలుమాత్రం 1950 నుంచి కొనసాగుతున్నాయి. మొట్టమొదటి పరస్పర సహకార ఒప్పందం 1947లోనే రెండుదేశాలమధ్య జరిగింది. 2018లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా భారత్‌లోపర్యటించారు. 2015లో రాష్ట్రపతిహోదాలో ప్రణబ్‌ముఖర్జీ జోర్డాన్‌లోపర్యటించారు. 2018లో కూడా ప్రధానిమోడీ ఒకపర్యాయం ప్రకటించారు. తర్వాత 2020లో జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పర్యటనకువెళ్లారు.

# వచ్చే రోజుల్లో హెల్త్ డేటాతో ఎఐ అనుసంధానం

## డిజిటలైజేషన్‌లో ఎపి ముందంజ

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడి

**విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖ వద్ద ఉన్న హెల్త్ డేటా ఆధారంగా కృత్రిమ మేధ (ఎఐ)ను అనుసంధానం చేయబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వెల్లడించారు. తద్వారా ప్రజలు, రోగులకు ప్రివెంటివ్ కేర్, ప్రిడిక్టివ్ ఎనాలిస్, ఆయా ప్రాంతాల్లో రోగాల తీవ్రతను అంచనా వేసేందుకు, వైద్య సేవలు మెరుగుపరచడం సులువు అవుతుందని తెలిపారు. విజయవాడలో సోమవారం రీజినల్ మల్టీ స్టేక్ హోల్డర్స్ కన్వర్జన్స్ వర్క్ షాప్ అన్ నేషనల్ ఏఐ స్ట్రాటజీ ఫర్ హెల్త్ (ఎన్ఎఐఎస్ హెచ్) అంశంపై ఒకరోజు కార్యశాల జరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐసిఎంఆర్, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో తమిళనాడు, తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ నుంచి వైద్య ఆరోగ్య, ఐటీ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. కార్యశాలలో చర్చించిన వివరాలను వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరరావు, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గిరిశా, ఆయుష్ కమిషనర్ దినేష్ కుమార్, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈఓ శౌర్యమన్ పటేల్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

**ఫిబ్రవరిలో జాతీయ స్థాయిలో ఏఐపై ముసాయిదా ఖరారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య సేవల్లో డిజిటలైజేషన్‌లో తీసుకున్న చర్యలవల్ల ఎపి ముందంజలో ఉందన్నారు. అలాగే సిఎం చంద్రబాబు సంకల్పం మేరకు ఎమర్జింగ్ టెక్నాలజీ (ఏఐ/ఎంఎల్/ ఎల్ఎల్ఎం)లో ఎపి ముందు ఉండాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ తరపున తాము అవసరమైన చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎఐ వినియోగంలో జాతీయ స్థాయిలో ఓ ముసాయిదా (డ్రాఫ్ట్)ను తయారు చేసేందుకు దేశ వ్యాప్తంగా జోనల్ స్థాయిల్లో కార్యశాలలు (సదస్సులు) నిర్వహిస్తుందని తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా డ్రాఫ్ట్ ఖరారు అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఖరారుచేసే డ్రాఫ్ట్ ఆధారంగా రాష్ట్రాల స్థాయిలో విడిగా ఆరోగ్య రంగంలో ఏఐ అమలు వ్యూహాన్ని ఖరారు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న డేటా ఆధారిత సేవలను కూడా కేంద్రం పరిగణనలోనికి తీసుకుని జాతీయ స్థాయిలో ఏఐ వినియోగం ఎలా ఉండాలన్న దానిపై ముసాయిదా తయారు అవుతుందని తెలిపారు.

**వాట్సప్ గవర్నెన్స్ అనుసంధానం**

ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలను వ్యక్తిగతంగా తెలుసుకోవడానికి, జనరేట్ చేసుకోవడంపై మనమిత్ర (వాట్సప్ గవర్నెన్స్) లో అనుసంధానం చేయబోతున్నామని పేర్కొన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీ వినియోగించి కంటిన్యూస్ కేర్ 'సంజీవిని' ద్వారా ప్రజలు, రోగులకు సేవలు అందించబోతున్నట్లు చెప్పారు. ఇప్పటికే సంజీవిని కింద రోగులకు కుప్పం నియోజకవర్గంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పంలో అవుట్ బౌండ్ కాల్ సెంటర్ ద్వారా రోగులకు నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి, వైద్యులను ఎక్కడ కలవాలన్న దానిపై వ్యక్తిగతంగా సంజీవిని ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్)లో హెల్త్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్2025 ద్వారా టెక్నాలజీని వివిధ పద్ధతుల్లో అవసరమైనచోట్ల వినియోగించేందుకు 297 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలిస్తున్నామన్నారు.

**డెత్ అలర్ట్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాల సేకరణ**

తురకపాలెంలో మెలియోడయోసిస్ వ్యాప్తి, జరిగిన మరణాలపై జిల్లా స్థాయిలో సమాచారం ఉన్నా రాష్ట్ర స్థాయికి చేరుకోవడంలో జరిగిన జాప్యం పునరావృతం కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లో డెత్ అలర్ట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు.

స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసుల గుర్తింపునకు ఆర్టీజీఎస్ అవేర్‌తో అనుసంధానంచేస్తూ డిసీజ్ సర్వైలెన్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీంల ద్వారా అవసరమైన చర్యలు, ఈ వ్యాధి మూలాలు తెలుసుకునేందుకు వైద్యరంగ నిపుణులతో చర్చించామని పేర్కొన్నారు. నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ చేయడం ద్వారా మూలాలపై పూర్తి సమాచారం వెలుగులోనికి వస్తుందని తెలిపారు. ఆరోగ్య సేవలో ఎఐ వినియోగంపై సదస్సులో వివరించిర కార్తీక్ అడపాడబ్ల్యూహెచ్ రీజినల్ అడ్వయిజర్ కార్తీక్ అడపా ఐఎఎస్ సదస్సులో మాట్లాడుతూ ఆరోగ్య సేవల్లో ఏఐను అనుసంధానం చేస్తే జరగబోయే సానుకూల పరిణామాల గురించి సభికులకు వివరించారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. భవిష్యత్తు మొత్తం ఏఐదేనని పేర్కొన్నారు.

16-12Pg3exHNMWJQE 3 GNT_16-12Pg3exHNMWJQE.qxd 15/Dec/25 11:54 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.in

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50

## దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

### పూజలకు బ్రేక్ లేదా?: 'సుప్రీం' ప్రశ్న



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ప్రాంతంలో ఉన్న ఒక ఆలయంలోని దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో సుప్రీంకోర్టు సీరియస్ వ్యాఖ్యలుచేసింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శనవేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తులనుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలుచేయడంపై చీఫ్‌జస్టిస్ బెంచ్ అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నతస్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది.
బాంకే బిహారీజీ ఆలయ దర్శనవేళల్లోనే కాకుండా మతపరమైన పూజా విధానాల్లోనూ మార్పులుచేసారని పిటిషనర్ల న్యాయవాది శ్యామ్ దివాన్ న్యాయవాది తన్వి దూబే సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం కొన >>2

### పహల్గాం దాడి కేసు

## ఛార్జిషీటు దాఖలు చేసిన ఎన్ఐఎ

### 1597 పేజీల అభియోగపత్రం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పహల్గాం ఉగ్రదాడి కేసును దర్యాప్తుచేస్తున్న జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ఛార్జిషీటును దాఖలుచేసింది. గత ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంన్‌ను సందర్శించిన పర్యాటకులపై ముష్కరులు కర్కశంగా జరిపిన కాల్పుల్లో 26మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో 1597 పేజీల అభియోగ పత్రాన్ని దాఖలుచేసింది. ఈ దాడివెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు సాక్ష్యాలను ఎన్ఐఎ తన అభియోగపత్రంలో వెల్లడించింది. పాక్ లష్కరేతోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి కుట్రపన్ని అమలు చేసాయని ఎన్ఐఎ వెల్లడించింది. పాక్‌లోని సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్ >>2

## రిపబ్లిక్ డేకు ఇద్దరు విశిష్ట అతిథులు

**న్యూఢిల్లీ డిసెంబరు 15:** వచ్చే ఏడాది గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా యూరోపియన్ యూనియన్ ప్రతినిధులను ఎన్డీయే ప్రభుత్వం ఎంపికచేసింది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. భారత్ గణతంత్ర వేడుకలకు తొలిసారిగా యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఇద్దరు నేతలు హాజరవుతున్నారు. భారత్ ఐరోపా కూటమి మధ్య బలపడుతున్న వ్యూహాత్మక బంధాలకు నిదర్శనంగా భారత్ ఈనిర్ణయం తీసుకుంది. ఐరోపా కూటమితో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం సంప్రదింపులు జరుగుతున్న వేళ వీరిరాక మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ ఐరోపాల >>2

## విశాఖలో జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ

### 160 ఎకరాల్లో నిర్మాణం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్,ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని విజయనగరంజిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ రేపు విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (1215), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా >>2



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

## నైపుణ్య గణనకు సహకరించండి..

### కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన మంత్రి లోకేష్

### వివిధ ప్రాజెక్టులపై చర్చలు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఎఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఎఐ ఆధారిత ఇంటర్వ్యూ >>2

కేంద్రమంత్రి జయంత్ చౌదరితో మంత్రి లోకేష్ భేటీ 2లో

# అమరావతిలో అమరజీవి స్మృతివనం

### 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరిట నిర్మాణం

### పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతి ముందుకు

### అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి

### శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



సోమవారం విజయవాడలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద నివాళులు అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టిశ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయన జీవితం భవిష్యత్తు తరాలకు తెలియాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన తర్వాత తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన మహనీయులని కొనియడారు. పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం తర్వాత తలెత్తిన ఉద్యమం చూసి విధిలేని పరిస్థితుల్లో నాటి ప్రధాని నెహ్రూ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించారని చంద్రబాబు గుర్తు చేశారు. 2026 మార్చి 16 పొట్టిశ్రీరాములు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని ప్రకటించారు. పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తి శాశ్వతంగా ఉండాలనే కుటుంబ సభ్యుల్ని గౌరవించుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అమరజీవి జీవిత విశేషాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌తిలకించారు. పొట్టి శ్రీరాములువిగ్రహానికి పూలమాలవేసి చంద్రబాబు నివాళుల >>2



# పిపిపి మోడల్‌తో వైద్యంలో విప్లవం

- దాదాపు 2 వేలకు పెరగనున్న మెడికల్ సీట్లు
- పేద, మధ్యతరగతికి 850 సీట్లు కేటాయింపు
- ఒక్క రూపాయి ఖర్చు చేయని జగన్ ప్రభుత్వం
- గత ఐదేళ్లలో వ్యయం చేసిన మొత్తం కేంద్ర నిధులే: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్య తరగతి విద్యార్థులకు అనుకూలంగాఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సి ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పిపిపి మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదేపనికి 20 యేళ్లు పడుతుందని వివరించారు. పిపిపి విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700–2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని,పిపిపి ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హైక్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సి పాలనలో వైఫల్యాలు..**

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సి పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలనుకూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిందని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

**ప్రజలకు భవిష్యత్ లాభాలు..**

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పిపిపి మోడల్‌ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700–2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్‌వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీ చేసే నాటకాన్ని ప్రజలు తెలుసుకోవా లన్నారు. పిపిపి మోడల్ ద్వారా పేదలకు, మధ్య >>2



సోమవారం అమ్మాన్‌లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్‌హుస్సేన్‌తో భేటీ అయిన ప్రధాని నమోడీ

# బంధం పటిష్టం

### అమ్మాన్‌లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

### జోర్డాన్ రాజు అబ్దుల్లా హుస్సేన్‌తో భేటీ

**అమ్మాన్, డిసెంబరు 15:** మూడుదేశాల పర్యటనకు బయలుదేరిన ప్రధాని నరేంద్రమోడీకి మొదటి పర్యటన జోర్డాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అపూర్వస్వాగతం లభించింది. అమ్మాన్ ఎయిర్‌పోర్టులో జోర్డాన్‌ప్రధాని జాఫర్ హసన్ మోడీకి సాదరస్వాగతం పలికారు. భారత్ జోర్డాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న తరుణంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. 75 వసంతాల రెండు దేశాల దౌత్యబంధం మరింత బలపడుతుందని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్యం మరింత పెరుగుతుందనే తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని ఈసందర్భంగా పేర్కొన్నారు. జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్ హుస్సేన్ ఆహ్వానంమేరకు జోర్డాన్‌లో పర్యటిస్తున్న ప్రధానిమోడీ సోమవారం జోర్డాన్ రాజును కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ సంతతికి చెందిన కుటుంబాలు ప్రధానికి ఘనస్వాగతం పలికారు.
ప్రధాని బసచేసిన హోటల్‌వద్దకు చేరిన వీరంతా భారత పతాకాలను చేతబట్టి మోడీ మోడీ అంటూ నినాదాలుచేసారు. భారత్‌జోర్డాన్‌ల మధ్య దౌత్య సాంస్కృతిక సంబంధాలను బలపడటానికి ప్రవాస భారతీయులేమూలం అని జోర్డాన్ >>2

# కొరికేస్తున్న చలి!

### అరకులో అతి తక్కువగా 4.4°

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను చలి గజగజలాడిస్తోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. కోస్తాంధ్ర, యానంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.6 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. చిన్నరులు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తగ్గే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గత రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో కనిష్ట ఉష్ణోగ్రత 4.4 డిగ్రీలుగా నమోదైంది. డుంబ్రిగుడలో 5.1, జి.మాడుగులలో 5.5., ముంచంగటిపుట్టులో 6,హుకుంపేటలో 7.3,చింతపల్లిలో 7.5,పాడేరులో 8.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు శ్రీసత్యసాయి అన్నమయ్య,అనంతపురం చిత్తూరు, పార్వతీపురం, మన్యం,నంద్యాల,కర్నూలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలలోపే ఉంటున్నాయి.ఏజెన్సీ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజయవాడ- హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారి,ఎన్‌హెచ్- 15 దట్టంగా పొగమంచు ఉంటుంది. విజయవాడతో సహా ఎన్టీఆర్ జిల్లా అత్యల్ప ఉష్ణోగ్రతలుంటున్నాయి.9-11 నడుమ ఇవి ఉంటున్నాయంటున్నారు.



# హాస్టళ్లకు వెళ్లండి

### ఉన్నతాధికారులకు మంత్రి సబిత ఆదేశం

### విద్యార్థుల ఆరోగ్య భద్రత ముఖ్యం

### టెన్త్, ఇంటర్‌లో 100% ఫలితాలు వచ్చేట్లు చూడాలి

**సచివాలయం, డిసెంబరు15,ప్రభాతవార్త :** రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటినుంచే విద్యార్థులను సమాయాత్తం చేయాలని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళీ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతోపాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎబిసిడబ్ల్యూ ఈవోలు, డిబిసిడబ్ల్యూ ఈవోలు, ఎంజేపి కన్వీనర్లు,ప్రిన్సిపాళ్లతో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ,డైరెక్టర్ మల్లికార్జున,ఎంజేపి కార్యదర్శి మాధవీలతతో కలసి మంత్రి సవిత జూమ్ కానఫరెన్స్ నిర్వహించారు. రాబోయే టెన్త్,ఇంటర్ పరీక్షల నేపథ్యంలో జిల్లాల వారీగా ఆయాన హాస్టళ్లు, ఎంజేపి గురుకులాల్లో తీసుకుంటున్న చర్యలగురించి మంత్రి అడిగి తెలుసు కున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి,వారిపై ప్రత్యేకశ్రద్ధ సారించాలన్నారు.

**విద్యార్థుల ఆరోగ్యం,భద్రత ఎంతో ముఖ్యం**

ప్రస్తుతం రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు తాజా,వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలన్నారు .విశ్రాంత,తరగతి గదుల్లో దోమలు చొరబడకుండా ద్వారాలు,కిటికీలదగ్గర >>2



సోమవారం కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, పక్కన రామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్

## ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

### హైదరాబాద్ శివారులోని కన్హా శాంతివనం సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 15.ప్రభాతవార్తప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సిఎం చంద్రబాబు సోమవారం సందర్శించారు. వనానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ ఘన స్వాగతం పలికారు. శాంతి వనాన్ని సందర్శించిన తరువాత దాజీతో సిఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కన్హా శాంతి వనంలో హార్ట్ ఫుల్నెస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను గురించి చర్చించారు. శాంతి వనంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి, పర్యావరణం, వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణపై చంద్రబాబుకు దాజీ వివిధ అంశాలను వివరించారు. ఎపిలో హార్ట్ ఫుల్నెస్ కార్యాలయం ఏర్పాటు చేయడంపై దాజీతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌ను ఈ ఆశ్రమంలో ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. కన్హా ధ్యానమందిరం అధ్యక్షులు దాజీతో >>2

### 'ఓటు చోరీ'పై రగడ..

రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు

### కొలంబియాలో లోయలో పడిన బస్సు 17 మంది విద్యార్థులు దుర్మరణం

### ఢిల్లీని కమ్మేసిన పొగమంచు 9లో

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి చర్చించుకోవలసింది ఇతరులు నీవు కాదు.

-పైథాగరస్

# విశ్వ 'దీపావళి'!

భారతీయుల సంస్కృతి, జీవన విధానంలో వేలాది సంవత్సరాలుగా దీపావళి వెలుగులు నింపుతోంది. తాజాగా అంతర్జాతీయంగా యునెస్కో వారసత్వ సంపద జాబితాలెక్కి మరింత ప్రపంచవ్యాప్త సొబగులందుకుంటోంది. యునెస్కో ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ పండుగను చేర్చారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో యునెస్కో తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీపావళి అనగానే నరకాసుర వధ అనంతరం జనం కేరింతలతో ఆనందమైఉత్సాహంతో ఇంటింటా దీపాలను వెలిగించి చేసుకున్న సంబరం గుర్తొస్తుంది. పురాణ కథలు వింటుంటే అలనాడు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు 'దీపావళి'ని జరుపుకున్నట్లు పౌరాణిక కథకులు చెప్తుంటారు. అమావాస్య నాటి చీకట్లను తొలగించుకుని జిలుగువెలుగులు విరజిమ్ముతూ జనాన్నిఆనంద డోలికల్లో ముంచెత్తేదే దీపావళి. ఇప్పటికే భారత్‌కు సంబంధించిన కళా సాంస్కృతిక వారసత్వ సంపదలో 10అంశాలకు యునెస్కో గుర్తింపు లభించింది. కోల్‌కతా దుర్గాపూజ, కుంభమేళా, యోగా, వేదపఠన సంప్రదాయం, గుజరాత్‌లోని గర్బా నృత్యం రామాయణ ఇతిహాసగాథను ప్రస్ఫుటింపచేసే రామ్‌లీలా సంప్రదాయ ప్రదర్శనలతోపాటు 16వ అంశంగా నవ్య దీపావళి స్థానం దక్కించుకుంది. ఈ సంప్రదాయాలన్నీ చిరకాలంభద్రంగా కాపాడుకోవాల్సిందే. తరతరాలకు అందించాల్సిందే. భారతీయత నుంచి విడ దీయలేని, విడదీయరాని పండుగ. భారత్‌లో తొలిసారి జరిగిన యునెస్కో ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశంలో 80 దేశాలు సమర్పించిన 67 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. 'దీపావళి'ని ప్రస్తుతించిన ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పండుగను,దానికి వచ్చిన విశేష గుర్తింపును భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు దగ్గర సంబంధమున్న పండుగగా మరింత ప్రతిభావంతంగా జరుపుకునేవారసత్వ సంప్రదాయానికి వచ్చినట్లుగా కొనియాడారు. ఈ విధమైన గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగకు మరింత ప్రజాదరణ పెరుగుతుందని అభిలషించారు.కాగా ఈ విషయాన్ని ఈ వేడుకను ప్రపంచానికి బలంగా తెలియచేయడానికి ప్రత్యేక దీపావళి వేడుకలను నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది.యునెస్కో గుర్తింపుతో 'దీపావళి' విశ్వవేదికకు ఆలంబనగా మిరుమెట్లు గొలుపుతోంది. దీపాలు వెలిగించి 'తిమిరం మీద సమరా'నికి సన్నద్ధమైనట్లు వెలుగులు విరజిమ్మేదే ఈ పండుగ. ఈ పండుగను లక్ష్మీదేవి మన ముంగిటకొచ్చినట్లుగా కూడా భావిస్తారు.అందుకే ఆ రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తమ లోగిళ్లను శుభ్రపరుచుకొని రంగవల్లులు, ఫలపుష్పా లతో అలంకరించి దీపాలు వెలిగిస్తారు. మహిమానీతమైన లక్ష్మీ పూజ చేసి ఆ దేవతను ఆహ్వానిస్తారు. అలాంటి పండుగలు సంపద వృద్ధికి,వెలుగుల సంవృద్ధికి ప్రతీకలుగా విరాజిల్లుతుంటాయి. ఇంతటి ఆధ్యాత్మిక భావనలతో పాటు లౌకికంగా కూడా ప్రాశస్త్యమున్నఈ పండుగను ఇతర దేశాల్లో ఉన్న మన వాళ్లంతా ఆచరించి తరిస్తారు.ఇప్పుడు ఆ పండుగకు యునెస్కో గుర్తింపుతో విశ్వభావన మొదలౌతుంది. ప్రతి భారతీయుడికి, దీపావళి అనేది లోతైన భావోద్వేగం.ఇది తరతరాలుగా అనుభూతి చెందుతోంది. జీవిస్తోంది. ఆస్వాదిస్తోంది అంటూ దీపావళిని యునెస్కో గుర్తింపుకు స్వీకరించినవేళ కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.ఈగుర్తింపు నేపథ్యంలో యునెస్కో పునరుద్ధరణ, శాంతి చెడుపై మంచి విజయం సాధించాలన్న మానసిక భావనను మానవాళి వాంఛను గౌరవిస్తోందని అన్నారు. దీపావళిని యునెస్కో వారసత్వం సంపద జాబితాలో చేర్చినందుకు పాకిస్థాన్ దౌత్యవేత్త షోయాజ్‌స ద్వారా భారత్‌ను అభినందించారు. ఇదే సమ యంలో బంగ్లాదేశ్ ప్రతిపాదన తంగైల్ సంప్రదాయ చీర నేత కళ, అఫ్ఘానిస్థాన్ నుంచి బెహజాద్ శైలిలో సూక్ష్మ చిత్రలేఖనాన్ని కూడా యునెస్కో జాబితాలో చేర్చారు. పురుషులు ప్రత్యేకించి చేసే అబా బిస్త్ తయారీ కళ. అభ్యాసాలను కూడా యునెస్కో స్వీకరించడం సర్వే సర్వత్రా అందరూ సంతోషించారు.ఇరాక్, జోర్డాన్, కువైట్ దేశాలకు చెందిన కొన్ని సాంస్కృతిక కళాంశాలకు కూడా భారత్‌వేదికగాయునెస్కో తన జాబితాలోకి తీసుకోవడం శోభస్కరమైన కార్యాచరణగా భావించారు.యునెస్కో అంతర ప్రభుత్వ కమిటీసమావేశానికి భారత్ ఆతిథ్యమివ్వడం అదే సభలో యునెస్కో నిర్ణయాలు ప్రకటించడం భారతీయ కళా జగతికి ప్రాణం పోసినట్లయింది. దీపావళిని యునెస్కో మానవజాతి అవ్యక్త సాంస్కృతిక వారసత్వ సంపదగా లిఖించడం సర్వమానవాళికి పాటించదగిన వేడుకలా కీర్తించబడడమే. ఎంతోమంది వ్యాపారస్తులు కొత్తఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించే ధనలక్ష్మీ పూజలకు పక్రమిస్తారు.నూతనవాణిజ్య దస్త్రాలను ప్రారంభిస్తారు. దీపావళి అనగానే మానవ కుటుంబ బంధాలను సామాజిక బంధాలను ఒకే వేదికపై తెచ్చే వేడుకగా భాసిల్లుతుంది. ఒక విధంగా అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని దీపావళి శాసిస్తుందని వెలుగులు నింపుతుందని ఆశిస్తుంటారు. అందుకే టపాసుల వంటి బాణసంచాలతో దేశం యావత్తూ దేదీప్యమానంగా వెలిగిపోతుంది. దీపావళి గుర్తుగా వరుసగా దీపాలను వెలిగిస్తారు.చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా 'దీపావళి'పండుగ జరుపుకుంటారని, 'తమసోమా జ్యోతిర్గమయా' అనేవేదవాక్కు ఈ సందర్భంలో ప్రస్తావనార్హం. చీకటిలోంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతి శీల దృక్పథాన్ని ప్రతిఫలించేదే దీపావళి.

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

# ప్రజావాక్కు



## ఆదిలాబాద్‌కు పర్యాటక బలం

ఆధ్యాత్మికతకు,ప్రకృతి సౌందర్యానికివిడదీయలేని సంబంధం ఉంది. ఆధ్యాత్మిక ప్రశాంతతను కోరుకునే భక్తులకు కొండలపై కొలువైన దేవాలయాలు ప్రత్యేకఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆదిలాబాద్ జిల్లాలోని కైలాస్ టేకిడీ శివాలయం, బహరాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటువంటి ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగులోకి వస్తున్నాయి. సహజ వనరులతో నిండిన కొండ ప్రాంతాల్లో నెలకొన్న ఈఆలయాలు భక్తులను విశేషంగాఆకర్షిస్తున్నాయి. కైలాస్ టేకిడీ శివాలయం శివభక్తులకు పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. కొండపైఉన్న ఈఆలయానికి చేరుకునే ప్రయాణం భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. రవాణా, చిన్నవ్యాపారాలు, వసతి సదుపాయాలు వంటి రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం రావడానికి ఇది దోహదపడుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది.యునిసెఫ్‌నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతంబాలికలు లైంగిక వేధింపులకు గురవు తుండగా, వాటిలో90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది.ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

- కె.ఎల్. రామారావు, హైదరాబాద్

## గురుకులాల్లో ఎలుకలు?

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో ఎలుకల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. భోజన శాల, స్టోర్ రూమ్, వంట సామాగ్రి, ఆహార పదార్థాలనుపాడు చేయడం, విద్యార్థులు నిద్రపోతున్నప్పుడు కొరకడం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు ఎలుకల నివారణకు బోన్‌లు, మందులు పిచికారీ వంటి తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## రసాయనాలను నియంత్రించాలి

ఆధునిక వ్యవసాయంలో అధికదిగుబడి కోసం రసాయన పురుగుమందుల వాడకం అనివార్యమైంది. అయినప్పటికీ, వీటి అశాస్త్రీయ వినియోగం మానవఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ స్థితిలో, వీటి వాడకాన్ని నియంత్రించి,సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరం.రసాయన శేషాలు పంటలలో నిలిచిపోయి, వాటిని తినే ప్రజల్లో క్యాన్సర్, నాడీ వ్యవస్థ లోపాలు, వంధ్యత్వం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. సరైన రక్షణ లేకుండా మందులు కొట్టే రైతులకు ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత రుగ్మతలు వస్తున్నాయని పరిశోధనలు నిరూపించాయి. అంతేకాక, ఈ మందులు పంటలకు మేలు చేసే తేనటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనం చేసి, పరాగ సంపర్కానికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ముప్పైఐదు పాస్ మార్కులు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ ఉన్నారు.భారత ప్రధానిగా ముచ్చటగా మూడుసార్లు ఎన్నికైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పరీక్ష పై చర్చ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చదువు చెబుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విధిగా అత్యధిక సంఖ్యలో పాల్గొనమనివిజ్ఞప్తి చేస్తూఉన్నారు. ప్రచారం మాధ్యమాల ద్వారా కోరుతూ ఉన్నారు. మరీ ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చేయమని రిజిస్ట్రేషన్ చేయమని చెబుతూ ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇది జరుగుతూ ఉన్నది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## భారతదేశ ఆస్తి యువతే

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ప్రజాస్వామ్య పండుగ నడుస్తోంది. ఒకవైపు ఐడియాస్ ఫర్ ఇండియా సంస్థ భారత దేశంలో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉంది అంటూ అంటున్న వేళా యువత రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తున్నారు. మరోవైపు యువతే విధాన నిర్ణయాలు చేసే స్థాయికి చేరుకున్నారు. అయితే అన్నిరాష్ట్రాలలో ఇదేకదా జరిగేది అని మీకు అనుమానం రావొచ్చు. కలాం గారు అన్నట్టు భారత దేశ ఆస్తి ఈ యువతే కాబట్టి ఈ యువత ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యాచక రహిత దేశంగా భారత్?

**పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి, ఉద్యో గ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి. యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య, వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య, వృత్తి విద్య అందించాలి. వారి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక, వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలో నగరాలలో మెట్రోనగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడల్ అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆదుక్కోవడం (యాచక వృత్తి) సంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ వరకు కొనసాగుతూనే వుంది. ఆనాడు ధర్మంకోసం ప్రజా రక్షణ కోసం ఉండేది కానీ నేడు యాచక వృత్తివిధానాలు మారాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు'నోట్ దేవో వోట్ లేవో' నినాదంతో యాచక వృత్తి కొత్త రూపురేఖలు మార్చుకుంది.1956లో హైదరాబాద్ నగరం ఎ.పి. రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచక వృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచకరహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం యాచకవృత్తి (భిక్షాటన)పై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే చేసింది. 1956లో ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోయాచక వృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక 'సామాజిక ఆర్థిక' ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేత సర్వే చేయించింది.1956లో భిక్షాటన వృత్తిలో వున్న వారిసంఖ్య 5000మంది వుండగా 2016 నాటికి 25000కు పెరిగింది. గత 60ఏళ్ల హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో యాచకుల సంఖ్యలో పెరుగుదల400 శాతం వుంటే ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృద్ధిరేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల(యాచకుల)సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం 'వృద్ధాప్యం' పేదరికం నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి వలస వచ్చిన వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థిక ఒత్తిడి అప్పుల బాధలు తట్టుకోలేని వారు హైదరబాద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్లో యాచకవృత్తిపై ఆధారపడినవారు 10466వరకు ఉన్నారని వారి వార్షికాదాయం రూ.15కోట్లవరకు ఉంటుందని అంచనా వేసింది. వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం,నివాసం, తాగుడు 'డ్రగ్స్' సినిమా మొన్నగువాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. యాచకవృత్తిలో(భిక్షాటన వృత్తి) వున్న 82 శాతం సమాజంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన వారేనని స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వేలో తేలింది.వాస్తవంగా యాచక వృత్తి లోవున్న వారు2 శాతం మాత్రమే మిగతా వారుఇతర వృత్తులు చేసుకునే శక్తి వుండి కూడా బద్ధకించో మాఫియాగా మారో ఈ వృత్తిపై స్థిరపడ్డారని సర్వేలో తేలింది. దేశం గణనీయమైన అభివృద్ధి జరిగిన యాచకవృత్తి ఒక సామాజిక సమస్యగా నిలిచింది. దేశంలో భిక్షాటన పేరు మీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తు మందు ఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేనివారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు.వర్ధమాన పేద దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు,ఆచారాలు,జీవన విధానాలు, తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు



లేని వారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959 లో బాంబే భిక్షాటన నిషేధిత చట్టం అమలుకునోచుకోలేదు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు,మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమోతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం4లక్షల మందికి పైగా యాచకులున్నారు.వీరిలో పురుషులు 2.21లక్షలు, మహిళలు1.91 లక్షలు వున్నారని తేలింది. వెస్ట్ బెంగాల్‌లో 81 వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్,బీహార్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసి పిల్లలను ఎత్తుకవెళ్లి వారిని వికలాంగులను చేసి దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ట్రాఫిక్ జంక్షన్లలో యాచకుల ద్వారా ఆక్సిడెంట్లు జరిగిన కేసులు కూడా నమోదైనాయి. పట్టణాలలో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. డ్రగ్స్,మాదకద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారం చేస్తున్నారు. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో వున్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చెయ్యాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో వున్న పురపాలకసంఘాలు భిక్షాటనలో వున్నవారికి నివాసం,ఆహారం, ప్రాణరక్షణ మందులు ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది.భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం "స్మైల్" పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో20 వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. 'స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు.'హిజ్రాల పట్ల' సమాజంలో వున్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రథమైన జీవితానికి భరోసా,భద్రత కల్పించాలని నిర్ణయించడమైంది.'యాచక వృత్తి' నిషేధిత చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలేదే అయినప్పటికీ కొన్ని ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత 'నిరక్ష్య వైఖరి' అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరే కార్యక్రమాల కొరకు నిధులను మళ్లిస్తున్నాయి.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం బెంగుళూర్‌లో భిక్షగాళ్లు ఎక్కువ వున్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న101మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగుళూరులో 720 మంది భిక్షాటనలో వున్నట్లు లీగల్ సర్వీసెస్ అథారిటీ గుర్తించింది.భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు1098 టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటన వృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు ట్రంప్ అతని కూతురు ఇవాంఖ ఢిల్లీకి వచ్చిన సందర్భంగా 'భారత్‌ను యాచక రహిత దేశంగా' చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం' పైలెట్ ప్రాజెక్టుగా' రూ.100 కోట్లతో హైదరాబాద్‌ను ఎంపిక చేసింది.ఈనిధులను సద్వినియోగం చేసుకుంటే యాచకులను భిక్షాటన నుండి తప్పించవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలుచేసి హరిజన,గిరిజన, బిసి,మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమానికి యువత సాధికారిత సాధనకు పాటుపడాలి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యాచకులు వర్తింప చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి పేదరికం నుండి విముక్తి కలిపించాలి. పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య,వృత్తి విద్య అందించాలి.వారి సామాజిక,ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సులద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలోనగరాలలోమెట్రో నగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడల్అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.యాచకుల కొరకు షెల్టర్లు నెలకొల్పాలి.షెడ్స్‌లో మౌలికసదుపాయాలుకల్పించాలి. యచకులకు గుర్తింపుకార్డులు రేషన్‌కార్డులు ఇవ్వాలి. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం లేదా?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతాఉద్యమించాలి. ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్య కాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి, నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. మన నోట్లో మట్టి కొట్టడం తప్ప. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టి పోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ భారత మాత ప్రజలు బయట పడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఒక దౌర్భాగ్య స్థితిగా,ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా,మరింతగా వెనలుబాటుతనానికి గురి అయ్యి మున్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి. లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారు అవుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారిపోవడం తథ్యం.ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే త్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి.అందుకు అందరూ చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమితరిమి కొట్టి కనీసం నామరూపాలు లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యతఅందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అప్పుడే మన ముందు తరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చిన వారమవుతాము. కాబట్టి మన ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభ తరుణం ఇదే! ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి! రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి! ●

# సంక్షోభం అంచున రైతులు

బొల్లిముంతసాంబశివరావు

నేడు ఆంధ్రప్రదే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సమస్యల వలయంలో కొట్టుకొట్టుమిట్టాడుతున్నారు. పంటలకు సరైన ధరలు లభించకపోవడం, పెట్టుబడికి తగినంత ఆదాయం రాకపోవడం, అప్పుల భారం, మార్కెట్ దోపిడీ, రుతుపవనాల మార్పు, కరువు,వరదలు, తెగుళ్ళు, సరైన మౌలికసదుపాయాలు లేకపోవడం వంటి సమస్యలు ఆంధ్రప్రదే రైతులను ముట్టడించి ఉన్నాయి. రైతురోజువారి సంపాదన 27 రూపాయల కన్నా తక్కువ ఉందంటే రైతుల పరిస్థితి ఏమిటో తెలుస్తుంది. పంటల సేద్యపు ఖర్చులు పెరుగుతున్నా, పంటలకు న్యాయమైన ధరలు మాత్రం లభించడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతాంగ ప్రయోజనాలకు కాకుండా, బడావ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. అసలుకేంద్రం ప్రకటించే మద్దతు ధరల నిర్ణయమే రైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. సేద్యం ఖర్చు, కుటుంబ శ్రమ, కౌలుఖర్చు, అప్పులకు వడ్డీ తదితరాలు కలిపి పంటఖర్చును నిర్ణయించకుండా, పంటఖర్చు, కుటుంబ శ్రమను మాత్రమే లెక్కించి, దానిపై 50శాతం పెంచి మద్దతుధర ప్రకటించి స్వామినాథన్ సిఫార్సులు అమలు జరిపినట్లు కేంద్రప్రభుత్వం మోసంచేస్తున్నది. ఫలితంగా మద్దతుధర రైతుకు ప్రయోజనంగా ఉండడం లేదు. కేంద్రప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన, ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకోవడానికి మూడు వ్యవసాయ చట్టాలనుచేసి, రైతాంగ తీవ్ర ప్రతిఘటన వల్ల వాటిని విరమించుకున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన వాటిని అమలు జరుపుతూనే ఉంది. నేడు కొత్త విత్తన చట్టం ముసాయిదాను ప్రకటించి దాన్ని చట్టంగా మార్చి విత్తనంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పనుంది. వ్యవసాయాన్నిదేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలు అమలు చేస్తున్నది.అందులో భాగమే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవడం, వరి క్వింటాల్ వాస్తవ ఉత్పత్తి ఖర్చు 2,090రూపాయలు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం 3,135 రూపాయల మద్దతుధర ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరమేలు రకానికి 2,388 రూపాయలు,మిగతా పంటలకు ప్రకటించక మద్దతు ధరలు కూడా ఈవిధంగానే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుంటున్నది. మద్దతుధరల ప్రకారం పంటల కొనుగోళ్లను పక్కనపెడుతున్నది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొన్నామంటే, కొన్నామన్న విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ఏరాష్ట్రంలోనూ కనీసం మద్దతుధర కూడా పంటలకు లభించడంలేదు.ఆంధ్రప్రదేశ్ లో ఏపంటకు మద్దతుధర లభించడం లేదు. వరి రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది.తుఫాన్, భారీవర్షాలకు పంట దెబ్బతినగా, మిగిలిన పంట అమ్ముకుందామంటే మార్కెట్లో ధర ఒక్కసారిగా పడిపోయింది. తాలు, తేమశాతం, మట్టి వంటి నిబంధనల పేరుతో రైతుకు మద్దతు ధర దక్కడం లేదు.నూర్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయమని కేంద్ర ప్రభుత్వ సంస్థలు తిరస్కరించడంతో వరిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చిన్న,సన్నకారు రైతులు అవసరాల రీత్యానూర్చిన వెంటనే అమ్మడం జరుగుతుంది.వారి అవసరాలను గమనించిన వ్యాపారులు 75బస్తాకుఅదనంగా మరో రెండు కేజీలు తీసుకుని రూ.1450 మాత్రమే ఇస్తున్నారు. ఫలితంగా రైతులు బాగా నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మనం పండించే వరిని మనమే తినడంలేదని, అలాంటి వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఏమిచేస్తుందని ప్రశ్నించారు.బియ్యం తినడంవల్ల దయాబెటిస్తో పాటు ఇతరజబ్బులన్నీ వస్తాయని, రాబోయే రోజుల్లో ఎవరూ వరిని తినరని చెప్పారు. రైతులు క్రిమిసంహారక మందులు ఎక్కువ వాడుతున్నారని, వాటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడంలేదని, ఈసంవత్సరం 55 లక్షలటన్నులు కొనుగోలు చేశామని, వచ్చే సంవత్సరం కొనుగోలు చేయమని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలు చాలా వింతగా ఉన్నాయి. రాష్ట్రప్రజలే కాకుండా,దేశ, విదేశాల్లో కూడా ప్రజలు బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు. బియ్యం తినకుండా మరి ఏమితినాలో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.బియ్యం ఎవరూ కొనడం లేదనిచెప్పే చంద్రబాబు గారు, రేషన్ బియ్యంతో సహాపెద్దఎత్తున విదేశాలకు బియ్యం ఎగుమతి ఎలా జరుగుతున్నది. అమెరికా తదితర దేశాల నుంచి దేశంలోకి బియ్యం దిగుమతి ఎలా జరుగుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం క్రిమిసంహారక మందులు దిగుమతి చేసుకుంటున్నది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలేగదా!వాటిని ఎందుకు నియంత్రణ చేయలేకపోతున్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ ధాన్యం ఉత్పత్తిని విడనాడి విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధానం మాత్రమే.ఇది కేంద్రప్రభుత్వ విధానంలోభాగమే.గత మూడు సంవత్సరాలుగా పెసరకు మద్దతు ధర లభించడంలేదు.ఎకరాకు దిగుబడి 2నుంచి4క్వింటాళ్లు వస్తుంది. క్వింటాఉత్పత్తి ఖర్చు 5 వేలు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర8,768 రూపాయలు. మద్దతు ధరకు ప్రభుత్వసంస్థలు కొనుగోళ్లు చేయడం లేదు. ప్రైవేట్ వ్యాపారులు 6 వేలకు మించి ధర ఇవ్వడంలేదు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదు.మొక్కజొన్నకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 2,400రూపాయలు. మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వ సంస్థలు చేపట్టకపోవడంవల్ల ప్రైవేట్ వ్యాపారులు 17 వందలకు మించి ధర ఇవ్వకపోవడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.కందికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 7,550రూపాయలు.బహిరంగ మార్కెట్లో 6వేలు మాత్రమే క్వింటాల్‌కి లభిస్తున్నది.శనగ,జొన్న,మినుములు,పత్తి,మిరప మొదలైన పంటలకు కూడా మద్దతుధరలు లభించడంలేదు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పంటలన్నింటికి ధరలు పెంచిచేసి రైతులకు మేలుజరిగేలా చేస్తానని, ధరల స్థిరీకరణ కోసంనిధిని ఏర్పాటు చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు మర్చిపోయారు. ఏపంటరైతుకు ఆశించిన ధర కల్పించలేకపోయారు.ధరల స్థిరీకరణ నిధికి వైసిపిప్రభుత్వం 3వేలకోట్లు కేటాయిస్తే,చంద్రబాబు ప్రభుత్వం 300వందల కోట్లు మాత్రమే కేటాయించారు.దీనిద్వారా పంటలు కొనుగోళ్లు ఎలాసాధ్యం. కేంద్ర,రాష్ట్రప్రభుత్వ రైతాంగవ్యతిరేక విధాలకు వ్యతిరేకిస్తూ, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలే కొనుగోళ్లు చేయాలని,కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించే విధానాలు విరమించాలని రాష్ట్రరైతాంగం ఉద్యమించాలి. ●

6MN 5 PG-GNT_6MN 5 PG-GNT.qxd 12/16/2025 12:43 AM Page 1



# గుంటూరు వార్త



## వైకాపా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమ భారీ ర్యాలీ..

**- వేల సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనంలో తాడేపల్లికి జిల్లావ్యాప్తంగా సేకరించిన సంతకాల పుస్తకాలు**



నరసరావుపేట,డిసెంబర్ 15 ప్రభాతవార్త :: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమ ర్యాలీని నిర్వహించారు. జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మాజీ మంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మ నాయుడు, కాస్ మహేష్ రెడ్డి, నంబూరి శంకర్రావు, సత్తనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి లు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం,శివుని బొమ్మ సెంటర్, మల్లమ్మ సెంటర్, చిలకలూరిపేట రోడ్డు మీదగా ఎస్ఆర్కెటి కాలనీ వరకు కొనసాగింది. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి. కార్యకర్తల ఉద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ సూపర్ హిట్ అన్నారు. కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి జనసేన టిడిపి పార్టీలకు ఓటు వేసిన వారు సైతం సంతకాలు చేశారని తెలిపారు. గడిచిన రెండేళ్లలో దోపిడీ మాత్రమే జరుగుతుందని ఎక్కడ సంక్షేమ పాలన లేదన్నారు. పల్నాడు జిల్లాలో జరిగిన కోడి సంతకాల కార్యక్రమం బూటకం అనినిందలు వేసే తెలుగు దేశం నాయకులు స్వయంగా వచ్చి



సంతకాల పుస్తకాలను పరిశీలన చేసుకోవచ్చని సవాల్ విసిరారు. ఒక్క పిలుపుతో వేలమంది ప్రజలు వీధులలో ఇసుక వేస్తే రాలనంత మందిగా రావడం విశేషం అన్నారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఓటర్లు ఉంటే కోటి మంది సంతకాలు చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. దీన్ని బట్టే అర్థమవుతుందని ప్రభుత్వంపై ఎంత మేరకు వ్యతిరేకత ఉందో స్పష్టమవుతుందన్నారు. ఆత్మ సాక్షి సర్వేలో ప్రభుత్వంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతను స్పష్టంగా తెలియజేసిందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మాజీ మంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంకర్రావు, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్మించిన మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయటం అన్యాయం అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటు పరం చేయటం ద్వారా సామాన్యులకు ఉచిత వైద్యం దూరమవు తుందన్నారు. మరోవైపు పేద విద్యార్థులకు పూర్తిగా వైద్య విద్య లేకుండా పోతుందని పేర్కొన్నారు.

**తాడేపల్లికి ప్రత్యేక వాహనంలో కోటి సంతకాల పుస్తకాలు....**

పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం వైయస్సార్సీపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేకరించిన వందల పుస్తకాలను ప్రత్యేక వాహనంలో తాడేపల్లి లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయానికి నాయకులు తరలించారు. జిల్లాలోని నరసరావుపేట,వినుకొండ,మాచర్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేట, పెదకూరపాడు, గురజాల నియోజకవర్గం నుండి వేలాది మంది కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ కార్యక్రమం పార్టీ జిల్లా నాయకులు ఊహించిన దానికన్నా సక్సెస్ కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాల నుండి సంతకాల సేకరణ లో నాలుగు లక్షల 37 వేల మంది పాల్గొనడంతో నాయకులు ప్రజాస్పందన పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ విద్యార్థి, యువజన విభాగాలతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళా విభాగాలు నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఈ ఆటోల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : : పల్నాడు జిల్లాలోని గ్రామాల శుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర మిషన్ లో భాగంగా పంచాయతీలకు ఈఆటోల పంపిణీ కార్యక్రమం



సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమరావతి, నూజెండ్ల, నాదెండ్ల, మాచర్ల, ముప్పాళ్ళ, శావల్యపురం, దాచేపల్లి, నరసరావుపేట మండల పంచాయతీ కార్యదర్శులకు 8 ఈఆటోలను అందజేశారు. మొదటి విడతగా జిల్లాలోని 8 మేజర్ పంచాయతీలకు ఈ వాహనాలు విడుదల చేశారు. కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ ఆటోలను అందజేయడం ద్వారా పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. కాలుష్య నివారణ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి అనుసరించాలన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు బాధ్యతగా సహకారం అందించాలని కలెక్టర్ కృతికా శుక్లా కోరారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పాలన సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి ఒక ఆటో ఇవ్వాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, జిల్లా అధికారులు, కూటమి నాయకులు, పంచాయతీల కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్15.ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 15న "ఆత్మార్పణ దినం"..గా పాటించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు,సోమవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించి అమరజీవికి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆంధ్ర ప్రజల ఆకాంక్షల సాధనకై అహింసాయుత దీక్షతో పోరాడి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేసినవాడిగా, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపెట్టిన త్యాగశీలిగా ఆయనను కొనియాడారు.మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆదర్శాలను జీవితాంతం ఆచరించిన వ్యక్తిగా పొట్టి రాములు జీవితం ప్రతి తరానికి ఆదర్శమని ఎస్పీ తెలిపారు. ఆయన త్యాగం వల్లనే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుందని చెప్పారు. అకుంఠిత దీక్ష, నిస్వార్థ సేవ, లక్ష్య సాధన పట్ల అచంచల పట్టుదల, కార్యదక్షత, అలుపెరుగని పోరాటం వంటి గొప్ప గుణాలను అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం మనకు బోధిస్తుందని, పోలీస్ సిబ్బంది సహా ప్రతి పౌరుడు వాటిని తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా యువత ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవ, దేశ సేవ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి, కార్యాలయ ఏఓ వెంకటేశ్వరరావు, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు అలహరి శ్రీనివాస్,అల్తాఫ్ హుస్సేన్, ఆర్ఐలు సురేష్, శ్రీహరి రెడ్డి, శివ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధునీకరించబడిన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

తెనాలి టౌన్ డిసెంబర్15(ప్రభాతవార్త):పట్టణంలో ఆధునికరించబడిన తహసీల్దార్ కార్యాలయాన్ని, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్





శ్రీ వాస్తవ, డిఆర్ఓ షేక్ ఖాజావలి,రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మరియు జిల్లా అధ్యక్షులు రవికుమార్ లతోపాటు గుంటూరు జిల్లా ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా మంత్రి నాదెండ్ల మనోహర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదపండితుల ఆశీర్వచనం అందించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆధునికి కరణ పనుల ఫోటో ప్రదర్శనను తిలకించారు.అనంతరం ఆధునికరించిన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించి, కార్యాలయ ఆవరణ అంతా పరిశీలించి,పలు విభాగాల లను ఆధునికరించిన తీరుపై తాసిల్దార్ కెవి.గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. కార్యాలయం ఆవరణలోకి ప్రవేశించగానే కార్యాలయ గోడలపై ఉన్న ప్రకటనలు పరిశీలిస్తూ,ఫైళ్లు అంటే కాగితాలు కాదు కార్యాలయాలు చుట్టూ తిరిగే ప్రజల జీవితాలు,ఎలా పడితే అలా పడవేయవద్దు, అలాగే ఉద్యోగి హోదా కన్నా అంకితభావం మిన్న మరియు సీనియారిటీ కన్నా సిన్సియారిటీ మిన్న అనే ప్రకటనలు ఏర్పాటు చేసిన తహసిల్దార్ గోపాలకృష్ణను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ గతంలో పలు ప్రాంతాల్లో తహసీల్దార్ గా పనిచేసిన ఎక్కడా లేని స్వేచ్ఛ నేడు తెనాలి ప్రాంతంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, పనులపై వచ్చే ప్రజలను వేచి ఉండకుండా సత్వరమే వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తూ సిబ్బంది సహకారంతో కార్యాలయ ఆధునీకరణకు పూనుకొన్నానని,సుమారు 140 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పరిపాలన కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన సహకారంతో ముఖ్యంగా దాతలైన సూర్యదేవర భవన మరియు లోకేష్ అలాగే డాక్టర్ నన్నపనేని ప్రతాప్ సహాయ సహకారాలతో ఈ కార్యాలయాన్ని నూతనంగా ఆధునీకరించటం



జరిగిందని తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత వేగంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలని లక్ష్యంతో తహసిల్దార్ కార్యాలయాన్ని ఆధునికరించటానికి నడుం కట్టిన తాసిల్దార్ కేవీ. గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, విధినిర్వహణలో అంకితభావంతో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తున్న తాహసిల్దార్ గోపాలకృష్ణ మరియు కార్యాలయ సిబ్బందిని అభినందిస్తూ,ముఖ్యంగా ఈ ఆధునికరణకు తమవంతుగా కృషిచేసిన దాతలు సూర్యదేవర భువన,లోకేష్, డాక్టర్ నన్నపనేని ప్రతాప్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యాలయం ద్వారా భూ సంబంధిత సేవలు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇతర పరిపాలన సేవలు ఇక మరింత సులభంగా సమర్థవంతంగా అందుబాటులోకి రానున్నాయని ప్రజా పరిపాలనను ప్రజల దగ్గరకు చేర్చటమే లక్ష్యంగా చేపడుతున్న ఈ తరహా అభివృద్ధి పనులు తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా ఊతమివ్వబోతున్నాయని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకుంటున్న ప్రతి నిర్ణయం మంచి పాలనకు నిదర్శనమని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనసిన్హా, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పట్టణంలోని సీఐలు మల్లికార్జునరావు,ఎస్. సాంబశివరావు, మాజీ మహిళా కమిషన్ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి అలాగే మండలంలోని రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పలువురు కూటమి ప్రభుత్వ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

**: మేయర్ కోవెలమూడి.. కార్పొరేషన్ లో ఘనంగా ఆయన వర్ధంతి వేడుకలు**

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 15 ( ప్రభాతవార్త ) : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయులని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కార్పొరేషన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మేయర్ రవీంద్ర తోపాటు కమిషనర్ పులి శ్రీనివాసులు, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, అన్ని విభాగాల అధిపతులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ



అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని డిసెంబర్ 15ను ఆత్మార్పణ దినంగా రాష్ట్ర కార్యక్రమంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. ఆయన చేసిన 58 రోజులు ఆమరణ దీక్ష ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహారదీక్ష అమరుడైన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని అటువంటి నిస్వార్థ వ్యక్తుల త్యాగాలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అదేవిధంగా హిందూ కాలేజ్ సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, మేనేజర్ బాలాజీ భాష, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రూ.921 కోట్లు ఎగవేసిన జగన్ ప్రభుత్వం:మంత్రి పార్థసారథి

రేపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: 2014-19 కాలంలో గృహ లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.921 కోట్లు గత వైసీపీ పాలనలో జగన్మోహన్‌రెడ్డి ఎగ్గొట్టారని రాష్ట్ర సమాచార శాఖ,బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు.రేపల్లె నియోజకవర్గంలోని లంకెవానిదిబ్బలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం 8 లక్షలు ఇళ్ళ నిర్మాణం పూర్తి చేస్తే గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం కేవలం 5.5 లక్షల ఇళ్ళ నిర్మాణం మాత్రమే పూర్తి చేసిందన్నారు. రాబోయే మూడు నాలుగు సంవత్సరాల కాలంలో 8-9 లక్షల ఇళ్ళు నిర్మాణం పూర్తి చేస్తామని హామీనిచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని మంత్రి పార్థసారథి



విమర్శించారు.కూటమి ప్రభుత్వం పాలనలో 3 లక్షలకు పైగా ఇళ్ళ నిర్మించి పంపిణీ చేసామని ఆయన చెప్పారు.ఎటువంటి వివక్ష చూపకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2019-24 కాలంలో పూర్తికాని ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేస్తారని ఆయన స్పష్టం చేశారు.అందరికీ ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు.పిఎంఎవై-2లో ఏడెనిమిది లక్షల దరఖాస్తులు అందాయని వాటిని పరిశీలించి ఒకటి రెండు నెలల్లో మంజూరు చేస్తామని పార్థసారథి ప్రకటించారు.2014-19 కాలంలో లక్షలాది కుటుంబాలకు చెందిన పేదవారికి, మధ్య తరగతి వారికి కొన్నివేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి టిడ్కో ఇళ్ళ నిర్మాణాన్ని చేసే కార్యక్రమాన్ని చేపడితే వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని వాటిని గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు.మిగిలిపోయిన టిడ్కో ఇళ్ళ నిర్మాణాన్ని 2026 సంవత్సరం జూన్ నెల నాటికి పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విఆర్ఓ సంస్థను మంత్రి పార్థసారథి అభినందించారు.

## ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయాలి

బాపట్ల,డిసెంబర్15,ప్రభాతవార్త: జాతీయస్థాయి పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈనెల 21వ తేదీన అన్ని ప్రాంతాలలో పల్స్ పోలియో చుక్కల మందు వేయాలన్నారు. 22, 23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల మందు వేయాలన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా



చుక్కలు వేయాలన్నారు. రోగులకు అన్ని విధాలుగా వైద్య సేవలు పరిపూర్ణంగా అందించిన 17 వైద్యశాలలకు జిల్లా కలెక్టర్ అవార్డులను ప్రదానం చేశారు. సంబంధిత వైద్యాధికారులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే నిర్మించాలి

**- భావితరాల భవిష్యత్ జగనన్నే అంటూ నినాదాలు**

బాపట్ల,డిసెంబర్15,ప్రభాతవార్త:గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే నిర్మించాలని బాపట్ల జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ మేరుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బాపట్ల జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ మేరుగు నాగార్జున అధ్యక్షతన బాపట్ల పట్టణంలో సోమవారం ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ తొలుత స్థానిక దగ్గుమిల్లివారిపాలెం వద్దగల వైఎస్ విగ్రహం నుంచి ప్రారంబించారు.వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీని ప్రారంబించారు.ఈ సందర్భంగా మేరుగ నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే నిర్మించాలని పి పి పద్ధతిలో నిర్మించడానికి వ్యతిరేకిస్తూ వైసిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం లో భాగంగా ఆ సంతకాల ప్రతులను తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు.పేదోడి వైద్యం పై పెద్దోళ్లు చేసిన కుట్ర అని అన్నారు.పేదవాళ్ళకు విద్య, వైద్యం సకాలంలో అందించాలని వైసిపి అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేశారన్నారు. రాష్ట్రంలో 17





మెడికల్ కళాశాలను ప్రభుత్వ నిర్వహానలోనే ఉంచితే పేద విద్యార్థులు వైద్య విద్య అందించెందుకు అవకాశం ఉందనే అలోచనతో ప్రభషుత్వ నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రప్రభుత్వానికి తెలియజేసి పనులు ప్రారంబించిన ఘనత వైసెస్ జగన్‌కే దక్కుతుందన్నారు. సమన్వయ కర్తలు ఇచ్చిన లక్ష్యాలను అధికమించి మరీ సంతకాలు చేయించారన్నారు. సంతకాలు చేసిన ప్రతులను ఈనెల 18వ తేది గవర్నర్‌కు అందించడం జరుగుతుందన్నారు. మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేయడాన్ని ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకిస్తురాన్నారు. ప్రజలు ఏవిదంగా వ్యతిరేకిస్తున్నారో ఈ ప్రదర్శన చూస్తే అర్థమవుతుందన్నారు.175 నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక ర్యాలీ తో బాపట్ల దద్దరిల్లింది. స్వచ్ఛందంగా ప్రజలు మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలని ప్రైవేట్ పర్వం చేస్తే సహించేది లేదంటూ నినాధాలు చేశారు.బాపట్ల పట్టణంలోని డిఎంపల్లి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుంచి కొత్త బస్టాండ్ వరకు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలతో భారీ ప్రదర్శన చేపట్టారన్నారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు సాక్షిగా మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసిపి పార్టీ ఈ విధానాన్ని రద్దు చేసే వరకు ప్రజల తరఫున పోరాడుతుందన్నారు. బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు నియోజకవర్గ సమన్వయకర్తలు బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదే మధుసూదన్ రెడ్డి, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్ నేతృత్వంలో బాపట్ల లో కనీవిని ఎరుగని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పీపీపీ విధానాన్ని వ్యతిరేకించి ప్రజలు రోడ్డు మీదకు వచ్చి వారి నిరసనను తెలియపరిచారు.

## నెరవేరిన పవన్ మాట... విద్యార్థులకు ఆనందమే ప్రతిపూటా: ప్రత్తిపాటి..

**- విద్యార్థులకిచ్చిన మాట నిలబెట్టుకున్న ఉపముఖ్యమంత్రి..**

చిలకలూరిపేట, ప్రభాతవార్త: పవన్ కల్యాణ్ బహూకరించిన పుస్తకాలు, కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, బుక్ రాక్స్, విద్యార్థులకు అందజేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం) సాక్షిగా విద్యార్థులకిచ్చిన మాటను ఉపముఖ్యమంత్రి పవన్



కళ్యాణ్ నిలబెట్టుకున్నారని, కేవలం పదిరోజుల్లో రూ.25 లక్షల సొంత నిధులతో 25 కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, పుస్తకాలు, వాటిని పెట్టుకోవడానికి రాక్ లు అందించి విద్యార్థులకు ప్రతి పూటా ఆనందాన్ని అందించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక శారదా జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపించిన కంప్యూటర్లు, ఛైర్స్, పుస్తకాల్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి అందజేశారు. ఐఏఎస్ లు కృష్ణతేజ, కృతికా శుక్లాలను ఆదర్శంగా తీసుకోండి..ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలనే లక్ష్యంతో చదవాలని, అబ్దుల్ కలాం, అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులతో పాటు, ఐఏఎస్ కృష్ణతేజ, కలెక్టర్ కృతికా శుక్లా వంటివారిని ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అమ్మానాన్న ఆస్తులు లేకపోయినా, సరిగా తిండి తినకున్నా మీ చదువులకోసం తపన పడుతుంటారనే నిజాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. పవన్ కల్యాణ్ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే.మాట ఇస్తే నిలుపుకునే నాయకుడిగా పవన్ కల్యాణ్ పేరు పొందారని, ఆయన గొప్పతనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. మొన్నటికి మొన్న అంధ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామానికి సరైన రోడ్డులేదని చెప్పిన వెంటనే పవన్ కల్యాణ్ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. విద్యార్థులు అడిగినవి వెంటనే అందిస్తేనే వారి విద్యాభ్యాసం బాగుంటుందనే గొప్ప ఆలోచనతో పవన్ కల్యాణ్ 10 రోజుల్లోనే చెప్పిన విధంగా అన్నీ అందజేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్



నేర్పేందుకు త్వరలోనే ఒక ఉపాధ్యాయు డిని నియమిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ, ఎంఈవో, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రత్నా జ్యోతి, చైర్మన్ పిల్లి ధనలక్ష్మి ్మ, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

6MN 6 PG-GNT_6MN 6 PG-GNT.qxd 12/16/2025 12:42 AM Page 1



## పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవే సంకల్పంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలి

బాపట్ల,డిసెంబర్15,ప్రభాతవార్త:అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి మొక్కవోని దీక్షను నేటి యువత ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్య సాధనకు ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ గారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారు తెలుగు జాతి చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానుభావుడన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే ఆశయంతో ఆయన చేసిన పోరాటం చరిత్రాత్మకమన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ లోని తెలుగు ప్రాంతాలను వేరు చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 1952 అక్టోబర్ 19న మద్రాసు (చెన్నై)లో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారన్నారు. 58 రోజుల పాటు కొనసాగిన ఆ దీక్షలో ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినప్పటికీ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని, చివరకు 1952 డిసెంబర్ 15న తెలుగు ప్రజల కల సాకారం కావాలని కోరుకుంటూ ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఆయన మరణానంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆయన త్యాగమే భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు బాట వేసిందన్నారు. పొట్టి శ్రీరాములు గారు కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి అని తెలిపారు. ఆయన జీవితం త్యాగం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీకగా నిలిచిందని, తెలుగు ప్రజల హక్కుల సాధనలో ఆయన చూపిన మార్గం నేటికీ తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. అందుకే ఆయనను గర్వంగా"ఆంధ్రుల అమరజీవి"గా స్మరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ పి.బాల మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, ఏఓ బి. శ్రీనివాసరావు, ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలి

బాపట్ల,డిసెంబర్15,ప్రభాతవార్త: వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.



జిల్లా నలుమూలల నుండి వచ్చిన 75 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు.సమాజంలో కొందరు వ్యక్తులు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మన మొదటి గురువులు తల్లి-దండ్రులని, వారు మన కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదని, వారిని ఆదరించి, గౌరవించి, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.కుటుంబ కలహాలు, స్థల వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన సమస్యలు, వృద్ధాప్యంలో తమను చూసుకోవడం లేదని వృద్ధులు వ్యక్తం చేసిన ఫిర్యాదులు తదితర పలు సమస్యలపై పిర్యాదిదారుల నుండి మొత్తం 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, డిసిఆర్బి డీఎస్పీ పి.బాల మురళీకృష్ణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కె. భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ డబ్ల్యూఎస్ఐ లక్ష్మీమీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలి

పిట్టలవానిపాలెం, డిసెంబర్ 15,ప్రభాతవార్త:అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలని బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ మరియు పిట్టల వాని పాలెం మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు అన్నారు.మండల పరిదిలోని శాఖ గ్రంథాలయం కార్యాలయంలో కార్యాలయం అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి , సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ మరియు పిట్టల వాని పాలెం మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాభివృద్ధి కమిటీ సభ్యులు బేతాళం సుబ్బరాజు, రిటైర్డ్ ఆర్మీ అధికారి ఎస్ కె బాజీ, వేగేసిన నాగరాజు, తాడికొండ నాగ మురళి,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీయూ రాష్ట్ర ఆర్థికకార్యదర్శిగా కే కోటేశ్వరరావు

చిలకలూరిపేట, ప్రభాతవార్త:ఎస్టీయూ రాష్ట్ర ఆర్థికకార్యదర్శిగా కే కోటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి గా కే కోటేశ్వర రావుని ఆదివారం కడపలో జరిగిన 79వ వార్షిక కౌన్సిల్ నందు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి గా ఎన్నుకున్నారు. కే కోటేశ్వరరావు నాదెండ్ల మండలం గణపవరం హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ గా పనిచేస్తున్నారు. వారు నాదెండ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా 10 సంవత్సరాలు సేవలందించారు ఉమ్మడి గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షులుగా.జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గా. రాష్ట్ర ఎస్టీ యు పీఆర్సీ కమిటీ కన్వీనర్ గా. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట ఏరియాలో ఎస్టీయు ను బలోపేతం చేయడం లో కృషి చేశారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడి గా విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దడం లో ఉత్తీర్ణత శాతం పెంచడం లో.పాఠశాల విద్యార్థుల నమోదు పెంపు లో కృషి చేశారు రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల ఎస్ టి యు చిలకలూరిపేట పట్టణ చిలకలూరిపేట మండలం నాదెండ్ల ఎడ్లపాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె కోటేశ్వరరావు, ఎం.జయ ప్రకాష్ షేక్ మున్నెస్వలి వదితి రమణ నాయక్ షేక్ మదార్ భాషా దుర్గాప్రసాద్ జి కోటేశ్వరరావు సతీష్ కుమార్ బొంత రవి తేజ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు ఎం శరద నాగూర్ వలి రాష్ట్ర డైరీ కన్వీనర్ ఫోటో శ్రీనివాసరావుతదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సంఘ అభివృద్ధి కి కృషి చేయాలని మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. 11వ ఎస్టీ యూ పీఆర్సీ కమిటీ కన్వీనర్ గా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పీఆర్సీ నీ నివేదించిన కె కోటేశ్వర రావు గారు రాష్ట్ర ప్రభుత్వం లో ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. 2010 సంవత్సరం లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందటం జరిగింది.



## నాదెండ్ల ఎస్సైగా వెంకటేశ్వరరావు

నాదెండ్ల, ప్రభాతవార్త: నాదెండ్ల నూతన ఎస్సై గా ఆర్. వెంకటేశ్వరరావు నేడు బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో గ్రామ సచివాలయ ఉద్యోగిగా ఎంపికై, యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ సహాయకులుగా పనిచేస్తూ,ఈ ప్రభుత్వంలో ఎస్సైగా ఎంపికయ్యారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రొబేషనరీ ఎస్సై గా పనిచేస్తున్న ఈయనకు తొలి నియామకం నాదెండ్ల పోలీసు స్టేషను అయింది. ఈ సందర్భంగా స్టేషను సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సచివాలయాల సిబ్బంది వెంకటేశ్వరరావుకు కలిసి అభినందనలు తెలిపారు.



## టిడ్కో గృహాల్లో లబ్దిదారులకు చర్యలు

చిలకలూరిపేట, ప్రభాతవార్త:టిడ్కో గృహాల్లో లబ్దిదారులు నివాసముండేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ రఫాని తెలిపారు. ఈ నెల 16 వ తేదీ చిలకలూరిపేట టిడ్కో గృహాల్లో జరిగే లబ్దిదారుల సమావేశానికి సంబంధించి స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ రఫాని,జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్, కమిషనర్ శ్రీహరి తో పాటు మున్సిపల్ టీడీ రహీమ్ పరిశీలించారు. లబ్దిదారుల సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ రఫాని తెలిపారు. పట్టణంలోని నీ లబ్దిదారులు ఈ మీటింగ్ కు హాజరవ్వాలని కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి

చిలకలూరిపేట, ప్రభాతవార్త:జై వాసవి జై జై వాసవి డి 1512 2025 సోమవారం ఉదయం 9.30 నిమిషములకు అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భాస్కర్ థియేటర్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్ (768) చిలకలూరిపేట తరఫున పూలమాలలతో ఘనంగా సత్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఉయ్యూరు వెంకట ప్రసాద్, సెక్రటరీ కొత్తమాసు పూర్ణచంద్రరావు, ట్రెజరర్ శనగపల్లి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పొట్టి సుబ్బారావు, ఓబులశెట్టి మల్లికార్జునరావు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణ కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

గుంటూరువెస్ట్, డిసెంబరు 15, ప్రభాతవార్త : అమరజీవిపొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అమరజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా అమరజీవి నిలిచారన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే



మహోన్నత లక్ష్యంతో ఆయన చేపట్టిన నిరాహార దీక్ష దేశ చరిత్రలోనే ఓ అపూర్వ అధ్యాయంగా నిలిచిందన్నారు. తన ప్రాణ త్యాగంతో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు బాటలు వేసిన పొట్టి శ్రీరాములు, కోట్లాది మంది తెలుగు ప్రజల ఆకాంక్షలకు వాస్తవ రూపం తీసుకువచ్చారని వివరించారు.స్వార్థం లేని సేవాభావం, అచంచలమైన సంకల్పబలం, ప్రజల పట్ల అపారమైన ప్రేమ పొట్టి శ్రీరాములు జీవన సారాంశంగా వర్ణించారు. అమరజీవి చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయన్నారు. అమరజీవి ఆశయాలను కొనసాగించడమే నిజమైన స్మరణ అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ ఏర్పాట్లు పరిశీలించిన హోం మంత్రి

గుంటూరువెస్ట్, డిసెంబరు 15, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన మంగళగిరిలో పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం డిప్యూటీ ఇన్స్పెక్టర్ బి. సత్య యేసు బాబు, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ లతో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా పోలీస్ నియామకం చేపట్టడం అందులో ఎంపికైన ఆరు వేల ఒక వంద మంది అభ్యర్థులకు మంగళగిరి 6వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ లో 16వ తేదీన నియామక పత్రాలు అందించనున్నారు. ఇందులో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొని అభ్యర్థులకు నియామక పత్రాలు అందించనున్నారు. సభా ప్రాంగణంలో వసతులు ఏర్పాటు, వివిధ జిల్లాల నుండి వచ్చే అభ్యర్థులకు కూర్చునే ఏర్పాట్లు పరిశీలించారు. వాహనాలకు, వచ్చే బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. ఏర్పాట్లు అన్నీ సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నైతిక విలువలతో నాయకులను తయారుచేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ

### - ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 15,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి పునాదిగా నిలుస్తూ, నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగిన నాయకులను తయారుచేసే కర్మాగారంలా పనిచేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 23వ, 28వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లో నిజాలతో తిప్పికొట్టాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించే బాధ్యతను తామే తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి, వివరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అలాగే, నియోజకవర్గంలోని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, ప్రతి కార్యకర్తే పార్టీ బలమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్లు మేళం సైదయ్య, తన్నీరు కృష్ణ,లామ్ వర్ధన్, ఏపీ యాదవ్ మరియు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

చిలకలూరిపేట, ప్రభాతవార్త: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా వికసిత భారత్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత మల్లెల శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావులలో చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తోందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్ చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరావు పట్టణ మాజీ అధ్యక్షులు దడబడ పుల్లయ్య యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులుగుజ్జు మహేష్ సోషల్ మీడియా ఇంచార్జి రావికింది రామకృష్ణ యూవ మోర్చా నాయకులు ఫణి పట్టణ ఉపాధ్యక్షులు నరవార్య హనుమాన్ సింగ్ పట్టణ కార్యదర్శి రాయుడు బీజేపీ నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు ఉప్పాల భాస్కరరావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



## నవ్యావిష్కరణలతోనే సమాజ స్థితిగతుల్లో సానుకూల మార్పు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 15,ప్రభాతవార్త : ఆర్థికాభివృద్ధిలో ఏదేశమైనా దూసుకుపోవాలంటే మానవవనరులు విరివిగా అందుబాటులో ఉండాలని నవ్యావిష్కరణతోనే సమాజ స్థితిగతుల్లో సానుకూల మార్పు తీసుకురాగలమని అందుకు తగు సమర్థత ఉండేలా యువతను సిద్ధం చేసేలా విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.కాలంతోపాటు మారని పాఠ్యప్రణాళికలు,అధ్యాపకుల కొరత,మౌలిక వసతుల లేమితో దేశంలో యూనివర్సిటీలు కునారిల్లుతున్నాయని అంతర్జాతీయ ర్యాంకింగుల్లో స్థానం చూస్తుంటేనే పరిస్థితి అర్థమవుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.నిరుద్యోగుల ఉత్పత్తి కేంద్రాలుగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు మారిపోయాయని ఆ సంస్థ ప్రమాణాలను మదింపు చేసే "న్యాక్" ధృవీకరణ ఎన్నో అవకతవకలతో ప్రహసనంగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో ఉన్నత విద్యకు నూతన జవసత్వాలందించే లక్ష్యంతో వికసిత్ భారత్ శిక్షా అధిక్షణ్ బిల్లుకే కేంద్రం ఆమోదించడం మంచి పరిణామమని అయితే ప్రతిపాదిత శాసన నియమాలు సక్రమంగా అమలు అయితేనే మెరుగైన ఫలితాలు సాధించగలమని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## అలరించిన జానపద నృత్యపోటీలు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 15,ప్రభాతవార్త :స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా సంస్కార భారతి అధ్యక్షుడు ఇండ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో భరతమాట పూజాదినోత్సవ వేడుకలు నవంబర్ 16నుంచి జనవరి 15వరకు ప్రతి ఆదివారం పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహిస్తున్న క్రమంలో జానపద నృత్యపోటీల్లో 34బృందాలు పాల్గొని కనుల పండువగా నృత్య ప్రదర్శనలిచ్చారు.రెండు నదులు వాటి ప్రాముఖ్యతపై వ్యాస రచన పోటీలు,మహాభారతం లోని ధర్మరాజు పాత్రపై అవగాహన రాత పరీక్షలు నిర్వహించారు.సంస్థవారు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,బిస్కెట్స్ అందించారు.



## ఎముకలు కీళ్ళ వ్యాధి నివారణకు అధునాతన చికిత్సలు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 15,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ జరిగింది.సభలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.కృష్ణ స్రవంత్ ప్రధానవక్తగా పాల్గొన్నారు.ఆరోగ్యసభలో డాక్టర్ కృష్ణస్రవంత్ మాట్లాడుతూ అధునాతన వైద్య సహాయంతో ఆర్థోపెడిక్ వ్యాధులు, సమస్యలు తొలగించుకొని మంచి జీవితాన్ని మరల పొందే అవకాశం ఏర్పడిందన్నారు.మోకాళ్ళ అరుగుదలపై 60ఏళ్ళు దాటిన తర్వాత టాబ్లెట్ల వల్ల ఉపయోగం ఉండదన్నారు.మోకాళ్లలో కార్టిలేజ్ పొర దెబ్బతిన్నప్పుడు ఆపరేషన్ చేయాల్సి వస్తుందన్నారు. ధూమపానం, మద్యపానం,కాఫీ వంటి అలవాట్లు వల్ల శరీరంలో కాల్షియం తగ్గే అవకాశం ఉందని కావున వాటిని మానుకోవాలన్నారు.ఆరోగ్యసభకు హాజరైన వారు లేవనెత్తిన ఆర్థోపెడిక్ సమస్యల గురించి సందేహాలు డాక్టర్ కృష్ణ స్రవంత్ నివృత్తిచేశారు. అనంతరం సంస్థ సభ్యులు డాక్టర్ కృష్ణ స్రవంత్‌ను ఘనంగా సత్కరించారు.ఆరోగ్యసభకు టివి సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా,రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కె.చంద్రశేఖరరావు, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత మేనేజర్ ఫణికుమార్,ఆదిత్య హాస్పటల్ పిఆర్ఓ లు షేక్ కరీముల్లా,నూరుల్ పాల్గొని ప్రసంగించారు.



## సమగ్ర ఓటర్ల జాబితా పరిశీలన అస్తవ్యస్తం

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 15,ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా చేపడుతున్న సమగ్ర ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ అస్తవ్యస్తంగా,అసమగ్రంగా ఉందని ఈప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నవారు విమర్శించారు.సంస్థ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు,ప్రజాస్వామ్య భవిష్యత్ అంశంపై చర్చ జరిగింది.ఈ సమావేశంలో విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ఓటర్ల జాబితాల ప్రామాణికతను ధృవీకరించడానికి కేంద్ర ఎన్నికల కమీషన్ కి సామర్థ్యం ఉన్నట్లు కనిపించడం లేదని,ఇలా అయితే మొత్తం ఎన్నికల ప్రక్రియ సమగ్రతకే ప్రమాదమన్నారు.విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ ఢిల్లీ,కర్ణాటక,హర్యానా,బీహార్ వంటి రాష్ట్రాల ఓటర్ల జాబితాల్లో నకిలీ ఓటర్ కార్డులు ఒకే చిరునామాతో బహుళ ఓటర్ల ఉన్నట్లు ఆధారులు ఉన్నప్పటికీ వాటిని గుర్తించేందుకు ఎన్నికల కమీషన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం లేదన్నారు.చర్చలో న్యాయవాది అవధానుల హరి,విశ్రాంత అధికారి మురళీకృష్ణ,సి.సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.




## జాతీయ అంధుల టీ 20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

### - టోర్నమెంట్ ని ప్రారంభించిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి బి కృష్ణమోహన్

గుంటూరు, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : జాతీయ అంధుల టీ 20 క్రికెట్ టోర్నమెంట్ గుంటూరు జిల్లా నంబూరు సమీపంలోని గోకరాజు గంగరాజు, ఎమ్మెస్ కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి బి కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించారు. ఇండస్ఇండ్ బ్యాంకు నగేష్ పేరిట ఇంటర్నేషనల్ టీం మాజీ కెప్టెన్ అజయ్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ఎనిమిదవ ఎడిషన్ గా ఐదు జట్టులుగా జరగనుంది. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ అంధ క్రీడాకారులు ప్రతిభతోపాటు ఆత్మవిశ్వాసం చాటుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ టోర్నమెంట్ ను ప్రారంభించే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని, వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు ఉత్తమమైన ప్రతిభతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్కు కారణమైన, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు.శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది అన్నారు. బ్లైండ్స్ కి క్రికెట్ తో పాటు పారా అథ్లెటిక్స్ సహా అనేక క్రీడా రంగాలలో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తుందన్నారు. వీరి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవోను తీసుకొచ్చిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ అమలు చేస్తూనే గుర్తు చేశారు. దీనిని అవకాశం గా చేసుకొని స్పోర్ట్స్ కోటాలో మూడు శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా చైర్మన్, సమర్ధనం ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జీకే మహంతేష్, ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి కోటేశ్వరరావు, దివ్యాంగులు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, ఏపీ డీఏ ఎస్ సి ఏ పి చైర్మన్ నారాయణస్వామి, గ్లావిన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ చెన్నా కరుణ, సి ఏ బీ ఏపీ అధ్యక్షులు చెన్న శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగువారు మరువలేరు - గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ అమరజీవి గా చరిత్రలో నిలిచిపోయిన పొట్టి శ్రీరాములు గారి త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిదని,భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 54 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ రోజు మనం స్వేచ్ఛగా"మేము ఆంధ్రులం, మేము తెలుగువాళ్లం" అని గర్వంగా చెప్పుకునే అవకాశం కలగడం ఆయన చేసిన త్యాగానికి నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా తెలుగువారి ఖ్యాతి, గౌరవం పెరుగుతుందంటే దానికి మూలకారణం పొట్టి శ్రీరాములు గారి మహోన్నత త్యాగమేనని ఎమ్మెల్యే తెలిపారు.స్వార్థపూరిత రాజకీయాలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో, స్వలాభం కోసం కాకుండా రాష్ట్ర ఆవిర్భావం కోసం తన జీవితాన్నే అర్పించిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ఆయన జీవితాన్ని, త్యాగాన్ని భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక పొట్టి శ్రీరాములుగుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 15,ప్రభాతవార్త: తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు, భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గుంటూరు నగరంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నసీర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచిన నిజమైన గాంధేయవాది అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. హరిజనోద్ధరణ కోసం, సమాజ హితం కోసం ఆయన నిరంతరం తపించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి శ్రీరాములు చలించిపోయారని చెప్పారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. ఒక జాతి కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగం తెలుగు నేలను కదిలించిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి మహనీయుని బాటలో కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్లు పోతురాజు సమత, షైక్ దీప్తి, షైక్ మీరవలి, సిటీ బస్ బాబు, కొనాకళ్ళ సత్యం, కొత్తూరి వెంకట్, పోతురాజు చంద్రశేఖర్, దేవళ్ళ వెంకట్, మండవ శ్రీనివాస్, బాబురావు, ఆర్వేపల్లి శ్రీనివాస్, చైతన్య, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వార్త



## ప్రజాసంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన:మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.మండలంలోని లంకెవానిదిబ్బలో సోమవారం జరిగిన యూనాడల సామాజిక సభా మందిరం ప్రారంభోత్సవ సభలో మంత్రి అనగాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరూ చేసిన అభివృద్ధి గురించి వర్ణించుకోవాలన్నారు.16 నెలల్లో చేసిన అభివృద్ధి పనులు భావితరాలకు వేసే పునాదుల గురించి ఖచ్చితంగా వర్ణించాలన్నారు. మంచి గురించి చెప్పుకోకపోతే పొరపాటువుతుందని అనగాని సూచించారు.డైవర్షన్ పాలిటిక్స్ లో దొంగల మాటలు నమ్మరాదని మీకు ఎవరు మంచి చేశారో వారిని ఆత్మసాక్షిగా ఆటువంటి వారిని మాత్రమే గుర్తించాలని ఆయన కోరారు. మత్స్యకార కుటుంబానికి రూ.20 వేలు ఆర్థి క సహాయం,వేట వేటకు సంబంధించిన సామగ్రిని అందజేస్తూ చేదోడు వాదోడుగా ఉండేలా చంద్రబాబు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. పేదవాడికి మేలు చేయగలరంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వలనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఒక్కసారి అధికారంలోకి తేవాలని గత వైసీపీ కోరగానే అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని అధోగతిపాల్జేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దన్నారు.20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కారకులైనందున ప్రతి కుటుంబంలోని ఒకరు నేడు అక్కడ ఉద్యోగం చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో 2 లక్షల 90 వేల ఇళ్ళు నిర్మించి లబ్ధిదారులకు ఇచ్చిన పరిస్థితి కూటమి పాలనలోనే సాధ్యపడిందన్నారు.2019-24 సంవత్సరంలో వైసీపీ పాలనలో లంకెవానిదిబ్బ ప్రాంతం ఏ అభివృద్ధి చెందిందా అని ప్రజలను మంత్రి అనగాని ప్రశ్నించగా ప్రజలు లేదంటూ చెప్పారు.ప్రజల హక్కులను గత పాలకులు హరించివేశారన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చి సూపర్ 16 పథకాలు అమలు చేసామని ఆయన చెప్పారు.నూతనంగా రోడ్లు,బస్సులు వస్తున్నట్లు ఆయన తెలిపారు.55 వేల కోట్ల రూపాయలు పెన్షన్ పథకానికి ఖర్చు చేశామన్నారు.మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. రా ష్ట్ర సమాచార శాఖ,బాపట్ల జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి పూర్తిస్థాయి ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు.సహకార మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు తీర ప్రాంత అభివృద్ధి జరుగుతున్నదన్నారు. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ ఎన్.రామలక్ష్మి,టిడిపి నాయకులు పంతాని మురళీధరరావు,అనగాని శివప్రసాద్,బి.వి.నాగేశ్వరరావు,మేకా రామకృష్ణ,ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**- ధర్మకర్తల మండలి డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాధరావు**

పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాధరావు సూచించారు. భగవద్గీత పోటీల్లో ఉత్తమ శ్రేణి సాధించి, బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న వరాకం శారదాదేవి దంపతులను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుర్నాధరావు మాట్లాడుతూ చిన్న తనం నుంచే తమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించడంతోపాటు శ్లోకాల సారాంశాన్ని కూడా తెలియజేయాలన్నారు. భగవద్గీత మనిషి మనుగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మరో డైరెక్టర్ వరాకం రంగబల్లి మాట్లాడుతూ మైసూర్లోని అవధూత పీఠం దత్త జయంతిని పురస్కరించుకొని ఆన్లైన్లో భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహించిందన్నారు. ఈ పోటీల్లో వరాకం శారదాదేవి ఉత్తమ శ్రేణి సాధించిందన్నారు. ఈమెకు అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ్యులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా బంగారు పతకాన్ని, సర్టిఫికెట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయంలో శారదాదేవి దంపతులను సాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధరణికోట సాయికిరణ్, గుడివాడ పవన్, వరాకం శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్లో పెదపర్రు విద్యార్థుల ప్రతిభ

పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: మండల పరిధిలోని పెదపర్రుతాదిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెయిట్లిఫ్టింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరచినట్లు ప్రధానోపాధ్యాయుడు జెబీఎస్ బసవయ్య తెలిపారు. గుంటూరులోని టిజెపిఎస్ కళాశాలలో మోగా స్పోర్ట్స్ మీట్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 44వ విభాగంలో పెదపర్రుతాదిపర్రు విద్యార్థులు షేక్ నఫీసా 63కిలోల విభాగంలో బంగారు పతకం, 69కిలోల విభాగంలో టి.అలేఖ్య బంగారు పతకం, 45కిలోల విభాగంలో కె.లాస్యబంగారు పతకం, 60కిలోల విభాగంలో జి.నవీన్ బంగారు పతకం, 71కిలోల విభాగంలో బి.మాధవ, కె.నగేష్లు రజతపతకాలను, ఎం.అజయ్బాబు బంగారు పతకాలను సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను అందుకు కారణమైన వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.సరళాదేవిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఎన్ఆర్బీ-డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్టు మంజూరు

పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఢిల్లీలోని నావల్ రీసెర్చ్ బోర్డు(ఎన్ఆర్బీ)-డీఆర్డీవో నుంచి ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టు మంజూరైనట్లు యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్లర్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజనీరింగ్ పరిధిలోని డిపార్టుమెంట్ ఆఫ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి.అశోక్కుమార్, విజ్ఞాన్స్ వర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్య, అలాగే భువనేశ్వర్లోని సీఎస్ఐఆర్-ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీకి చెందిన డిపార్టుమెంట్ ఆఫ్ హైడ్రో అండ్ ఎలక్ట్రోమెటలర్జీ విభాగాధిపతి, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కాలి సంజయ్లకు సంయుక్తంగా ఈ ప్రాజెక్టు మంజూరైనట్లు వెల్లడించారు. పైలెట్ స్కేల్టెస్టింట్ ఆఫ్ ప్రాసెస్ ఫ్లో షీట్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎన్మైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ ఫ్రమ్ సీ వాటర్ బిట్టెర్న్ అనే అంశంపై నిర్వహించనున్న ఈ పరిశోదనలకు రూ.74.35లోల విలువైన గ్రాంట్ను మూడు సంవత్సరాల కాలనాఇకి ఎన్ఆర్బీ-డీఆర్డీవో మంజూరు చేసిందని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రభుత్వం, రక్షణ సంస్థల నుంచి వరుసగా నిధులు లభించడం యూనివర్సిటీ పరిశోధనా సామర్థ్యానికి నిదర్శనమని వైస్ చాన్స్లర్ చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా పరిశోధకులతోపాటు పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు కూడా ప్రత్యక్షంగా పరిశోధన అనుభవం లభిస్తుందని తెలిపారు. ఎన్ఆర్బీ-డీఆర్డీవో నుంచి ప్రతిష్టాత్మక గ్రాంట్ సాధించిన ప్రొఫెసర్ పి.అశోక్కుమార్, రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్యలను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు అభినందించారు.




## పీజిఆర్ఎస్కు తొమ్మిది అర్జీలు



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు వివిధ రకాల సమస్యలకు సంబంధించి తొమ్మిది అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో రెవెన్యూకు సంబంధించి-3, ఇరిగేషన్కు సంబంధించి ఒకటి, విద్యుత్శాఖకు సంబంధించి ఒకటి, సర్వేకి సంబంధించి ఒకటి, రిజిస్ట్రేషన్కు సంబంధించి-3అర్జీలు అందినట్లు చెప్పారు. సమస్య పరిష్కారం కోసం అర్జీలను ఆయాశాఖలకు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఎపిఎం జోయిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీమణిద్వీప వర్ణన కోటి పారాయణ మహోత్సవాలు..
## ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రేవతి బలరామ్



ఎ కొండూరు, డిశంబర్ 15, ప్రభాతవార్త :ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు పట్టణ జై వాసవి జైజై వాసవి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి క్షేత్రంలో పూజ్యగురు శ్రీ శ్రీధర స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ మణిద్వీప వర్ణన కోటి పారాయణ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర పౌర్ణమి ఈ నెల 5 నుండి శుక్రవారం ఉదయం 9.36 గంటలకు లోక క్షేమం మరియు కళ్యాణార్ధం, అఖండ సౌభాగ్యాలను కలిగించే శ్రీ మణిద్వీప వర్ణన కోటి పారాయణ మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించినట్లుస్థానిక వ్యవస్థాపక ధర్మకర్తల మండలి ఎ వాసవీ క్షేత్ర ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి కె.రేవతి బలరాం, అధర్వ అవధాని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏక పారాయణ నిర్వహించినట్లు ఈ కార్యక్రమంలో ఎ కొండూరు మండలం నుండి ఇంకా తిరువూరు రాజుగూడెం పుట్రేల వివిధ గ్రామాల నుండి వందలాది మంది భక్తులు విచ్చేసి పారాయణం మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి (రిటైర్డ్ హెచ్ఎం) ఎం.రేవతి బలరాం తెలిపారు.

## న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులదే..

**- ఐఎఎల్ కోర్టు డైరీల ఆవిష్కరణ సభలో జడ్జి శైలజ**

తిరువూరు, డిశంబర్ 15, ప్రభాతవార్త :మన దేశంలోని కార్యనిర్వాహక వ్యవస్థలు చేసే చట్ట వ్యతిరేక చర్యలను కనిపెట్టి అవి సరైన మార్గంలో నడవడానికి న్యాయ వ్యవస్థ పని చేసే విధంగా రాజ్యాంగం న్యాయ వ్యవస్థ హక్కులు కల్పించిందని అందుకే న్యాయవ్యవస్థకు ఉన్నతమైన గౌరవం ఉన్నదని గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత న్యాయవాదులపైనే ఉంటుందని సోమవారం ఉదయం మైలవరం కోర్టు వద్ద ఐఎఎల్ 2026 కోర్టు డైరీలు టేబుల్ క్యాలెండర్లు మైలవరం న్యాయవాదుల సమక్షంలో ఆవిష్కరిస్తూ మైలవరం జూనియర్ జడ్జి ఎం.శైలజ ప్రసంగించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ సౌజన్యంతో రాష్ట్రంలో న్యాయవాదులు అందరికీ ఐఏఎల్ కోర్టు డైరీలు టేబుల్ క్యాలెండర్లు ఇవ్వటం జరుగుతుందని ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిని శేషగిరిరావు బుద్ధవరపు వెంకటరావు వీటి కిషోర్ ఒర్చు శ్రీనివాసరావు, ప్రభుత్వ న్యాయవాది ఏడి ప్రసాద్ మాజీ ఏజీపీ మధు ఆంజనేయులు మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు మాజీ అధ్యక్షులు ఎం రవికుమార్ ఎం శరత్ బాబు జూనియర్ న్యాయవాదు బి దినేష్ ఎం తనూజ్ ఎస్ శివ మల్లికార్జునరావు మహిళా న్యాయవాదులు సుజిని, దివ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మార్పణం చేసుకున్న పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి : సిపి రాజశేఖరబాబు

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 15,ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్ర అవరతణ కోసం,దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, స్వాతంత్ర్య సాధనకు ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలను,సేవలను స్ఫూర్తిగా తీసుకొని విధుల్లో పునరంకితం అవుదామని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన,పోలీసు అధికారులు పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించి అమరులయ్యారని,ఆయన సేవలను స్మరించుకుని నివాళులర్పించారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం పొట్టి శ్రీరాములు చేసిన కృషి ఎనలేనిది

**: అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్) డి.చంద్రశేఖర్**



విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 15,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం పొట్టి శ్రీరాములు చేసిన కృషి వెలకట్టలేనిదని,భాష ప్రాతిపదికగా రాష్ట్రాల ఏర్పాటు ప్రాంతీయ భాషలు,సంస్కృతులను పరిరక్షించడంలో ఆయన పాత్ర కీలకమైనదని అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం వద్ద పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనతో పాటు అకౌంట్స్ ఆఫీసర్ సత్యన్నారాయణమూర్తి కార్పొరేషన్ సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. తొలుత శ్రీరాములు చిత్రపటానికి పూమాలలు వేసి మహాత్ములను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం,ఆంధ్రుల ఆశయ సాధన కోసం ఆయన చేసిన త్యాగానికి ఆయనకు మరణానంతరం అమరజీవి అనే బిరుదు ప్రదానం చేశారన్నారు. ఇటువంటి మహనీయుల వర్ధంతి సందర్భంగటా వారిని స్మరించుకోవడమే కాక భావితరాలకు వారి గురించి తెలియచేయడం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఇన్ఛార్జి చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి,కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరువూరు ఆర్డీవోలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నివాళులు

తిరువూరు, డిశంబర్ 15, ప్రభాతవార్త :ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కుమారి కె. మాధురి పాల్గొని, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన మహోన్నత త్యాగాన్ని ఈ సందర్భంగా స్మరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రెవెన్యూ డివిజనల్ అధికారి పొట్టి శ్రీరాములు ఆదర్శాలు, అంకితభావం, నిస్వార్థ సేవలను గుర్తు చేస్తూ, ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని అధికారులు మరియు సిబ్బందిని కోరారు. ప్రజాసేవ పట్ల నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కోటి సంతకాల జాతర...

తాడేపల్లి,డిసెంబర్ 15,ప్రభాతవార్త : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చారు.మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యకర్తలు,నాయకులతో జాతరను తలపించింది.బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్.అం బేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు,నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. మంగళగిరి గాలిగోపురం మీదుగా మెయిన్ బజార్ నుండి సీతారామ కోవెల మీదుగా గుంటూరు జిల్లా వైసీపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జీ వేమారెడ్డి,ఎమ్మెల్సీ హనుమంతరావు లు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య,అలాగే ప్రజలకు వైద్యం దూరమవుతుందని ఆరోపించారు.వైసీపీ హాయాంలో 17మెడికల్ కళాశాలను తీసుకొచ్చామని,వాటిలో ఐదింటిని పూర్తి చేశామని,వాటిలో అడ్మిషన్లు కూడా పూర్తి చేశామన్నారు.ర్యాలీలో తాడేపల్లి,మంగళగిరి,దుగ్గిరాల మండలాల నుండి కార ్యకర్తలు,నాయకులు భారీగా పాల్గొన్నారు.కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్,మంగళగిరి మండల అధ్యక్షులు నాలీ వెంకటకృష్ణ,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి,తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య,దుగ్గిరాల మండలం అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య,జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు,వివిధ విభాగ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్ళు,కార ్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## అధ్వాన్నంగా కాజనంబూరు రహదారి..

*..హైవేను తలపించేలా వాహనాల రాకపోకలు..*

*..రహదారిపై భారీ గుంతలు..*

*..అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలి..*

*..జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర్..*



మంగళగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త: మంగళగిరి మండలం కాజ గ్రామం నుండి గుంటూరు కృష్ణా ఛానల్ (కాలువ) మీదుగా నంబూరు చేరుకునే రహదారి అధ్వానంగా తయారయింది. టోల్ ఫీజు చెల్లించకుండా తప్పించుకునేందుకు పదుల సంఖ్యలో భారీ వాహనాలు ఈ మార్గంలో రాక పోకలు సాగిస్తున్నాయి. హైవేను తలపించేలా రద్దీ నెలకొంది. ఈ క్రమంలో రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. రెండు గ్రామాల మధ్య ప్రజలు, రైతులు తమ అవసరాలు నిమిత్తం రాక పోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పొడవునా పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో పలు సందర్భాల్లో వాహన చోదకులు క్రింద పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంటూరు కృష్ణా కాల్వ పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన కు ఇరువైపులా ప్రజల రక్షణ నిమిత్తం ఏర్పాటుచేసిన ఇనుప సువ్వలు విరిగిపోయాయి. వాహన చోదకులు, పాదచారులకు ప్రమాదం ఉండటంతో ఆందోళన వ్యక్తమోతోంది.

..తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి.. జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర్.. గుంటూరు కృష్ణ కాల్వ మీదగా కాజ నుండి నంబూరుకు చేరుకునే రహదారి గుంతల మయంగా మారిందని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో ఇటుగా రాకపోకలు సాగిస్తుండటంతో రహదారిపై భారీ గొంతులు ఏర్పడ్డాయని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు. పంట పొలాలకు వెళ్లే రైతులు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కాజ నంబూరు రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని, జనసేన పార్టీ నేతగా కాకుండా కాజ గ్రామ పౌరుడిగా కోరుతున్నట్లు చెప్పారు. కాల్వ పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదపరితంగా మారిందని, వంతెనను పునర్నిర్మించాలని కంకణాల శంకర్ కోరారు.

## ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్

మంగళగిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త : హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న యూఎస్ కాన్సులేట్ బృందం సోమవారం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించింది. యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ నేతృత్వంలో ఎనిమిది మంది కాన్సులేట్ ఉన్నతాధికారులు యూనివర్సిటీకి విచ్చేసి ఉపకులపతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ లతో పాటు డీన్స్, డైరెక్టర్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అధికారులతో బోర్డు రూమ్ లో సమావేశం అయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య సతీష్ కుమార్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరంపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యూనివర్సిటీ ప్రగతిని వివరించారు. యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యాబోధన, పరిశోధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న సహకారం గురించి విశదీకరించారు. యూనివర్సిటీ ఐ ఆర్ హెచ్ ఎస్ డైరెక్టర్ లక్ష్మీ ్మనరసింహన్ యుఎస్ లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కలి, కార్నగ్రీ మెలన్ యూనివర్సిటీలతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కి ఉన్న భాగస్వామ్య ఒప్పందాలను వివరించారు. ఏటా ఉన్నత విద్య కోసం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి యూఎస్ కు వెళుతున్న విద్యార్థుల గురించి తెలియజేశారు. సెమిస్టర్, ఇంటర్నె షిప్, ఇంటర్నేషనల్ ట్రాన్స్ఫర్ ప్రోగ్రామ్ ల గురించి వివరించారు. ఈ సందర్భంగా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ అడిగిన పలు ప్రశ్నలకు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ సతీష్ కుమార్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ తన బృందంతో కలిసి యూనివర్సిటీ లాబరేటరీలు, తరగతి గదులను సందర్శించారు, యూనివర్సిటీలో ఉన్న ప్రతిష్టాత్మక అమర్ రాజా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్ సెంటర్లను సందర్శించి వర్సిటీ కొనసాగిస్తున్న పరిశోధనలను ప్రశంసించారు. కౌన్సిలేట్ జనరల్ లారా విలియమ్స్ తో పాటు యూఎస్ కాన్సులేట్ కార్యాలయ ఉన్నత అధికారులు సెంథిల్ కుమార్, మేరీ డిట్, అబ్దుల్ రెహమాన్ సిభా తివారీ, సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.




కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.05.01.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.05.01.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 20.01.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 05.01.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| మచిలీపట్నం మెయిన్ 1 బ్రాంచ్ మెస్సర్స్ రామ మోహన ఫ్లైయాష్ బ్రిక్స్ & కాంక్రీట్ వర్క్స్, ప్రొప్రయిటర్ : మట్టా అజయ్, తండ్రి : రామ మోహనరావు బకాయి మొత్తం : రూ.68,16,418.93 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | సేల్ డీడ్ నెం.3586/1981 ప్రకారం లేటు శ్రీ మట్టా రామ మోహనరావు, తండ్రి : సోమయ్య గారి పేరున కలదు: సమాన తనఖాలో గల కృష్ణాజిల్లా, మచిలీపట్నం, దేశాయిపేట వద్ద ఆర్.ఎస్.నెం.296 లోని డోర్ నెం.2/409 వద్ద 675.59 చ॥మీ॥లు లేదా 807.99 చ॥గ॥లు లేదా 16.69 సెంట్లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. CERSAI Id of the above mentioned property : 200011461084 | రూ. 41.06 లక్షలు | రూ. 4.10 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.03.01.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్బి అలియన్స్ (baanknet). వెబ్పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051. ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 12-12-2025, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



## బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి

రొంపిచర్ల, డిసెంబర్ 15 ప్రభాతవార్త: : సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు తెలిపారు.రొంపిచర్ల మండలంలో ని కొత్తపల్లి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ స్కూల్లో సోమవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిపిఎస్ శైలజ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. చట్ట ప్రకారం బాలికలకు18 ఏళ్ళు, యువకునికి 22 సంవత్సరాలు నిండే వరకు పెళ్లి చేయకూడదన్నారు. పెళ్లి చేసుకుంటే వచ్చే అనర్థాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చదువుకునే విద్యార్థులు బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షామీ, పాఠశాల హెచ్ఎం, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## కబరస్థాన్‌లో సెల్ ఫోన్ లైట్ల వెలుగులో ఖననం

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 15 ప్రభాతవార్త : నరసరావుపేటలోని ముస్లిం ఖబరస్తాన్ లో రాత్రి సమయాల్లో మరణించినవారి ఖననం చేయాలంటే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఖబరస్తాన్ లో వీధి దీపాలు గత కొన్ని నెలలుగా వెలగకపోవడంతో కటిక చీకటిగా మారడంతో పాటు ఖబరస్తాన్ అంతట పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తుంది. పిచ్చి మొక్కల మధ్య ఏ వైపు నుంచి ఏ విషసర్పాలు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. దీంతో రాత్రులు ఖననం చేయాలంటే ముస్లిం సోదరులు భయపడుతున్నారు. కబరస్తాన్ లో దీపాలు వెలగకపోవడంతో సోమవారం రాత్రి సెల్ ఫోన్ లైట్ల వెలుతూరులో ఓ ముస్లిం మహిళకు ఖననం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి షేక్. మస్తాన్ వలి తెలిపారు. ఈ పవిత్ర స్థలం చీకటిగా, మురికి, అసౌకర్యాలతో సంబంధిత శాఖ అధికారులు, నిరక్ష ్యం వల్లనేనని ఆరోపించారు. ఎన్నోమార్లు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు విన్నపాలు చేసినా చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. మా తల్లిదండ్రులు, పెద్దలు మమ్మల్ని వదిలి వెళ్లిన తర్వాత కనీసం శాంతిగా వారికి సమాధి చేయాలని, కానీ ఇక్కడ చీకటిలో సెల్‌ఫోన్ లైట్లు పట్టుకుని మట్టి చేయాల్సి దుర్గతి పట్టింది అని వాపోయారు. ఇది కేవలం ముస్లిం సమాజ సమస్య కాదని, మానవత్వానికి సంబంధించినది అని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఖబరస్తాన్‌కు అవసరమైన సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.



## స్టేట్ మీట్ కి వాగ్దేవి విద్యార్థులు

నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఖో. ఖో స్టేట్ మీట్ కి వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వివరాలను కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలియజేశారు.గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 8 మంది వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. వారిలో గుంటూరు జిల్లా జట్టుకు ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారని వారు సోమవారం తెలిపారు. ఈ నెలలో 18 20వ తేదీలలో ప్రకాశం జిల్లాలో జరగనున్న జూనీయర్ విభాగంలో తమ కళాశాలకు చెందిన కాసా శ్రీనివాసరావు, పొట్లూరి నవీన్ లు అంతర్ జిల్లాల ఖో ఖో స్టేట్ మీట్ కు ప్రాతినిధ్యం వహిస్తారని, 24 26 తేదీలలో గుడివాడలో జరగనున్న సీనియర్ విభాగంలో పసుపులేటి తిరుపతమ్మ అంతర్ జిల్లాల ఖో ఖో స్టేట్ మీట్‌కు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, కళాశాల డైరక్టర్స్ కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్,పాశం కృష్ణారావు,పివి. అచ్యుతరావు,ఫిజికల్ డైరక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.



## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఎఫ్.ఐ.అర్ డౌన్ లోడ్ సౌకర్యం:: పల్నాడు జిల్లా ఎస్పీ

నరసరావుపేట క్రైమ్,డిసెంబర్ 15 ప్రభాతవార్త : వాట్సాప్ గవర్నెన్స్ వినియోగాన్ని మెరుగుపర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఫిర్యాదుదారులను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా ఎఫ్.ఐ.అర్ ప్రతులను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా సదుపాయం కల్పించడం జరిగింది. ఎఫ్.ఐ.అర్ నమోదు అయిన అనంతరం, ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా ఎఫ్.ఐ.ఆర్ కాపీని సులభంగా పొందవచ్చునని ఎస్పీ కృష్ణారావు తెలిపారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు అనంతరం, ఎఫ్.ఐ.ఆర్ కాపీని వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఫిర్యాదుదారులకి తెలియజేశారు. ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌కు తన మొబైల్‌లో సేవ్ చేసి "హాయ్" అని సందేశం పంపాలి. అనంతరం వాట్సాప్ కు వచ్చినటువంటి లింకు ద్వారా పోలీసు సేవలను సెలెక్ట్ చేసుకుని ఎంపికను ఎంచుకోవాలి. అవసరమైన వివరాలను(జిల్లా,పోలీస్ స్టేషన్,ఎఫ్.ఐ.ఆర్ నెంబర్, సంవత్సరం) నమోదు చేసిన వెంటనే, వాట్సాప్ ద్వారానే ఎఫ్.ఐ.ఆర్ కాపీని తక్షణమే డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ సౌకర్యాన్ని పల్నాడు ప్రజలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.



## ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్థికసాయం

నకరికల్లు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలోని బాబాపేటకు చెందిన షేక్. సిరాజ్ (32) అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో కన్ను మూసింది. వారి కుటుంబం ఆర్థికంగా పేదరికంలో ఉంది. తల్లిని ఖననం చేసేందుకు సైతం ఆర్థిక పరిస్థితి లేకుండా పోయింది. వారి కుమారుడు దీన పరిస్థితిలో ఉన్నాడన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కబరస్తాన్ కమిటీ సహాయం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తమ వంతుగా కమిటీ సహాయం చేయాలని సంకల్పించారు. ఈ సందర్భంగా సోమవారం నరసరావుపేట ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్. మీరావలి, మరణించిన మహిళ కుమారుడికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 4000/ ఆర్థిక సహాయం అందించారు. పేదలకు తమ వంతుగా కమిటీ సహాయం కొనసాగిస్తామని మీ రావలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్. మాబు, బుడే బాబు, షేక్. కరిముల్లా మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై మండల స్థాయి సమావేశం

నకరికల్లు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :: పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై మండల స్థాయి సమావేశం ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. డిసెంబర్ 21న మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం లో అధికారులు నిర్ణయించారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా చూడాలని ఎండిఒ సూచించారు. 18వ తేదీన వ్యాక్సిన్ నెట్వర్క్ రీ ఓరియంటేషన్ జరుగుతుందన్నారు. 21వ తేదీన ఇంటింటికి సంబంధించిన సర్వే నిర్వహించాలని, 22వ తేదీ నుండి 23 వరకు పూర్తిస్థాయిలో నివేదికలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.సమావేశంలో ఆరోగ్యశాఖ,విద్యాశాఖ,ఐసిడిఎస్, ఎలక్ట్రిసిటీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా సమస్య పరిష్కరించకపోతే చర్యలు..

నగర మేయర్ కమిషనర్ లు గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : గుంటూరు నగరంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కు కార్పొరేషన్ కు చెందిన విభాగాల నుంచి అధికారులు పాల్గొనాల్సిందేనని నగర కోవెలమూడి రవీంద్ర,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తో కలిసి కమిషనర్ పులి శ్రీనివాసులు, అన్ని విభాగాలకు చెందిన అధిపతులు ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశిత గడువు లోగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తొలుత నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం కు 20 ఫిర్యాదులు వచ్చాయని, పి జి ఆర్ ఎస్ కు 31 ఫిర్యాదులు వచ్చాయని వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి నిర్దేశిత గడువులోపు కంటే ముందే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## ముగిసిన భగవద్గీత పారాయణ

పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి జరుగుతున్న భగవద్గీత కోటి శ్లోక పారాయణం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్, విశ్రాంత తెలుగు పండితులు పరాశరం శేషకుమార్ మాట్లాడుతూ భగవద్గీత మానవుని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతపై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 15రోజుల నుంచి నిర్వహించిన పారాయణంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పారాయణను నిర్వహించారన్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

సత్తెనపల్లి టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:కీర్తిశేషులు గుండవరపు వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని సత్తెనపల్లి అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పోతుగంటి రామకోటేశ్వరరావు పేర్కొన్నారు.సత్తెనపల్లి పట్టణంలోని సోమవారం అబ్బూరు రోడ్డు ఫణిదపు సొసైటీ ఎదురుగా గంజి వీరాస్వామి ఇంటి వద్ద ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. అమరావతి మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండవరపు వెంకట్రావు జ్ఞాపకార్థం,వారి కుమారుడు, ఎన్.ఆర్.ఐ. గుండవరపు అనిల్ కుమార్, ధర్మపత్ని జయ ఆర్థిక సహాయంతో 42 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.అమెరికాలో స్థిరపడినప్పటికీ, స్వదేశంపై ఉన్న మమకారంతో అనిల్ కుమార్ గంగూరి కళ్యాణ్, గంగూరి సోమనాథ్, కంచర్ల చిన నాగేశ్వరరావు టీం వర్క్‌తో ఈ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈ సంవత్సరం జనవరి నెలలో 20 కుటుంబాలకు ప్రారంభించిన నిత్యావసర సరుకుల పంపిణీని పెంచుతూ, 42 కుటుంబాలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందు జరిగిన సభకు శివ దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గంజి వీరాస్వామి, పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, వలేటి కుమారి, అవ్వారు రవీంద్రనాథ్ ఠాగూర్, అనుముల వెంకట్రావు, ముసిని బాబు, వెంకట లక్ష్మీ ్మ పాల్గొన్నారు.



## ఫౌండేషన్ డే వేడుకలు కేంద్రీయ విద్యాలయ

సత్తెనపల్లి టౌన్ డిసెంబర్ 15ప్రభాతవార్త :విద్య అంకితభావం మరియు విజయానికి ప్రతీక కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి లో ఫౌండేషన్ డే వేడుకలు కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి ఫౌండేషన్ డేను డిసెంబర్ సోమవారం ఆనందభరితమైన, ఉత్సాహపూరితమైన మరియు గౌరవప్రదమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంలో పాఠశాల ప్రాంగణాన్ని అందంగా






అలంకరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ఉత్సాహం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా దారువూరి నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా సాధనా గుప్తా హాజరుకావడం కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చింది. ఫౌండేషన్ డే సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఒక ప్రదర్శన ఎగ్జిబిషన్ఏర్పాటు చేయబడింది. ఇందులో విద్యార్థులు తమ విద్యా మోడళ్ళు, శాస్త్రీయ ఆవిష్కరణలు, కళాత్మక నైపుణ్యాలు మరియు సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ, వినూత్న ఆలోచనలు మరియు సాంకేతిక అవగాహనను చూసి అతిథులు ఎంతో ఆకర్షితులయ్యారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సమూహ నృత్యాలు, నాటక ప్రదర్శనలు మరియు సంగీత కార్యక్రమాలు ప్రేక్షకుల నుండి విశేషమైన ప్రశంసలు పొందాయి.సభను ఉద్దేశించి దారువూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి యొక్క బలమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థుల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, ఉత్సాహం మరియు ఆవిష్కరణాత్మక దృక్పథం నిజంగా ప్రశంసనీయమని అన్నారు. పాఠశాలలోని విద్యా వాతావరణం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందని, విద్యార్థులందరికీ ఉజ్వలమైన మరియు విజయవంతమైన భవిష్యత్తు కోసం ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ స్థాపన, దాని లక్ష్యాలు మరియు దేశ నిర్మాణంలో దాని ముఖ్యమైన పాత్ర గురించి వివరించారు. కేంద్రీయ విద్యాలయాలు ఎల్లప్పుడూ నాణ్యమైన, సమానత్వంతో కూడిన మరియు విలువాధారిత విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నాయని ఆయన తెలిపారు. నేడు కేంద్రీయ విద్యాలయాల పూర్వ విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్నతమైన మరియు ప్రతిష్టాత్మక పదవుల్లో సేవలందిస్తున్నారని, ఇది సంస్థ యొక్క బలమైన విద్యా వారసత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు జీవితాంతం నేర్చుకుంటూ ఉండాలని మరియు ఎల్లప్పుడూ ఆవిష్కరణలను స్వీకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమం ముగింపులో అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఓటు ఆఫ్ థ్యాంక్స్ ప్రతిపాదించబడింది. ఈ ఫౌండేషన్ డే వేడుకలు అందరిలో కొత్త ఉత్సాహం, ప్రేరణ మరియు గర్వభావాన్ని నింపాయి. మొత్తం కార్యక్రమం కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి యొక్క విద్యా మరియు సాంస్కృతిక విజయాలను ప్రతిబింబిస్తూ, పాఠశాలకు ఒక ప్రకాశవంతమైన మరియు ఆశాజనకమైన భవిష్యత్తు ఉందనే బలమైన సందేశాన్ని అందించారు .

## జోహార్ పొట్టి శ్రీరాములు

క్రోసూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో మహాత్మా పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా కునాల నాగరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ షరీఫ్ హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఒక గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గాంధేయవాది అని అన్నారు. తెలుగు ప్రజలకోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన లక్ష్యంగా 58 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టి, ఆ దీక్షలోనే ప్రాణాలు విడిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు, పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు, పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు, షేక్ మస్తాన్ (వాచీలు), దుగ్గి జాన్ రిచర్డ్స్ (చిన్న బాబు), ఊటుకూరి క్రీస్తు రాజు, జవ్వాది బాబు తదితరులు పాల్గొని పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు అర్పించారు.



## చావా రమేష్ బాబు జన్మదిన వేడుకలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల..

ముప్పాళ్ల డిసెంబర్ 15 ప్రభాత వార్త: ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చావా రమేష్ బాబు జన్మదినోత్సవ వేడుకలను రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ గారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నరసరావుపేటలోని సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కాలేజి విద్యార్థులకు పతకాలు

ఈపూరు,డిసెంబర్15,ప్రభాతవార్త: క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని విదా ్యర్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. ఈ నెల 11,12 తేదిల్లో ఖాజీపాలెం కె.వి.ఆర్,ఎం.కె.ఆర్ కళాశాల నందు జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో ధనలక్ష్మి కాలేజికి చెందిన విద్యార్థులు ఎన్.వాసు పోల్ వాల్ట్ ఈవెంట్లో బంగారు పథకాన్ని,ఆర్.రామాంజినాయక్ హమ్మర్ త్రులో కాంస్య పథకాన్ని సాధించినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కాలేజిలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కాలేజి ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు,డైరెక్టర్ దరువురి శ్రావ్య,అధ్యాపకులు ఆర్ బలరాంనాయక్,అరవింద్, ఎం.దాసు,సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.





## మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

ఈపూరు,డిసెంబర్15,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల మండలంలోని నీలకంటేశ్వర వైన్స్,త్రికోటేశ్వర వైన్స్,బొల్లాపల్లి మండలంలోని వెంకటేశ్వర వైన్స్,పరమేశ్వరి వైన్స్,గణేష్‌వైన్స్ మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. డెకాయ్ ఆపరేషన్‌లో భాగంగా మద్యం కొనుగోలుదారులతో మాట్లాడి ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. క్యూఆర్ స్కాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించండి: కమిషనర్ వేణుబాబు

మాచర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు పట్టణంలోని ప్రతి పౌరుడు తప్పనిసరిగా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. సర్వేలో ప్రజలు తమ కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన సందర్భాల్లో ఓటీపీ తెలియజేసి సిబ్బందికి సహకరించాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పతకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా, పారదర్శకంగా అందేలా చేయడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం ఈ సర్వేను బాధ్యతగా తీసుకుని సహకరించాలని కోరారు.




## నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

మాచర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ అల్ పయంబర్‌కు నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఆల్‌పయంబర్ గతంలో అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసినట్లు చెప్పారు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో అసోసియేషన్ నుంచి రూ.25 వేలు ఆర్థికసాయం చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల రిలీజ్ అయిన అఖండ-2 భారీగా హిట్ అయిందని, హీరో బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి, సంగీతం తమన్‌కు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి సహకరించిన బాలకృష్ణ ఫ్యాన్స్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా, పలసా వెంకన్నబాబు, షేక్ ఖలీల్, గొడుగు శ్రీను, షేక్ నాసర్‌వలి, మేళ్ల గురులింగం, ఉప్పుతోళ్ల అంజి, విజయబాబు, బంగారి, నాగరాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## యేసుక్రీస్తు ఉపదేశం సర్వలోకానికి దిక్సూచీ: రెవరెండ్ డాక్టర్ భూషణం

మాచర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త: యేసుక్రీస్తు ఉపదేశాలు సర్వలోకానికి దిక్సూచీ వంటివని రెవరెండ్ డా॥ భూషణం అన్నారు. పట్టణంలోని పరిమళ ప్రార్థనా మందిరం ఆవరణలో పల్నాడు దైవ సేవకుల సహవాసం ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. యేసుక్రీస్తు పుట్టుక చారిత్రాత్మకమని, ఆయన బోధనలు లోకానికి మార్గదర్శకమని తెలిపారు. ఆయన మార్గం అనుసరించిన వారికి నిత్యజీవం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ జాషువా అధ్యక్షత వహించారు. పాస్టర్ ఫెలోషిప్ ద్వారా ఎంతో ప్రేమను పంచి, క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఫౌండేషన్ సభ్యులు వర్కింగ్ కమిటీ సభ్యులతోపాటు ప్రెసిడెంట్ మోహన్‌బాబు, ట్రెజరర్ లాజర్‌తోపాటు నియోజకవర్గంలోని పలువురు దైవసేవకులు పాల్గొన్నారు.



## ఆధార్ స్పెషల్ క్యాంపులు పొడిగింపు

మాచర్ల, డిసెంబరు 15 ప్రభాతవార్త: నవంబరులో నిర్వహించిన ఆధార్ స్పెషల్ క్యాంపులు డిసెంబరులో కూడా కొనసాగించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. డిసెంబరు 16 నుంచి 20వ తేదీ వరకు ఈ క్యాంపులు కొనసాగుతాయన్నారు. కిడ్స్ పాఠశాల, జడ్పీ బాలికల పాఠశాల, సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో క్యాంపులు జరుగుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న బయోమెట్రిక్ అపడేట్ చేయించుకోవాలన్నారు. పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ క్యాంపులను వినియోగించుకోవాలన్నారు.




## నగర పంచాయతీ నుంచి మా గ్రామాన్ని విడగొట్టండి

**- యేడాదికి రెండు సార్లు పన్ను కట్టలేం - జంగమహేశ్వరపురం గ్రామస్తుల ఆవేదన**

గురజాల, డిసెంబరు 14 ప్రభాతవార్త ః గురజాల నగర పంచాయతీ నుండి తమ గ్రామాన్ని విడదీయాలని జంగమహేశ్వరపురం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ శివన్నారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి పనులు లేని సమయంలో కూడా యేడాదికి రెండుసార్లు ఇంటి పన్ను కట్టాల్సి వస్తుందని, ఏదైనా సమస్య వస్తే పంచాయతీలో సిబ్బందికి తెలిపే వారిమని, నగర పంచాయతీ అయిన తరువాత నుండి రెండు మైళ్ల దూరంలో ఉన్న గురజాల నగర పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని, తమ గ్రామాన్ని నగర పంచాయతీ నుండి విడగొట్టాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సూరిరెడ్డి, కోటిరెడ్డి, జానీబాషా తదితరులు ఉన్నారు.



## ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలి: కమిషనర్ శివన్నారాయణ

గురజాల, డిసెంబరు 14 ప్రభాతవార్త ః సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి డేటాబేస్‌లో నమోదు చేయాలని నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన సచివాలయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశ్యారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి యూనిఫైడ్ ఫ్యామిలి సర్వే నిర్వహిస్తోందన్నారు. ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కుటుంబంలో విద్యా,ఉపాధి, ఆదాయం, నివాస గృహాలు, సామాజిక భద్రతకు సంబంధించిన సమాచారం నమోదు చేయాలన్నారు. నగర పంచాయతీ ప్రజలు సచివాలయ సిబ్బందికి సహకరించాలన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

వినుకొండ,డిసెంబర్15,ప్రభాతవార్త: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని నర్సరావుపేట రోడ్డు నందు గల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి వైకాపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీరాములు ఆంధ్రుల హృదయాల్లో చిరస్మరణీయులుగా ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ,మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చంద్రజిత్‌యాదవ్ ఏకగ్రీవం..

వినుకొండ,డిసెంబర్15,ప్రభాతవార్త: ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యు.చంద్రజిత్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం కడపలో జరిగిన 79వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నందు రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. కాగా వినుకొండ ప్రాంతానికి చెందిన చంద్రజిత్‌యాదవ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర ్భంగా రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రజిత్‌యాదవ్‌కు అభినందనలు తెలియజేశారు.చంద్రజిత్‌యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చంద్రజిత్‌యాదవ్ చెప్పారు.

## డిప్యూటీ ఎంపిడివోగా మల్లికార్జునరావు బాధ్యతలు



నూజెండ్ల,డిసెంబర్15,ప్రభాతవార్త: నూజెండ్ల మండల గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపిడివోగా పోతా ప్రగడ మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం రాయపూడి గ్రేడ్-1 పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై నూజెండ్ల మండల గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## కబడ్డీ క్రీడాకారులకు అభినందనలు....

నూజెండ్ల,డిసెంబర్15,ప్రభాతవార్త: విజ్ఞాన్ బాల మహోత్సవంలో భాగంగా నర్సరావుపేట నందు జరిగిన అండర్-17 బాలికల కబడ్డీ పోటీల్లో నర్సరావుపేట జోన్ విన్నర్స్‌గా నిలిచిన మండలకేంద్రమైన నూజెండ్ల,కంభంపాడు జెడ్పి స్కూల్ విద్యార్థినులు పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వెన్ను కృష్ణయ్య అభినందించారు. బాలికలు విద్యతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించి మంచి స్థాయికి చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎం.వి.నాగ బసవయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు ఏ.బాజు,ఉపాధ్యాయులు టి.శ్రీనివాసరావు, ఎల్.అంజిరెడ్డి, ఎల్.రామాంజిరెడ్డి,ఏ.సోమ సూర్య ప్రకాశరావు,కె.బి.ఎన్.శేఖర్,ఏ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో భారీగా హెచ్-1బి హెచ్-4 వీసాలు 'రద్దు'!




**వాషింగ్టన్, డిసెంబరు 15:** హెచ్-1బి వీసా దరఖాస్తుదారులపై 'వెట్టింగ్'ను ప్రారంభించిన అమెరికా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారీ ఎత్తున హెచ్-1బి, హెచ్-4 వీసాలను 'ప్రుడెన్షియల్ రద్దు' చేసింది. ఈ మేరకు వర్కింగ్ వీసాలు రద్దయినట్లు ప్రభావిత వీసాదారులకు కాన్సులేట్ నుంచి ఈ మెయిల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ ప్రుడెన్షియల్ రద్దు తాత్కాలికమేనని తెలుస్తోంది. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కిందకు రాదని ఇమిగ్రేషన్ అటార్నీ ఎమిలీ నాయ్‌మెన్ వెల్లడించారు. 'ఈ తాత్కాలిక వీసా రద్దు వీసాదారుల చట్టబద్ధ నివాస హక్కును ప్రభావితం చేయదు. కానీ, తదుపరి వీసా అపాయింట్‌మెంట్ సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుని వారి దరఖాస్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది' అని ఎమిలీ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏమిటీ ప్రుడెన్షియల్ రద్దు.. వీసాదారుల చట్టబద్ధ నివాస అర్హతలో ఏదైనా సమస్య ఉందని ప్రభుత్వం అను మానించిన సమయంలో విదేశాంగ శాఖ వివేకవంతంగా వీసా రద్దుపై నిర్ణయం తీసుకుంటుంది. దీన్నే ప్రుడెన్షియల్ వీసా రివోకేషన్‌గా పిలుస్తారు. అయితే, ఇలా తాత్కాలికంగా రద్దు చేసిన ప్పటికీ.. వీసాదారులు తమ గడువు పూర్తయ్యే వరకు అమెరికాలో నివాసం కొనసాగించొచ్చు. అయితే, ఒకసారి అగ్రరాజ్యం నుంచి బయటకు వెళ్తే.. వీసా గడువు ఉన్నప్పటికీ మళ్లీ అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదు.

తాత్కాలిక రద్దు సమయంలో వీసాల స్టాంప్ చెల్లుబాటు కాదు. మొదలైన వెట్టింగ్.. ఇదిలా ఉండగా.. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తు దారుల ఆన్‌లైన్ ఉనికిని సమీక్షించే వెట్టింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. హెచ్-1బి, హెచ్-4, ఎఫ్, ఎం, జె వీసాలకు దరఖాస్తు చేసిన వారంతా వెట్టింగ్‌కు వీలుగా తమ సోషల్ మీడియా సెట్టింగ్‌లను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల ఇప్పటికే భారతీయులు సహా అనేకమంది హెచ్- 1బి వీసాల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి.

# 'ఓటు చోరీ' పై రగడ

## రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు - పార్లమెంట్ ఉభయ సభలు పలుమార్లు వాయిదా - వాయుకాలుష్యంపై చర్చకు విపక్షాల పట్టు - లోక్‌సభలో రెండు కీలక బిల్లులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ప్రధాని మోడీనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంట్‌ను కుదిపేశాయి. తక్షణమే రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని బిజెపి సభ్యులు ఉభయ సభల్లో డిమాండ్ చేశారు. సభ్యుల ఆందోళనలు, నిరసనలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించడంతో పలుమార్లు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ వెలుపల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ప్రధాని మోడీపై అలాంటి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, విషాదకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి వాటికి తావు లేదన్నారు. కార్యకర్తల తప్పుడు చేష్టను కాంగ్రెస్ నేతలు నామమాత్రంగా ఖండించి వదిలేస్తే సరిపోదన్నారు. దీనిపై పార్లమెంటు వేదికగా లోక్‌సభ విపక్ష నేత రాహుల్, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేతల్లో మానవత్వం మిగిలి ఉంటే, దేశ ప్రజలపై గౌరవం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంటు ఉభయసభల్లో క్షమాపణ చెబుతూ ప్రకటన చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సూచించారు. విపక్ష నేతలను రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తానే తప్ప, శత్రువులుగా చూడనని ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారని ఆయన గుర్తుచేశారు. "పార్లమెంటులో అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. విపక్షాలే చర్చ నుంచి తప్పించుకుంటున్నాయి. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పును గుర్తిం చాలి. లోక్ సభ, రాజ్యసభలకు క్షమాపణ చెప్పాలి" అని కిరణ్ రిజిజు తెలిపారు.

**లోక్‌సభలో కీలక బిల్లులు**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన పథకంగా మార్పు చేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు మోడీ ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభ సభ్యులకు అందించింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈ బిల్లు ఉద్దేశం తెలుపుతూ పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. అందులో గత 20 ఏళ్లగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాది మంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని తెలిపారు. అయితే సామాజిక భద్రత పథకాల ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు, ప్రభుత్వ పథకాలను మంత సంతృప్త స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారని సమాచారం. కొత్త బిల్లులో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అలాగే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. విద్యకు సంబంధించి అన్ని వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**మోడీ సర్కారుపై ప్రియాంక గాంధీ విమర్శలు**

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయబోతున్నారన్న వార్తలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. పార్లమెంట్ వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ, "ఏదైనా పథకం పేరు మార్చినప్పుడల్లా, కార్యాలయాల్లో, స్టేషనరీలో చాలా మార్పులు చేయాల్సి వస్తుంది. దీని కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత చేసినప్పటికీ దీని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? ఎందుకు ఇలా చేస్తున్నారు? ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు? మహాత్మా గాంధీ మన దేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఆయనను గొప్ప నాయకుడిగా పరిగణిస్తుంది. అయినప్పటికీ ఆయన పేరును తొలగించడం వెనుక ఉద్దేశం ఏమిటో నాకు నిజంగా అర్థం కావడం లేదు? ఇంతకీ మీ ఉద్దేశం ఏమిటి?" అని ప్రశ్నించారు.

# కొలంబియాలో అదుపుతప్పి లోయలో పడిన బస్సు



**బొగోటా, డిసెంబరు 15:** స్కూల్ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కొలంబియా నైరుతి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులు కొలంబియా తీరంలోని కరేబియన్ బీచ్‌లో తమ గ్రాడ్యుయేషన్‌ను సెలబ్రేట్ చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. యాంటియోక్వియా గవర్నర్ ఆండ్రెస్ జులియన్ రెండాన్ ఈ ప్రమాదంపై స్పందించారు. బస్సు కరేబియన్ బీచ్ నుంచి మెడిల్లిన్‌కు వస్తుండగా ప్రమాదానికి గురైందని చెప్పారు. ఒక్కసారిగా బస్సు 40 అడుగుల లోతైన లోయలోకి జారిపోవడంతో భారీ ప్రాణనష్టం జరిగిందని రెండాన్ అన్నారు. మృతుల్లో డ్రైవర్ కూడా ఉన్నారని చెప్పారు. క్షతగాత్రులను మెడిల్లిన్ లీగల్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించినట్లు తెలిపారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# మెస్సీతో సిఎం భార్య ఫోటోపై ఫ్యాన్స్ ఫైర్!




**ముంబయి, డిసెంబరు 15:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో ఊహించని వివాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవిస్, మెస్సీతో సెల్ఫీ దిగిన తీరుపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ప్రవర్తన అగౌరవంగా ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మెస్సీ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రాజెక్ట్ మహాదేవ" అనే ఫుట్‌బాల్ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించాడు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా అమృత ఫడ్నవిస్ ప్రవర్తన వివాదాస్పదమైంది. ఆమె పదేపదే మెస్సీతో సెల్ఫీల కోసం ప్రయత్నించడం, చూయింగ్ గమ్ నములుతూ ఫొటోలకు పోజులివ్వడం వంటివి ఒక వీడియోలో రికార్డ్ అయ్యాయి. మెస్సీ పక్కన నిలబడటం కోసం ఫుట్‌బాలర్ రోడ్రిగో డి పాల్‌ను పక్కకు జరగమని ఆమె కోరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియో వైరల్ కావడంతో మెస్సీ అభిమానులు మండిపడుతున్నారు. అసలు ఆమెకు మైదానంలో ఏం పని అని, ఒక లెజెండరీ ఆటగాడి పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అనంతరం అమృత ఫడ్నవిస్, మెస్సీతో దిగిన ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా ఆపోస్టుపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# దేశ రాజధానిని కమ్మేసిన దట్టమైన పొగమంచు!

## 300 విమానాలు ఆలస్యం

## ఆలస్యంగానే ప్రధాని మోడీ జోర్డాన్ పయనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీని ఈరోజు ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత తగ్గింది. ఫలితంగా విమాన, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ప్రధానిమోడీ జోర్డాన్ పర్యటన విమానం కూడా మంచుకారణంగా ఆలశ్యంగా బయలుదేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమాన సర్వీసులు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు

**పతనంతిట్ట, డిసెంబరు 15:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటినట్లు శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఏడీజీపీ ఎస్ శ్రీజిత్ తెలిపారు.

# చైనా, టర్కీల అండతో రెచ్చిపోతున్న పాకిస్థాన్

## ఆపరేషన్ సిందూర్ మళ్లీ తప్పేలాలేదు..

## విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్‌సింగ్


**అహ్మదాబాద్, డిసెంబరు 15:** చైనా, టర్కీల అండదండలతో కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ పదేపదే రెచ్చగొడుతున్న నేపథ్యంలో, భారత్‌కు ఆపరేషన్ సిందూర్ 2.0 తప్పదనిపిస్తోందని విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ దళాలు దీనికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఆయన, గుజరాత్‌లోని సౌత్‌వెస్టర్న్ ఎయిర్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ నిరంతరం ఉల్లంఘిస్తోందని దుశ్యంత్ సింగ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ ఒక ముగింపు కాదు, యుద్ధ నిర్వహణలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. భవిష్యత్తులోనూ శత్రువులతో వివాదాలు తప్పవు. అందుకే, ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం మనం ఎంత త్వరగా సిద్ధమైతే అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనాటి ఆపరేషన్ పాకిస్థాన్ బలహీనతలను బయటపెట్టిందని, 1971 యుద్ధం తర్వాత మన త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో పనిచేయడం అదే తొలిసారని గుర్తుచేశారు. అంతర్జాతీయంగా దేశవ్యతిరేక ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో భారత్ వెనుకబడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోప్రభుత్వ నెట్‌వర్క్‌ల పైసైబర్ దాడులు ఏడురెట్లు పెరిగాయన్నారు.

# రెండేళ్లక్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసు కీలక క్లూ లభ్యం

**టాస్మేనియా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని టాస్మేనియాలో రెండేళ్ల క్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసులో క్లూ దొరికింది. ఆమె మొబైల్ ఫోన్ దొరకడంతో నిలిచిపోయిన గాలింపు చర్యలను పోలీసులు తిరిగి ప్రారంభించారు. సెలిన్ క్రీమర్ అనే బెల్జియం మహిళ జూన్ 2023లో ఫిలాసఫర్ ఫాల్స్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అదృశ్యమైంది. అప్పట్లో పోలీసులు ఆమె కారును గుర్తించినా, ఎంత గాలించినా ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో ఆమె స్నేహితులు, కుటుంబ సభ్యులు తాజాగా స్వయంగా గాలింపు చేపట్టారు.

# 'నేను చచ్చిపోతున్నా.. నా కుటుంబానికి చెప్పు'

## సిడ్నీ 'హీరో' అహ్మద్



**కాన్‌బెర్రా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో యూదులపై ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక ఘటనలో ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు 'రియల్ హీరో' అహ్మద్ అల్ అహ్మద్. దాడి సమయంలో ఆయన అన్న మాటలు అందరి హృదయాల్ని కదిలిస్తున్నాయి. ఈ పోరాటంలో తాను చనిపోతాననే మోనని, తన కుటుంబానికి చెప్పాలని అహ్మద్ పక్కనున్న వారితో అన్నారు. సిరియా నుంచి వచ్చి.. అహ్మద్ అల్ అహ్మద్ స్వదేశం సిరియా. నిత్యం అంతర్యుద్ధంతో నలిగిపోయే ఆ దేశాన్ని వీడి భవిష్యత్తుపై కలలు కంటూ దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. కుటుంబంతో కలిసి దక్షిణ సిడ్నీలోని సదర్లాండ్ షైర్‌లో కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈయనకు ఇద్దరు చిన్నపిల్లలు. స్థానికంగా ఓ పండ్ల దుకాణం పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన ఆదివారం ఉదయం అహ్మద్ బోండి బీచ్‌లో తన బంధువు జోజీ అల్కాంజ్‌తో కలిసి కాఫీ షాప్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే వీరిద్దరూ భయపడిపోయారు. కాసేపటికి అహ్మద్ తేరుకున్నారు. ఉగ్రవాదులను చూడగానే వారిని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రాణాలు పోతాయని తెలిసినా ఆయన వెనకడుగు వేయలేదు. 'నేను చనిపోబోతున్నా..నా కుటుంబాన్ని చూసుకో. ఒకవేళ నాకేదైనా జరిగితే ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో నేను నేలకొరిగానని నా కుటుంబానికి చెప్పు' అని అహ్మద్ తన బంధువుతో చెప్పారు. ఈ విషయాన్ని అల్కాంజ్ మీడియాకు వివరించారు. ఈ ఘటన సమయంలో కాల్పులు జరుపుతున్న దుండగుల్లో ఒకడిని అహ్మద్ అడ్డుకున్నాడు. వెనక నుంచి వచ్చి తుపాకీ లాక్కున్నాడు. దీంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఉగ్రవాదిని అడ్డుకునే సమయంలో అహ్మద్ గాయపడగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ట్రంప్ ప్రశంసలు.. అహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎంతో ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురు నిలిచారని, ఆయన చేసిన పనికి గర్వపడుతున్నానని అన్నారు. అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చేపల వేటకని వచ్చి ఉగ్రదాడి.. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉత్సవం సమయంలో ఉగ్రవా దులు కాల్పులు జరిపినసంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 16మంది మరణించారు. కాల్పులు జరిపిన వారు తండ్రీకొడుకులని, వీరిని సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24)గా పోలీసులు గుర్తించారు. వీరి కుటుంబం పాకిస్థాన్ నుంచి వచ్చి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటోంది. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా.. నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు తెలిపారు. చేపల వేటకు వెళ్తున్నామని వీరిద్దరూ చెప్పారు.

**pnb Housing** Finance Limited Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

బ్రాంచి విజయవాడ : #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యువెల్లర్స్ పైన, ఎం.జి రోడ్, విజయవాడ-520010.
గుంటూరు బ్రాంచి : జిబి ప్రైమ్, 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్, 4వ లేన్, గుంటూరు-522002.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/లు కొరకు)**

ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేది(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేది నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేది(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు) ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా రుణం ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. **సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.**

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/VJWD 1218/626130, B.O:: విజయవాడ | శ్రీ చల్లా ఏడుకొండల శ్రీనివాస రెడ్డి S/o కృష్ణారెడ్డి చల్లా, ఇ.నం.11 7 9/1, నరేంద్ర నగర్, నరసారావుపేట, గుంటూరు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. వద్ద కూడా అందుబాటులో: 200 మెడిలెసెక్స్ ఎస్సెక్స్, TPK న్యూజెర్సీ, పర్సిప్పనీ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా. శ్రీమతి చాల్లా జ్యోతిర్మయి W/o చల్లా ఏడుకొండల శ్రీనివాస రెడ్డి, 10040, ఫాక్స్ చేజ్, ఎల్లికాట్ సిటీ, MD, న్యూజెర్సీ పర్సిప్పనీ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా. వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.11 7 9/1, నరేంద్ర నగర్, నరసారావుపేట, గుంటూరు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. శ్రీమతి లక్ష్మీసాయి కుమారి పొనుగంటి M/o చల్లా ఏడుకొండల శ్రీనివాస రెడ్డి, ఇ.నం.11 7 9/1, నవోదయ నగర్, నరసారావుపేట గుంటూరు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601, అందరూ వద్ద అందుబాటులో: బ్లాక్-బి, 4వ అంతస్తు, లక్ష్మీ నిలయం, వార్డ్ నం.2, ఇ.నం.2 16 480, శ్యామల నగర్, మాస్టర్ మైండ్స్ దగ్గర, గుంటూరు నగరం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006. | 15.07.2025 | రూ. 30,81,714.22 (రూపాయలు ముప్పై లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల పద్నాలుగు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) 11.07.2025 నాటికి | 11.12.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప-జిల్లా, నల్లపాడు గ్రామం మరియు పంచాయతీ ఏరియాలో గుంటూరు యొక్క మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో ప్రస్తుత నల్లపాడు, నల్లపాడు గ్రామం వద్ద ఇ.నం.లు 272 మరియు 273, సమీప ఇ.నం.2-14-156 యొక్క 7744 చ.గ. యొక్క విస్తీర్ణం యొక్క స్థలం, సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: రోడ్, పడమర: ఉడుముల కృష్ణారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం: ఉడుముల అంజిరెడ్డికు చెందిన భూమి, దక్షిణం: బొర్రా శివరామ కృష్ణయ్యకు చెందిన భూమి, షెడ్యూల్ 'B', అవిభాజ్య, అనిర్దేశిత మరియు విభజనకాని వాటా 7744 చ.గ. యొక్క స్థలం మొత్తం విస్తీర్ణంలో 77.60 చ.గ. యొక్క విస్తీర్ణం మరియు గుంటూరు జిల్లా, శ్యామలానగర్ ఎక్స్‌టెన్షన్, 11వ సందు లక్ష్మీ నిలయం బ్లాక్ (లోటస్) 'B' యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న 401 నం. కలిగి ఉన్న అందులోని ఒక ఫ్లాట్‌తోసహా, 1772 చ.అ. బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాలు కలుపుకొని) స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్‌పార్కింగ్‌తో సహా, సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: కామన్ కారిడార్, పడమర: బహిరంగం, ఉత్తరం: బహిరంగం, దక్షిణం: బహిరంగం. |
| HOU/GNTR/1019/752518, B.O:: గుంటూరు | శ్రీ షేక్ ఖాసీం మస్తాన్ S/o మౌలాలీ షేక్, ఇ.నం.18 10 70, తెండా చెట్టు, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.8 3 22/1ఎ, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403, శ్రీమతి షేక్ జాని బేగం W/o షేక్ ఖాసీం మస్తాన్, ఇ.నం.18 10 70, తెండా చెట్టు, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్-522403, అందరూ వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.23-1-20, డివిజన్ నం.120/ఎ2, 4వ వార్డ్ సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403, M/s బిస్మిల్లా బిరియానీ మరియు టిఫిన్ సెంటర్ ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని షేక్ ఖాసీం మస్తాన్, ఇ.నం.8 3-22/1ఎ, అచ్చంపేట రోడ్, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403. | 22.04.2025 | రూ. 53,10,554.91 (రూపాయలు యాభై మూడు లక్షల పది వేల ఐదు వందల యాభై నాలుగు మరియు తొంభై ఒక్కటి పైసలు మాత్రమే) 22.04.2025 నాటికి | 11.12.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | సర్వే నం.120/A2 సత్తెనపల్లి యొక్క ఇ.నం. (ఇల్లు ఆస్తి అయినట్లయితే) 23-1-202 యొక్క 8, ఫ్లింత్ కలుపుకొని/ఏరియా/విస్తీర్ణం/ఇల్లు ఆస్తి అయినట్లయితే బిల్టప్ ఏరియా 68 చ.గ. గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వగైరా వద్ద ఉన్నది. గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉప-జిల్లా, సత్తెనపల్లి మునిసిపాలిటీ ఏరియా, సత్తెనపల్లి గ్రామం, ఇనం.120/A2 ఎక.2-09 సెంట్లు యొక్క లోపలి, వార్డ్ నం.4, ఇ.నం.23-1-20, 68 చ.గ. యొక్క విస్తీర్ణం స్థలంలో రెండు అంతస్తుల RCC ఇల్లు 650 చ.అ.తో, ఫ్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు యొక్క విద్యుత్ SC నం.3808తోసహా, అందులోని అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో, సరిహద్దులు: తూర్పు: అచ్చంపేట రోడ్ 13'-06", దక్షిణం: 15 లింకల వెడల్పు బజార్ 49'-00", పడమర: షేక్ కూడా బీ స్థలం 12'-06", ఉత్తరం: షేక్ మహబూబ్ సుభానీ ఆస్తి 49'-00". |
| HOU/VJWD 1019/751784, B.O:: విజయవాడ | శ్రీ సాదికుర్ రహమాన్ F/o లేట్ షేక్ కరీముల్లా, ఇ.నం.15 11 117/బి, రాఘవ నగర్, 2వ లేన్, RTC కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, వద్ద కూడా అందుబాటులో: ఇం.నం.8 24 61, ఇన్నర్ రింగ్‌రోడ్, వార్డ్ 1, రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనక వైపు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, ఇ.నం.72 1 అమృతా సరోవర్, 3వ అంతస్తు, అగతవరప్పాడు గ్రామ పంచాయతీ, పెదకాకాని సబ్ జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509, M/s. A1 కార్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ షేక్ కరీముల్లా (లేట్), ఇ.నం.8 24 61, ఇన్నర్ రింగ్‌రోడ్, రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనక వైపు, వార్డ్ 1, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, షేక్ కరీముల్లా (లేట్) మరియు షేక్ ఫాతిమా ఐత్తుల్ (లేట్) రుణగ్రహీత యొక్క చట్టబద్ధ వారసులు మరియు సహ దరఖాస్తుదారు. | 22.04.2025 | రూ. 61,18,416.72 (రూపాయలు అరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల నాల్గుగు వందల పదహారు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) 22.04.2025 నాటికి | 10.12.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | షెడ్యూల్ A, గుంటూరు, పెదకాకాని సబ్-డివిజన్, అగతవారిపాలు, గ్రామం, పంచాయతీ ఏరియా, డివిజన్ నం.72/1లో, 1355.2 చ.గ.తో ఈ విధంగా సరిహద్దులచే: తూర్పు: కొప్పూరి వెంకట స్వామి స్థలం, దక్షిణం: కాటూరి చలమారెడ్డి స్థలం, పడమర: పంట కాలువ, ఉత్తరం: సర్కారు వారి డొంక, షెడ్యూల్ B: A షెడ్యూలులో "అమృత సరోవర్" పేరిట ఒక అపార్ట్‌మెంట్ నిర్మించబడిన దానిలో 50.18 చ.గ. లేదా 41.95 చ.మీ.తో కలిగిన మూడవ అంతస్తు వద్ద ఉన్న 404 నం, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్, సరిహద్దులచే: తూర్పు: బహిరంగం, దక్షిణం: కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, పడమర: బహిరంగం, ఉత్తరం: బహిరంగం. పై సరిహద్దులలో అమృత సరోవర్ అపార్ట్‌మెంట్ యొక్క మూడవ అంతస్తు వద్ద ఉన్న సదరు ఫ్లాట్ నం.404 యొక్క ఫ్లింత్ ఏరియా యొక్క 1175 చ.గ. యొక్క విస్తీర్ణం అందులోని అన్ని ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్‌లతో మరియు అన్ని జాయింట్ మరియు కామన్ హక్కులు మరియు సౌకర్యాలు, అన్ని అందులోని అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతోసహా మరియు కార్‌పార్కింగ్ ఏరియాతో. |

ప్రదేశం:- గుంటూరు, తేది:- 10.12.2025 అధీకృత అధికారి, (M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

**మాతో చెప్పండి**

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చెయ్యండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపు నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పిలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్ - 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరించబడిన తర్వాత 30 రోజులలోపు అప్పిలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

16-12Pg6exHMNWJQE 10_16-12Pg6exHMNWJQE.qxd 15/Dec/25 11:34 PM Page 1





## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కళ్యాణం శివశ్రీనివాస్

**- హోంమంత్రి అనిత సమక్షంలో బాధ్యతలు స్వీకరణ**

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కళ్యాణం శివ శ్రీనివాస్ (కె. కె) నియమితులయ్యారు. మంగళగిరి ప్రైమ్ హిల్ క్రెస్ట్‌లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం పదవీ బాధ్యతల చేపట్టారు. కార్యాలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం సీటులో ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, చిల్లపల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి, పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన శివ శ్రీనివాస్‌కు హోం మంత్రి అనిత, కార్పొరేషన్ ఎండి రవిప్రకాష్, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) సీతారామరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తరపున అనేక మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.509 కోట్లతో అనేక భవనాల నిర్మాణం చేశామన్నారు. అలాగే అనేక మోడల్ పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం చేపట్టామని వివరించారు. నేడు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చేతిలో వెయ్యి కోట్ల ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎపి రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కారు ఢీకొని వైద్య విద్యార్థిని మృతి



**హైదరాబాద్ (హయత్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** కారు ఢీకొని వైద్యవిద్యార్థిని మృతి చెందగా ఆమె తండ్రి గాయపడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం హయత్ నగర్‌లోని వినాయక నగర్‌కాలనీకి చెందిన కంసాని పాండు కుమార్తె ఐశ్వర్య(19) మహబూబ్ నగర్‌లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 15న ఉదయం 7 గంటలకు ఐశ్వర్య తన తండ్రితోపాటు హయత్‌నగర్‌లో ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఎల్‌బీనగర్ వైపు నుండి అతివేగంగా వచ్చిన క్రెట్ట కారు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐశ్వర్య తీవ్రంగా గాయ పడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా.. ఆమె తండ్రికి కాలు విరిగింది. పాండు హయత్‌నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాండు సోద రుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూలో సమస్యలు కోకొల్లలు!

## డాట్ ల్యాండ్ సమస్యలు ఎన్నెన్నో...

- చుక్కల భూముల సమస్యలపై దళారుల కన్ను
- అమాయక రైతులను మోసం చేస్తున్న వైనం
- గ్రీవెన్స్ సెల్స్‌లోనూ ఫిర్యాదుల వెల్లువ
- కలెక్టర్ల సదస్సులోనైనా పరిష్కారం జరిగేనా?

సచివాలయం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రెవెన్యూ లోపాలు సవరించడంలో అధికారులతో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి విఫలమయ్యారని ఆరోపణలు రైతుల నుండి వినవస్తున్నాయి. 22ఏ లో ఉన్న భూములకు మినహాయింపు ఇవ్వాలంటూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలినాళ్ళలోనే ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఇంతవరకు అది ఆచరణ సాధ్యం కాలేదు. ఆ సమస్యపై రెవెన్యూ మంత్రి పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించినప్పటికీ రైతులకు మాత్రం న్యాయం జరగలేదు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురం రెండో విడత పూలింగ్‌కి తీసుకుంటున్నప్పటికీ అక్కడ అది ప్రధాన సమస్యగా ఉండడం గమనార్హం.ఆ గ్రామంలోల దాదాపు 20శాతం భూములు 22ఏ లోనే ఉండడంతో సిఆర్డిఎ అధికారులకు తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు సన్న చిన్నకారు రైతులు భూములు అమ్ముకోవాలంటే 22ఏ అడ్డంకిగా మారటం తెలిసిన విషయమే. ఈ విషయంపైనే గతంలో ఎన్నికల పర్యటనకు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలు జిల్లాల నుండి ఈ సమస్యల ఎదురైంది దీన్ని అధికారం చేపట్టిన మరుక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జరిగే ప్రతి క్యాబినెట్ సమావేశంలోనూ రెవెన్యూ సమక్షలో ముఖమంత్రి రెవెన్యూశాఖ మంత్రికి రెవెన్యూ అధికారులకు పలుమార్లు సూచించినప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడంతో రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మరి ముఖ్యంగా దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అంతరంగంపై ఉండగా ఆ విషయాలపై కూడా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవల రెవెన్యూ సమస్యల్లో ప్రధానంగా ఫిర్యాదుల వచ్చాయి. ఈ నెలలో జరిగిన రెవెన్యూ సమీక్షలో ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డాట్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఈ సమస యపై దృష్టి సారించక పోవడం ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని రైతులు విమర్శిస్తున్నారు. చుక్కల భూములను సాకుగా చూపి రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని పలుమార్లు ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై అధికారులను రైతులు తప్పుపడుతున్నారు. అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించే క్రమంలో చుక్కల భూములకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు దళారులు రెవెన్యూ యంత్రాంగంతో పరిచయాలను సాకుగా చూపి అమాయక రైతులను మోసం చేస్తున్న సంఘటనలో భాగంగా పలు ఫిర్యాదులు అందాయి. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు తీవ్రంగా రైతన్న ఎదుర్కొంటున్నప్పటికీ పరిష్కరించే క్రమంలో రెవెన్యూ మంత్రి కఠినంగా వ్యవహరించక పోవడంపై రాష్ట్ర వ్యాప ్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ముఖ్యమంత్రి ఆదేశాలను నెరవేర్చాలని లేదంటే ధర్నాలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పలువురు రైతులు వివరిస్తున్నారు.




## కదం తొక్కిన కలువాయి ప్రజలు

**- ప్రజల వద్దకే కలెక్టర్ శుక్ల వచ్చి అర్జీ స్వీకరణ**

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్లో ఉన్న కలువాయి మండలాన్ని గూడూరు రెవిన్యూ డివిజన్‌కు మారుస్తూ వెలువడిన గెజిట్ వలన కలువాయి మండల ప్రజల్లో ఆందోళన నెలకొంది. అందులో భాగంగా సోమవారం కలువాయి మండల ప్రజలు 100 కార్లతో, 5 ప్రవైట్ బస్సులలో 500 మంది నెల్లూరు చేరుకొని నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు, సేవ్ కలవాయి, ఐ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో ర్యాలీ చేస్తూ మండల ప్రజలు హోరెత్తించారు. భారీ సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు. కలువాయి మండల ప్రజలు నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలం ఉండాలని కోరుతూ తిరుపతి వద్దు, నెల్లూరు ఏ ముద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ కలువాయి మండల ప్రజలు భారీ ప్రదర్శన చేపట్టి అనంతరం 50 మంది జేఏసీ నాయకులకు కలెక్టరేట్ ప్రాంగణంలో స్వయాన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వారి వద్దకు వచ్చి అర్జీ స్వీకరించారు. కలవాయి మండల ప్రజల ఆకాంక్షను తప్పకుండా ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ హిమాన్షు శుక్ల జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులతో పాటు ఏడిపిఎస్ ఎంఆర్‌పిఎస్ సంఘాలు, టీచర్స్ యూనియన్ నాయకులు కూడా నెల్లూరులోని ఉంచాలని కోరుతూ అర్జీని సమర్పించారు.

# అటల్ సంస్కరణలే నేటి అభివృద్ధి




- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్
- నెల్లూరులో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 15 ప్రభాతవార్త: దేశంలో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించేందుకు భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి తెచ్చిన సంస్కరణలే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం నెల్లూరులోని హరనాథపురం సెంటర్ వరకు సాగిన బస్సు యాత్రలో భాగంగా కూటమి నేతలు, మంత్రులతో కలిసి హరనాథపురం కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహాన్ని పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన అటల్ మోడీ పరిపాలన యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అటల్ బిహారి వాజ్ పేయి శత్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన బస్సు యాత్రను చేపట్టాలని తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి సుదీర్ఘ రాజకీయం నేతగా ఎదిగి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వెల్లడించారు. భారత్ పాకిస్థాన్ ఏ వ్యవస్థ కారణంగా రెండుగా విడిపోయిందో అలాంటిది మళ్లీ జరగకూడదని ఆయన ఆశించారని చెప్పారు. 70 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో 60 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. ఆయన తెచ్చిన సంస్కరణల్లో భాగంగా జాతీయ రహదారుల నిర్మాణం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పనికి ఆహార పథకం, సర్వశిక్ష అభియాన్, గ్యాస్ కనెక్షన్లు, టెలికం కనెక్షన్లు తదితర రంగాల దేశాభివృద్ధికి ఆయన ఆధ్యుడని కొనియాడారు. నెల్లూరులోని హరినాథపురం కూడలిని అటల్ బిహారి వాజ్‌పేయి కూడలిగా నామకరణం చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ ఈ సెంటర్ రూరల్ నియోజకవర్గ ప్రాంతంలో ఉంది గనుక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సంప్రదించి వాజ్‌పేయి లాంటి మహనీయుల పేరు ఈ జిల్లాలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి అనుమతితో ఈ సెంటర్‌కు ఆయన పేరును నామకరణం చేసేందుకు కంకణబద్దులం అవుతామని హామీ ఇచ్చారు. తొలుత సభను ఉద్దేశించి మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల విధ్వంసకర పరిపాలన అనంతరం అభివృద్ధి, సుస్థిర పాలన వైపు నడిపించేందుకు మూడు పార్టీలు కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వాజ్‌పేయి మహోన్నత వ్యక్తిగా అసాధారణ స్థాయికి చేరుకున్నారని ఆయన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మూడు సార్లు దేశానికి ప్రధానిగా పని చేసినా, అవినీతి మరక అంటని వ్యక్తిగా కొనసాగారని వెల్లడించారు. అనంతరం సభను ఉద్దేశించి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, తదితరులు ప్రసంగించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలనుగుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కర్నాటి ఆంజనేయరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి, దుగ్గిశెట్టి సుజయ్ కుమార్, కందుకూరు సత్యనారాయణ, ఆర్డీ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షనేతలపై కేసులు కొట్టివేత

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: సిపిఎం, సిపిఐ నేతలపై నాటి వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కోర్టు కొట్టివేసింది. 2021 ఫిబ్రవరి 14 వ తేదీన విజయవాడలో అధిక ధరలు, పెట్రోల్, డీజెల్ రేట్ల పెంపుదలకు వ్యతిరేకంగా .. సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం.. సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌పై సెక్షన్లు 341, 188, 269, 143 ఆర్/డబ్ల్యు 149 ఐపిసి కింద కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ 2013 / 21గా నమోదయింది. అప్పటినుండి పలు దఫాలుగా విచారించిన కోర్టు కేసును కొట్టివేసింది. విజయవాడ మూడవ అడిషనల్ మెజిస్ట్రేట్ కేసుపై విచారణ చేపట్టి అక్రమ కేసుగా నిర్ధారించి కొట్టివేశారు. ఈ కేసులో ప్రముఖ న్యాయవాదులు ఎస్.రమేష్, ఎన్. సాయిశంకర్, జివి రాజు న్యాయసహాయం అందించారు.

## తీర ప్రాంత అభివృద్ధికి మణిహారం వందేభారత్ రైలు



**- నరసాపురం నుండి మరిన్ని రైళ్లకు కృషి**

**- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

నరసాపురం, డిసెంబరు 15 ప్రభాతవార్త: రైలు ప్రయాణం వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, తీర ప్రాంత మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో కోస్తా జిల్లా మణిహారంగా నిలుస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం నరసాపురం చెన్నై వందే భారత్ రైలును కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అశేష జనవాహిని మధ్య లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయ్మా అస్మి, నరసాపురం, తాడేపల్లి గూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షరీఫ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వర్తక, వాణిజ్య వ్యాపారాలకు, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి వందే మాతరం రైలు నరసాపురం వరకు పొడిగింపుతో ఈ ప్రాంతం విశేషంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మత్స్య పరిశ్రమ పురోభివృద్ధి చెందాలంటే రైలు కనెక్టివిటీ చాలా ముఖ్యమన్నారు. నర్సాపురం నుండి హైదరాబాద్, బెంగళూరు వెళ్లే వందే భారత్ రైలు సర్వీసుల కోసం సంబంధిత కేంద్ర మంత్రితో, అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. సికింద్రాబాద్ నుండి విశాఖ పట్నం వెళ్లే వందే భారత్ రైలు తాడేపల్లి గూడెంలో కూడా ఆగేలా ఏర్పాటు చేస్తానన్నారు. జిల్లా అభివృద్ధికి నరసాపురం లూప్ లైన్‌లో ఉన్న ప్రాంతాన్ని కూడా కలుపుతూ కొత్త రైల్వే సర్వీసుల కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులర్ చేస్తామని ఇక్కడి నుండి వారణాసికి ఎక్స్‌ప్రెస్‌ను తెచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు.

## డిఫాల్ట్ బెయిలు రద్దు... పిటిషన్లపై సుప్రీంలో విచారణ వాయిదా

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసులో నిందితులుగా ఉన్న బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది. ఈ ముగ్గురు నిందితుల పిటీషన్లపై విచారణను వచ్చే నెల జనవరి 21వ తేదీకి సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు మొదట్లో మంజూరు చేసిన 'డిఫాల్ట్ బెయిలు'ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల ప్రకారం లొంగిపోవాల్సిన గడువును సుప్రీంకోర్టు గతంలో నిలుపుదల చేస్తూ నిందితులకు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తాజా విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన కౌంటర్ పిటీషన్లపై రీజాయిండర్ దాఖలు చేయడానికి నిందితుల తరపు న్యావాదులు కోర్టును మరింత సమయం కోరారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను వచ్చే నెల 21కి వాయిదా వేసింది.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను బిఎల్ఓ విధుల నుంచి తప్పించాలి

**సిఎంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య లేఖ**

విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: గామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఎన్నికల బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) విధుల నుంచి తప్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. పని ఒత్తిడితో అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు ఒక లేఖ రాశారు. సచివాలయ ఉద్యోగులు అదనపు పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే 16 రకాల సర్వేలతో పాటు ఇతర పనులతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పని భారానికి అదనంగా ఎన్నికల విధులు కూడా తోడవడంతో వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల్లోనే పని ఒత్తిడి కారణంగా నలుగురు సచివాలయ ఉద్యోగులు మరణించడం అత్యంత బాధాకరమని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కర్నూలు జిల్లాలో 600 మందికి పైగా సచివాలయ ఉద్యోగులకు అధికారులు షోకాజు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తప్పు బట్టారు. ఇది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సచివాలయ ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, వారిని బీఎల్‌వో విధుల నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

## చర్చకు సిద్ధం

**వైఎస్సార్సీ నాయకులకు మంత్రి కొండపల్లి సవాల్**




విజయనగరం, డిసెంబరు 15 ప్రభాత వార్త ప్రతినిధి; మెడికల్ కళాశాలలకు సంబంధించి పిపిపి విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. అసలు పిపిపి విధానంపై వైసీపీకి గానీ ఆ పార్టీ నాయకులకు గానీ ఎలాంటి అవగాహనా లేదని విమర్శించారు. ఒకవేళ ఉంటే పిపిపి విధానంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వేదిక వాళ్ళు డిసైడ్ చేసినా సరే తనను డిసైడ్ చెయ్యమన్నా సరే... తాను రెడీ అని వైసీపీ నాయకులను సవాల్ చేశారు. విజయనగరంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పిపిపి విధానానికి సంబంధించి వైసీపీ నాయకులు అనుసరిస్తున్న ధోరణిని తప్పుబట్టారు. కోటి సంతకాల సేకరణ అనేది ఒక విడ్డూరమని ఆక్షేపిస్తూ నిజానికి వైసీపీ నాయకులు గ్రామాల్లోని అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించి వాళ్ళ చేత బలవంతంగా సంతకాలు చేయిస్తున్నారని విమర్శించారు. పిపిపి విధానానికి సంబంధించి ప్రభుత్వాన్ని తప్పుబట్టేందుకు ఏమీ లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పదిహేడు మెడికల్ కళాశాలలు మంజూరైతే కేవలం నాలుగైదే ఎందుకు మొదలుపెట్టారని, మిగిలినవి ఎందుకు చెయ్యలేదు, చెయ్యలేకపోయారు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీని ప్రశ్నించారు. పిపిపి విధానంపై వైసీపీ చేస్తున్న కోటి సంతకాల సేకరణ, ర్యాలీలను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అభివర్ణించారు. గత ఎన్నికల్లో తమ సంఖ్యా బలం పదకొండు సీట్లకు పడిపోయిన నేపథ్యంలో కేవలం ఉనికి కోసం తాపత్రయపడుతూ వైసీపీ ఇలాంటి చేష్టలన్నీ చేస్తోందని అపహాస్యం చేశారు.

## అసెంబ్లీకి రండి

**- వైఎస్సార్సీ ఎమ్మెల్యేలకు మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపు**



కడప, డిసెంబరు 15 ప్రభాతవార్త బ్యూరో: వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి నాయకులు కోటి సంతకాల పేరుతో నానా యాగి చేస్తున్నారని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి మండి పడ్డారు. వైసిపి సభ్యులుగా ఎక్కువగా ఉన్న శాసనమండలికి వెళ్తారు తప్ప 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకు హాజరవ్వడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో కోటి సంతకాలు చేసిన పుస్తకాలను గవర్నర్‌కు అందజేస్తామనే బదులు, వచ్చే శీతాకాల సమావేశల్లో అసెంబ్లీకి వస్తే ప్రజా సమస్యలపై చర్చిద్దాం అన్నారు. ప్రజలు మనకు ఓట్లేసి మనల్ని గెలిపించినప్పుడు మాట్లాడే హక్కు మనకు ఉంటుందని, ఏదైనా అసెంబ్లీ సాక్షిగా తేల్చుకోవాలే తప్పా మీ కింద ఉన్న క్యాడర్‌ను ఉత్తేజపరిచేందుకో లేక మీ ఉనికిని కాపాడుకునేందుకో కాదన్నారు. బిర్యానీ పొట్లాలు, మందు బాటిల్ ఇచ్చి కలెక్టరేట్లను ముట్టడించడం భావ్యం కాదని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి మేల్కొని ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడాలన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా వైసీపీకి పరాభవం తప్పదని జోష్యం చెప్పారు. ఇవన్నీ తెలిసే వైసిపి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్




విజయవాడ, డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నెల్లూరులో నిర్వహించారు. అందులో భాగంగా నెల్లూరులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు వెళ్ళారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్గదర్శనం మేరకు పొట్టి శ్రీరాములు జన్మించిన ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా పొట్టిశ్రీరాములు గౌరవార్థం రాజధాని అమరావతిలో చేపట్టిన పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

## ఎల్ఐసి ప్రైవేటీకరణ వద్దు... ఆ నిర్ణయం ఉపసంహరించుకోండి

**కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ విజ్ఞప్తి**



చిత్తూరుహెల్త్, డిసెంబరు 15 ప్రభాతవార్త: దేశంలో అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రభుత్వ రంగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్‌ను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయంను కేంద్ర ప్రభుత్వం సత్వరం ఉపసంహ రించుకోవాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాధరెడ్డి డిమాండ్ చేశారు. చిత్తూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 275 ప్రైవేటు ఇన్సురెన్స్ సంస్థలు ప్రజల విశ్వాసం కోల్పోయిన అనంతరం పాలసీదారులు దెబ్బతినకుండా ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏర్పాటైందన్నారు. అప్పట్లో ఎల్ఐసి మూల పెట్టుబడి 5 వేల కోట్ల రూపాయలు కాగా, ప్రస్తుతం 2024-25 వార్షిక సంవత్సరంలో రూ.4.88 లక్షల కోట్ల టర్నోవర్ సాధించి, 48 వేల కోట్ల నికర ఆదాయం ప్రభుత్వంకు లభించగా, ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వానికి రూ.7.5 వేల కోట్లు టాక్స్ రూపంలో చెల్లించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలసీదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్న ఎల్ఐసిని ప్రైవేటు పరం చేసే నిర్ణయంను కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యుడు ఎ.రామానాయుడు, ఇతర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## వసతి సముదాయాల్లో మరింత మెరుగైన సేవలు

### - సౌకర్యాలపై భక్తులతో మాట్లాడిన చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై సామాన్యభక్తులకు ఉచితంగా వసతి సదుపాయం కల్పిస్తున్న యాత్రికుల వసతిసముదాయాల్లో(పిఎసి)మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించి,నాణ్యమైన సేవలందించేలా చూస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో ఇప్పటికే భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ, కల్యాణకట్ట, లాకర్లు,విశాలమైన హాళ్ళలో విశ్రాంతి తీసుకుంటున్నారు. తిరుమలలో ఐదు వసతి సముదాయాలు ఉన్నాయి. వీటిల్లో పిఎసి 2ను సోమవారం మధ్యాహ్నం ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డు సభ్యులు శాంతారాం, నరేశ్, టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, ఇఇ వేణుగోపాల్,తో కలసి తనిఖీలు చేశారు. సామాన్యభక్తులకు ఇక్కడ లాకర్ల కేటాయింపు, కల్యాణకట్టలో క్షురకుల సేవలు, అందుతున్న సదుపాయాలపై స్వయంగా నేరుగా భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు.భక్తులు వసతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాలలో నాణ్యత పరిశీలించారు.దాతల సహాయంతో యాత్రికుల వసతి సముదాయాలను మరిన్ని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దనున్నట్లు ఛైర్మన్ నాయుడు తెలిపారు.



## గోవిందా.. హెల్మెట్ ధరించి రండి

### -అలిపిరి టోల్‌గేట్‌వద్ద తిరుమల ట్రాఫిక్ పోలీసుల వినూత్న వినతి

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనదారులు తలకు హెల్మెట్ ధరించి బండి నడపాలని తిరుమల ట్రాఫిక్ పోలీసులువినూత్నరీతిలో స్వాగతం పలికారు. తిరుపతి నుండి తిరుమలకు ప్రతిరోజూ ఉదయంనుండి రాత్రి వరకు పలు రకాలుగా నాలుగువేలమంది వరకు ద్విచక్రవాహనాల్లో టిటిడి ఉద్యోగులు, వ్యాపారులు, ప్రైవేట్ వ్యక్తులు, తిరుమల స్థానికులు ప్రయాణిస్తుంటారు. వీరంతా తిరుపతి అలిపిరి టోల్‌గేట్‌కు చేరుకునే ముందు హెల్మెట్‌లు బండిపై పెట్టుకునో,బండిలో పెట్టుకుని వస్తుంటారు. వీరంతా తలకు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఘాట్‌లో ప్రయాణించాలని పోలీసులు సూచిస్తుంటారు.అయితే ఇప్పటికీ కొంతమంది హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపేస్తున్నారు. సోమవారం ఉదయం తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బందితో అలిపిరి టోల్‌గేట్‌లో నిలబడి హెల్మెట్‌లు దరించకుండా వాహనాలను నడిపిన వారిని ఆపి గోవిందా ..తలకు హెల్మెట్ పెట్టుకుని రండి అంటూ రెండు చేతులా ధణ్ణం పెట్టి పోలీసులు అవగాహన కల్పించారు. ఘాట్‌లో హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. అరుణ బాబు పిలుపు నిచ్చారు.

అమరజీవి శ్రీ పొట్టి. శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్బంగా సోమవారం విజయవాడ లోని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయులు శ్రీ పొట్టి. శ్రీరాములు అని, ఆయన త్యాగాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఆయన ఉద్యోగులుకు విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఇంజనీర్ జయరామా చారి, జనరల్ మేనేజర్ వెంకట రమణ, చీఫ్ జనరల్ మేనేజర్ అన్నపూర్ణ, సూపరిండెంట్ ఇంజనీర్ కృష్ణయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్నకు గడ్డుకాలమే!

### -బెయిల్ పిటిషన్ కొట్టివేత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాచేసిన కేసులో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి కీలకమైన మాజీ వ్యక్తిగత సహాయకుడు(పిఎ)చిన్నఅప్పన్నకు హైకోర్టులో ఊహించని పరిణామం ఎదురైంది. ఆయన తరపున న్యాయవాదులు వారంరోజుల క్రిందట దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. కల్తీనెయ్యి కేసులో చిన్నఅప్పన్న పాత్ర అత్యంత కీలకమని, అటు డెయిరీల నిర్వాహకులతో ఇటు టిటిడి అధికారులతో మాట్లాడి కమీషన్లు దండుకున్న వ్యక్తి ఇతనేనని సిబిఐ సిట్ ఆధారాలు సమర్పించింది. ఇప్పటికేచిన్నఅప్పన్న నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేయడంతో తదుపరి ఏమిటనేది ఉత్కంఠ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్ధంచేసుకొంటున్నారు. 2022లో అప్పటి టిటిడి బోర్డు లో కొందరు అక్రమాలు భారీగానే ఉన్నాయని సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు.మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునే విషయంలో మరోసారి ముందుకు కదలనుంది. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయనపేరున కొన్ని చోట్ల 14వరకు స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ విషయాలు రాబట్టింది.ఇప్పటికే అతనిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు సోమవారం వాదప్రతివాదనలు పూర్తయిన తరువాత ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. టిటిడి తరపున ,సిబిఐ తరపున న్యాయవాదులు చేసిన వాదనలతో హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. మరీ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవడంతో ఇక ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనుందనేది హాట్‌టాఫిక్‌గా మారింది.

# తిరుపతిలో 'హెల్మెట్' టెర్రర్!

### - స్వయంగా జిల్లా కలెక్టర్,ఎస్పీలు ధరించి ఆదర్శం



**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డుప్రమాదాల నియంత్రణతోబాటు ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ తిరుపతి జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదంతో చేపట్టిన ర్యాలీలో ఇందులో భాగంగా తొలిరోజు సోమవారం ఉదయం వాహనదారుల్లో అవగాహన, చైతన్యం తీసుకవచ్చేలా స్వయంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు హెల్మెట్ ధరించి బుల్లెట్‌పై సవారీ చేశారు. వాహనం ఎక్కేముందు తలకు హెల్మెట్ పెట్టుకోవాల్సిందేనని ఆ ఇద్దరు అధికారులు ఆదర్శంగా నిలిచారు. సోమవారం ఉదయం తిరుపతి నగరంలో చేపట్టిన ర్యాలీలో నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలుచేస్తూ పెట్రోల్ బంకుల్లో ,ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. సుమారు 700మంది ద్విచక్రవాహనదారులు పాల్గొని ప్రజలకు బలమైన సందేశాన్ని ఇచ్చారు. నేటి యువత వేగం,నిర్లక్ష్యం కారణంగా ద్విచక్రవాహనాల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చని హితవు చేశారు. హెల్మెట్ ధరించడం పోలీసుల కోసం కాదని, పూర్తిగా మీ ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. హెల్మెట్ భారం కాదని రక్షణకవచమని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



## వైకుంఠ ద్వార దర్శనాలకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి వచ్చే భక్తులకు అసౌకర్యం తెలియకుండా ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు.ఈ ఏడాది విభిన్నంగా తొలిమూడురోజులకు ఇ డిప్‌ద్వారా టోకెన్లు జారీచేసి, అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలోనికి ప్రవేశం కల్పిస్తామన్నారు. తొలిమూడురోజులు డిసెంబర్ 30,31తోబాటు జనవరి 1న టోకెన్లు ఉన్న భక్తులనే వైకుంఠ ద్వారం అనుమతిఉంటుందన్నారు. ఈ ఏడాది విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలోని ఛైర్మన్ కార్యాలయంలో ఆయన బోర్డు సభ్యుడు శాంతారాం, నరేశ్‌తో కలసి వైకుంఠ ద్వార దర్శనాలపై వివరించారు. జనవరి 2నుండి 8వరకు ఏడురోజులు సాధారణ సర్వదర్శనంలోనే భక్తులను వైకుంఠ ద్వార దర్శనాలకు అనుమతినిస్తామన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పూర్తిగా లక్కీడిప్ ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ పదిరోజులు భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు ఏడునెలలకు సరిపడే బ్లేడ్‌లను ప్రముఖ బ్లేడ్ తయారీ సంస్థ విరాళంగా అందజేయనుందని ఛైర్మన్ తెలిపారు.

## మార్చినెల ఆర్జితసేవల టిక్కెట్లు 18న విడుదల

### - ఆన్‌లైన్‌లో వెంకన్న దర్శనాలకు టిటిడి సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2026 మార్చి నెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 18వతేదీ నేడు విడుదల చేయనుంది. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపా లంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. మార్చినెల అంగప్రదక్షిణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్‌ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. దివ్యాంగులు,

వృద్ధుల కోటా 23న మధ్యాహ్నం 3గంటలకు,24న గదుల కోటా విడుదలచేస్తారు. 25న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్ లైన్‌లో టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్ సైట్‌లోమాత్రమే బుక్‌చేసుకోవాలి.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కేంద్ర విజిలెన్స్ కమిషనర్ పికె శ్రీవాస్తవ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ పుష్పాసత్యనారాయణ, సింగర్ రాహుల్‌సిప్లిపుల్‌గుంజ్, ఎంఎల్‌సి రాంగోపాల్‌రెడ్డి, ఎంఎల్‌ఎ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, బిజెపి నేత విష్ణువర్ధన్‌రాజు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దివ్యప్రసాదములు పుస్తకావిష్కరణ



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి తిరుమల శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రచించిన 'శ్రీవారి దివ్యప్రసాదములు' పుస్తకాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి సుదీర్ఘకాలం సేవలందించిన, నిత్య కైంకర్యాల్లో భక్తితో పాల్గొన్న రమణదీక్షితులు పూర్తి సమాచారంతో ఈ పుస్తకం వెలువడించారు. తిరుమలేశుని వైఖానస ఆగమంప్రకారం నిర్వహించే కైంకర్యాల్లో నివేదించే అన్నప్రసాదాలు గురించి రమణదీక్షితులు తెలియజేశారు. ఈ పుస్తకం బావుందని మంచి సమాచారం అని ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు.

## భక్తుల భద్రతకు సమన్వయంతో సేవలు

### - టోకెన్లు ఉన్నవారికే ఆలయంలోనికి అనుమతి

### - జనవరి 2నుండి వ్యూహంపై అదనపు ఇఒ చౌదరి నిర్దేశం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే భద్రతతోబాటు వారిని క్యూలైన్లలో అనుమతించే విషయంలో సంయమనంతో, సమన్వయంతో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి నిర్దేశం చేశారు. తొలి మూడురోజులు దర్శన టోకెన్లు కలిగిన వారిని మాత్రమే ఆలయంలోనికి అనుమతించాలని, లేనివారిని తిరుమలలోనే పలు ఆలయాలు సందర్శించేలా చూడాలన్నారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తులను అనుమతించే విషయంలో వ్యూహాత్మకంగా పనిచేయాలని ఆదేశించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలపై టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసు అధికారులతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడుతో కలసి సోమవారం రాత్రి పద్మావతి విశ్రాంతి భవనంలో సమీక్షించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. భక్తులు ప్రశాంతంగా సాఫీగా వైకుంఠ దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఇక స్థానిక ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులు

### - కియోస్క్‌యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ - టిటిడి ఇఒ ఎకె సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై అమలవుతున్న తరహాలో టిటిడి పరిధిలోని 60 స్థానిక ఆలయాల్లో భక్తులు సులభతరంగా యుపిఐ ద్వారా నగదు చెల్లింపులు చేసే సౌలభ్యం కల్పిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఇందుకు అవసరమైన కియోస్క్‌యంత్రాలు, క్యూఆర్ కోడ్స్ స్కానర్లు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. కర్నాటక బెలగావిలో ఆలయం నిర్మాణం, బీహార్‌లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా రాష్ట్ర అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్‌ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ సిఎఫ్ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,రవాణాజిఎం శేషారెడ్డితో కలసి ఇఒ సింఘాల్ పలు అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో టిటిడి నిర్మించదలచని ఐదువేల ఆలయాలకు అవసరమైన రెండు మూడు డిజైన్లు సిద్ధంచేయాలని సిఇని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలని ఇఒ సింఘాల్ ఆదేశించారు. తిరుమలలో శ్రీవారి ఆలయంలో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తిచేయాలన్నారు. ముంబైలోని బాంద్రాలో ఆలయంలో జెఇఒ,సిఇ సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇఒ సింఘాల్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

### తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆద్వర్యంలోని తిరుచానూరులో వెలసిన శ్రీనివాస ఆలయానికి గండ పేరుండంతో పొదిగిన వెండి కాసుల హారాన్ని దాత విరాళంగా అందించారు. సోమవారం తిరుపతికి చెందిన ఎన్.నిత్యశ్రీ దంపతులు వెండి కాసుల హారంను బహుకరించారు.

## కూటమి పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనం

### - ప్రభుత్వ చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఎపి నెంబర్ వన్ - మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని పూర్వపు ఉద్యోగుల సంఘనాయకుడు,మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డయడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనమని పేర్కొన్నారు. 193 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తిలో భారతదేశంలో నెంబర్ 1గా ఏపీ నిలిచిందన్నారు. పరిశ్రమల వృద్ధి, పవర్ ప్రొడక్షన్, ఆక్వా, పర్ క్యాపిటా ఇన్ కాం, జీఎస్ డీపీలో ఆర్బీఐ నివేదక ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెరుగుగా కనిపించదన్నారు. 90శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా ఇంత రాయితీ ఇవ్వలేదన్నారు. రాయలసీమను హార్టి కల్చర్ హబ్ గా మార్చినట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మైక్రో ఇరిగేషన్ ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పర్ క్యాపి టా ఇన్ కాం రూ. 2లక్షల 66 వేలు వచ్చిందన్నారు. 16లక్షల జీఎస్ డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్ర నాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్ డీపీకు అసలు సంబంధం లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కూటమి ప్రభుత్వం దానిని గాడిలో పెడుతుందని వ్యాఖ్యానించారు. జగన్ హయంలో నిరుద్యోగం దాదాపుగా 7 శాతానికి పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 15,941 టీచర్, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పెట్టుబడులను ఆకర్షించి 20లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని అన్నారు. గూగుల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రైల్వేకోడూరులో వేలాది మంది ప్రదర్శన



**రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త** జిల్లాల విభజన సమస్య రోజురోజుకు ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతుంది. రైల్వేకోడూరులో వేలాదిమంది విద్యార్థులు, ప్రజలు సోమవారం రోడ్ ఎక్కారు. భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. రాజంపేట ముద్దు, రాయచోటి వద్దంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్ర ప్రకటన జరిగేంత వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. పోరా వైపు జిల్లాల విభజనకు సంబంధించి కీలక పాత్ర పోషిస్తున్న మంత్రివర్గ ఉప సంఘం నేత రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ కలిసి రాజంపేటకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ప్రజల మనోభావాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రాజంపేట జిల్లా కేంద్ర సమస్య తీసుకుపోయి ప్రజల న్యాయమైన డిమాండ్ను పరిష్కరించాలని కోరారు. అలాగే రైల్వేకోడూరు నిరాహార దీక్ష శిబిరంలో, ప్రదర్శనలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలపై టిడిపి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

### కొబ్బరి చెట్లు నరికివేసిన వైఎస్సార్సీ నాయకులు.. పట్టించుకోని అధికారులు

**విజయవాడ, డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో భారీ ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి.చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చర్యలా గ్రామానికి చెందిన కె.రమణ నేతలకు అర్జీ ఇచ్చి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూదోపిడిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.. దుర్గసముద్రం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 329, 611, 612, 613, 618లలో సుమారు 3 హెక్టార్ల నల్లరాయి (గ్రానైట్) క్వారీ భూమికి సంబంధించి అన్ని నిబంధనలను అనుసరించి దరఖాస్తులు చేసుకున్నాం. ఈ భూములకు సంబంధించి 2013, 2015 సంవత్సరాల్లో తహశీల్దార్ కార్యాలయాల నుండి వివిదిలు కూడా జారీ అయ్యాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి లీజులు రాకుండా అడ్డుకున్నారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT:AT KUKATPALLY.**
**O.S.NO. 173 OF 2025**

**Between:**

Smt. Pamarthi Meena Kumari and 02 others ... Plaintiffs

AND

The Tahasildhar (MRO),
Serilingampally Mandal, Ranga Reddy District and 03 others ... Defendants

**NOTICE**

To
All concerned

Please take notice that the above suit is filed by the plaintiffs seeking suit for declaration of legal heirs for their ancestral Deceased Sri Late Pamarthy Venkat Das, the deceased having owned an immovable properties , I.e., SCHEDULE OF PROPERTY-A, All that House bearing NO. C3/122, IN Category-LIG, Block No-14,(Municipality No.-64 in Phase-I of Ramachandrapuram Ring Town) Sy. No. 366 & 367, Admesuring 98.00 sq. Mtr., Or Equivalent to 117.20 Sq. Yards Having the Plinth area ( Built up area 35.00 Sq. MTRS.,) of Chanda nagar Village, Serilingampally Mandal, Ranga Reddy District., bounded by: North: Plot No. 309 MIG, South: 9.0 MTR. Wide Road,East : H.NO:C3/121, LIG, and West : H.NO:C3/123, LIG.SCHEDULE OF PROPERTY-B All the Agriculture land A.C. 2.50 Cents, (in Sy. NO. 90/1) Present Sy. No. 90/6, Situated At. S.N.Gollapalem Village, Bandar Mandal, Bandar Sub-registrar, Krishna District., bounded by: North:Ganesana Narendra Land, South: Pantabode, East: Ganesana Narendra Land, and West : Mudineni Eswara Rao Land. SCHEDULE OF PROPERTY-C All that Agriculture Land A.C. 0.25 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal. Krishna District., bounded by: North: Land of Pamarthi Hymavathi and Panta Bodi, South: Remaining Land of Vendor,East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-D All that Agriculture Land A.C. 0-30 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodhi, South: Land of Pamarthi Kondewara Rao, East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-E All that Agriculture Land A.C. 0-74 Cents, Sy. NO. 235/8, and A.C. 0-17 Cents, Sy. No. 235/9, total Extent Of A.C. 0.91 Cents,Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by:North: Land Pamarthy Hemasundara Rao And Panta Bode, South:Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthy Ngeswara Rao, and West : Land of Pamarthy Veera Nelabaludu. SCHEDULE OF PROPERTY-F All that Agriculture Land A.C. 0-62 Cents, Sy. NO. 235/1, and A.C. 0-42 Cents, Sy. No. 235/2, total Extent Of A.C. 1.04 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodi, South: Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthi Veera Nelabaludu, and West : Panta Bodi. SCHEDULE OF PROPERTY-G All that Agriculture Land A.C. 0-26 Cents, Sy. NO. 235/6, and A.C. 0-62 Cents, Sy. No. 235/7, total Extent Of A.C. 0.88 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Pamarthi Jhansi Land, South: Claimant Land ( Late Venkat Das), East : Panta Bodi, and West : Jampana Arjuna Rao Land. The above said suit posted for appearance on 23.12.2025 at 10.30 a.m., before above said Hon'ble court. If any person [s] are having any objections may appear in person or through counsel on the above mentioned date and time before the Hon'ble court. If any objections not received by the Hon'ble court, the Hon'ble will decide the matter on merits.

**(By order of the Hon'ble Court)**
**S RAJU GOUD**, Advocate & Associates
Off: 6-103/127, Gulmohar Park Colony, Serilingampally Mandal, Ranga Reddy District, PIN CODE - 500 019, MOB:9989955508.
Counsel for the plaintiff

16-12pg10fBPGOL 12 GNT_16-12pg10fBPGOL.qxd 16/Dec/25 12:06 AM Page 1



## గ్వాలియర్ కప్ విజేత జైపూర్



**న్యూఢిల్లీ:** జైపూర్ పోలో జట్టు గ్వాలియర్ కప్‌ను గెలుచుకోవడం ద్వారా మరో అద్భుతమైన సీజన్‌ను ముగించింది. ఫైనల్‌లో మేఫెయిర్ పోలోపై 6.5–3 తేడాతో విజయం సాధించింది. ఇది ప్రస్తుత పోలో సీజన్‌లో జైపూర్‌కు ఆరవ టోర్నమెంట్ విజయం. జైపూర్ పోలో ప్రారంభంలోనే ఆధిపత్యం దిశగా కదిలింది. 2.5–0 వద్ద ఓపెనింగ్ చుక్కర్‌ను ముగించింది. లాన్స్ వాట్సన్ చురుకైన పరుగులు, ఆత్మవిశ్వాసంతో ముగింపులతో ఆధిక్యాన్ని నడిపించగా, జైపూర్‌కు చెందిన హెచ్‌హెచ్ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ మేఫెయిర్ పోలోను మిడ్‌ఫీల్డ్ నుండి ఆటను నిర్దేశించాడు. రెండవ చుక్కర్‌లో మేఫెయిర్ పోలో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. అయితే సిద్ధాంత్ శర్మ వారి ఖాతాను తెరిచాడు. కానీ 2.5–1 వద్ద జైపూర్‌కు అనుకూలంగా స్కోరును నిలిపింది. మూడో చుక్కర్‌లో జైపూర్ మ్యాచ్‌పై పట్టును బలోపేతం చేసుకుని ఆధిక్యాన్ని 4.5–1కి పెంచుకుంది. వాట్సన్ తన అద్భుతమైన స్కోరింగ్ ఫామ్‌ను కొనసాగించగా, డినో ధంకర్ కీలక సహకారం అందించాడు. ఫైనల్ చుక్కర్ కూడా ఇదే తరహాలో ఆడింది. జైపూర్ ఆటను వ్యూహాత్మకంగా నిర్వహించి 6.5–3తో తమ స్కోరును పెంచుకుంది. మేఫెయిర్ పోలో కోసం శర్మ సాహసోపేతమైన ప్రయత్నం చేసినప్పటికీ, చివరి దశల్లో జైపూర్ అద్భుతమైన సీజన్ విజయానికి మరో ట్రోఫీని అందించింది. జనరల్ అమర్ సింగ్ కనోటా కప్, సవాయి మ్యాన్ గార్డ్ కప్, చింకారా కప్, కాశ్మీర్ ఛాలెంజ్ కప్ మరియు కోట కప్ గెలుచుకున్న తర్వాత జైపూర్ పోలో జట్టుకు ఈ సీజన్‌లో ఇది ఆరో టైటిల్.

## ఫార్ములా 4 ఛాంపియన్ చందారియా



**న్యూఢిల్లీ:** ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగమైన ఎఫ్ఐఎ సర్టిఫైడ్ ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ మూడవ సీజన్ ఛాంపియన్‌గా షేన్ చందారియా నిలిచాడు. చెన్నైలో జరిగిన రౌండ్ 2లో ఎఫ్ఐఎ ఫార్ములా 4 రేసును గెలుచుకున్న మొదటి కెన్యాగా చరిత్ర సృష్టించాడు. 2025 సీజన్‌లోకి కొత్త అనుభవం ఉన్న రూకీగా అడుగుపెట్టిన కెన్యాకు చెందిన చందారియా తిరుగులేని ఛాంపియన్‌గా నిలిచి టైటిల్‌ను సాధించాడు. ఇది అతని యువ కెరీర్‌లో తొలి ఛాంపియన్‌షిప్ విజయం. పోల్ పొజిషన్‌లో రోజు మొదటి రేసును ప్రారంభించిన టీనేజర్ చందారియా 26 నిమిషాల, 23.059 సెకన్లలో 23 ల్యాప్‌లను పూర్తి చేశాడు. 26:22.674 సమయంతో కిచ్చా కింగ్స్ బెంగళూరుకు చెందిన సాచెల్ రోట్జ్ కంటే అతను రెండవ స్థానంలో నిలిచినప్పటికీ, టాప్ 2 ఫినిషింగ్ టైటిల్‌ను ఖాయం చేసుకుంది. ఫ్రెంచ్‌కు చెందిన రోట్జ్, చందారియా రేస్ 2లో మరోసారి పోటీలో పడ్డారు. 2025 ఇండియన్ ఎఫ్4 ఛాంపియన్‌షిప్‌లో చందారియా మరియు రోట్జ్ వరుసగా మొదటి మరియు రెండవ స్థానాల్లో నిలిచి ఆధిపత్యం చెలాయించారు. మూడవ స్థానాన్ని ఏడుసార్లు ఇండియన్ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్ ఇషాన్ మాదేష్ కైవసం చేసుకున్నాడు. భారతీయ వారసత్వం కలిగిన ఈ కెన్యా రైడర్ చందారియా కెన్యా నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆధిపత్యం చెలాయించాడు. 2021లో రూకీ ఆఫ్ ది ఇయర్ గౌరవాన్ని, 2022లో నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

ఆట

# నేడు మినీ వేలం

### కెకెఆర్ వద్ద కోట్లు.. ముంబయి వద్ద చిల్లర



**న్యూఢిల్లీ:** 2026 ఐపీఎల్ మినీ వేలానికి వేళ అయ్యింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ఈ నెల 16న వేలం జరగనుంది. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు తమ జట్లలోకి ఉత్తమ ఆటగాళ్లను చేర్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు ఒప్పందాలు జరిగాయి. ఇక పర్స్ వాల్యూలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలి స్థానంలో ఉంది. మినీ వేలంలో పాల్గొనేందుకు రూ.64.3 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను రిలీజ్ చేయడం ద్వారా ఆ జట్టుకు రూ.23 కోట్లు ఒకేసారి యాడ్ అయ్యాయి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ. 43.4 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. ఈ టీమ్ ఇప్పటికే సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్దరూ.25.5 కోట్ల పర్స్ వాల్యూ అందుబాటులో ఉంది. ఈ టీమ్‌లో రెండు విదేశీ స్లాట్‌లు మిగిలున్నాయి. లక్నో సూపర్ జైయింట్స్ రూ.22.95 కోట్లు కలిగి ఉంది. అయితే ఈ టీమ్‌లో కేవలం ఆరుగురు ఆటగాళ్ల కోసం మాత్రమే ఖాళీ ఉంది. ట్రేడింగ్ సమయంలో మహమ్మద్ షమీ చేరడం వల్ల ఈ టీమ్ ఇప్పుడు ఫినిషర్, బ్యాకప్ పేసర్ గా విదేశీ బ్యాటర్‌ను చూస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద రూ.21.8 కోట్ల కొనుగోలుకు అవకాశం ఉంది. గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్ అలరించగా ఈ సీజన్‌లో తప్పుకున్నాడు. జేక్ ఫ్రేజర్ మెక్‌కిర్క్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీమ్‌లో ఇప్పటికే 8 స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఇక 2025లో ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పుడు అదే ఉత్సాహంతో 2026లోకి అడుగుపెడుతుంది. అయితే కేవలం రూ.16.4 కోట్ల పర్స్ వాల్యూతో మినీ వేలంలో అడుగుపెడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ రూ.16.05 కోట్ల బిడ్‌తో వేలంలోకి అడుగుపెడుతోంది. సంజు సామ్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసిన తర్వాత అదే ట్రేడింగ్‌లో రవీంద్ర జడేజాను జట్టులోకి తీసుకున్నారు. రూ.12.9 కోట్ల పర్స్ వాల్యూతో ఈసారి వేలంలోకి అడుగుపెడుతున్న గుజరాత్ టైటాన్స్ ఇప్పుడు 5 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో ఈసారి ట్రోఫీని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తుంది. ఈ టీమ్ వద్ద రూ.11.5 కోట్ల పర్స్ వాల్యూ ఉంది. ముంబయి ఇండియన్స్ ఈ జాబితాలో చివర్లో ఉంది. ఈ జట్టు రూ.2.75 కోట్ల విలువైన పర్స్ కలిగి ఉండగా, ఈ సొమ్ముతో ఐదుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది.

## ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా షఫాలీ



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒడిఐ ప్రపంచ కప్ ఫైనల్‌లో నిర్ణయాత్మక ప్రదర్శన తర్వాత భారత్ ఓపెనర్ షఫాలి వర్మ నవంబర్ 2025 సంవత్సరానికి ది ఉమెన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. ఈ మేరకు సోమవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. గాయపడిన ప్రతికా రావల్ స్థానంలో ఆలస్యంగా ఎంపికైన షఫాలి దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒక భారత ఓపెనర్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఆమె దూకుడుగా ఆరంభించడం, భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి రికార్డు స్థాయిలో 100 పరుగుల భాగస్వామ్యంతో భారత్ 298/7 స్కోరు సాధించడానికి దోహదపడింది. షఫాలి ప్రభావం ఆమె బ్యాటింగ్‌ను మించిపోయింది. వరుసగా రెండుసార్లు స్ట్రైకింగ్ చేసి సునే లూస్, మారిజాన్ కాప్‌లను అవుట్ చేసి దక్షిణాఫ్రికా జోరును బద్దలు కొట్టింది. షఫాలి ఏడు ఓవర్లలో 236 గణాంకాలతో ముగించింది. కాగా "నవంబర్ నెలలో మహిళా క్రీడాకారిణిగా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటివరకు నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. మేము ఒక జట్టుగా గెలిచాము. ఈ అవార్డుకు కూడా అదే వర్తిస్తుంది" అని షఫాలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** భారత స్క్వాష్ జట్టు చరిత్ర సృష్టించి స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచింది. జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనహత్ సింగ్ విజయాల కారణంగా, టోర్నమెంట్ యొక్క ఆధిపత్య చివరి టైలో టాప్ సీడ్ హాంకాంగ్‌ను 3–0 తేడాతో ఓడించారు. ప్రపంచకప్‌లో భారత్ సాధించిన రెండోపతకం ఇది. 2023లో కాంస్య పతకాన్ని సాధించింది. భారత అనుభవజ్ఞురాలు జోష్నాచిన్నప్ప, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానంలో ఉన్న కాయి లీతో తలపడటంతో ఈ తొలి మ్యాచ్‌లో టై ప్రారంభమైంది. 39 ఏళ్ల ఆమె తన క్లాస్ మరియు అనుభవాన్ని ప్రదర్శించి నాలుగు ఆటలలో, 7–3, 2–7, 7–5, 7–1 తో మ్యాచ్ గెలిచింది, కాయితో జరిగిన



తన హెడ్‌టుహెడ్ రికార్డును 3–0 కి మెరుగుపరిచి భారత్‌కు ప్రారంభ ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆ తర్వాత, భారత నంబర్ 1 అభయ్ సింగ్ తన ప్రత్యర్థి క్వాన్ లావుతో జరిగిన మొదటి పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో కేంద్ర బిందువుగా నిలిచాడు. అభయ్ ప్రత్యర్థిపై వరుస గేమ్‌ల విజయాన్ని (7–1, 7–4, 7–4) సాధించాడు. ఆ తర్వాత, టీనేజర్ అనాహత్ సింగ్ ప్రస్తుత ఆసియా ఛాంపియన్ హో త్జే లోక్‌పై 7–2, 7–2, 7–5 తేడాతో 3–0 తేడాతో విజయం సాధించి, చివరి గోల్ చేసింది.



VIJAYAWADA: VARUN MOTORS: RING ROAD: 9885701729 ENIKEPADU: 9885104222, 9885706831 | KANURU: SANTOSH AUTO: 7799787967 | ELURU: REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948424555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | NELLORE: VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14